

ఆత్మ విషయమై దీనులైన వారు ధన్యులు,
పరలోక రాజ్యము వారిది.
కనికరము గలవారు ధన్యులు,
వారు కనికరము పొందుదురు.
హృదయ శుద్ధి గలవారు ధన్యులు,
వారు దేవుని చూచెదరు.
మత్తయి 5:3,7,8

నీతిమంతులు నిత్యము జ్ఞాపకములో ఉందురు. కీర్తన 112:6

# సత్య సాక్షి

## స్వీయ చరిత్ర



శ్రీ వై.ఎస్.చిన్న కొండారెడ్డి

(1913-1993)

బంధుమిత్రుల, దైవజనుల అభిప్రాయములతో...



కీ॥శే॥ శ్రీ వై.యస్.చిన్న కొండారెడ్డి గారు
శ్రీమతి రాజమ్మ దంపతులు

చెరసాల, ఖడ్గం, అగ్నిగుండం
అన్నిటికీ ఎదురు నిలిచిన మన తండ్రి విశ్వాసం
ఈ మాటలు వింటే మనకెంతో గర్వం
మన తండ్రి విశ్వాసం - శుభప్రద విశ్వాసం,
దానికి వారసులమవుదాం - మనమందరం
అది మనకెంతో మేలు - ఎంతో ఆశీర్వాదకరం!

# సత్య సాక్షి

## శ్రీ వై.యస్.చిన్నకొండారెడ్డి

(స్వీయ చరిత్ర)


విషయ సేకరణ

పాస్టర్ పి. ఐజక్ వరప్రసాద్

రెవ. యం.థియోఫిలస్

సి.యస్.ఐ.చర్చ్, పులివెందుల

ఎడిటింగ్ - కంపైలింగ్

రెవ. టి.శివరామ ప్రసాద రెడ్డి

ఫిలదెల్ఫియ బైబిల్ ఇన్‌స్టిట్యూట్, కవిటం



ప్రచురణ

వై.యస్.కుటుంబములు

పులివెందుల

# SATHYA SAKSHI

*(Witness for Truth)*

An Autobiography of

**Late Sri Y.S.Chinna Konda Reddy**

*With family Testimonies*

YS Families Production

@ YS families

July 2010

Copies 6000

*Published by :*

Y. S.Prakash Reddy on behalf of

YS Families, Pulivendula

*Copies can be had from :*

**Sri.Y.S. Prakash Reddy**

*Contractor and Mine owner*

1/5 A Ambakapalle Road,

Pulivendula - 516 390

Kadapa district, Andhra Pradesh

నన్ను ప్రేమించి నా ఆజ్ఞలు గైకొనువారిని
వెయ్యి తరముల వరకు కరుణించువాడనై యున్నాను. నిర్గమ 20:6



కీ॥శే॥ శ్రీ వై.యస్. వెంకటరెడ్డి గారు
(1885-1959)

నీతిమంతుని జ్ఞాపకము చేసికొనుట ఆశీర్వాదకరము.

సామెత 10:7



కీ॥శే॥ శ్రీ వై.యస్. రాజారెడ్డి గారు

(1925-1998)

ప్రభువు నందు మృతినొందు మృతులు ధన్యులు,
వారు తమ ప్రయాసములు మాని విశ్రాంతి పొందుదురు. ప్రకటన 14:13



స్వర్గీయ డా॥ వై.యస్. రాజశేఖర రెడ్డి గారు

(దివంగత ముఖ్యమంత్రి, ఆంధ్ర ప్రదేశ్)

(1949-2009)

# విషయ సూచిక


FOREWORD The Most Rev.S.Vasantha Kumar .................................... i

PREFACE Rev. M. Bhaskara Reddy ....................................................iii

మా మామ - ఒక మహిమాన్వితుడు! సి.సి.రెడ్డి ......................... v

దేవుని అనాది సంకల్పం! రెవ.టి.యస్.ఆర్.ప్రసాద రెడ్డి................ vii

INTRODUCTION Rev.B.D.Prasada Rao ............................................ ix

Bishop P.J.LAWRENCE ................................................................ xi

1. స్వీయ చరిత్ర, శ్రీ వై.యస్. చిన్న కొండారెడ్డి గారు ................. 1

2. కీ॥శే॥ వై.యస్.చిన్న కొండా రెడ్డి గారిని గూర్చి
పాస్టర్ పి.ఐజక్ వరప్రసాద్ ............................................... 12

3. తండ్రిని గూర్చి వై.యస్. ప్రకాశ్ రెడ్డి ................................. 19

4. గొప్ప దాత వై.యస్. ప్రభుదాస్.......................................... 33

5. HONEST SON / BROTHER, Mrs. M. Rajamma David................. 34

6. బాధ్యత గల అన్న డా॥యస్. పురుషోత్తమరెడ్డి .......................... 36

7. "నీతిమంతుని జ్ఞాపకము చేసికొనుట ఆశీర్వాదకరమగును"
యస్. కమలమ్మ................................................................ 38

8. శ్రీ వై.యస్.సి. కొండారెడ్డి గారి జీవన ప్రత్యేకతలు
కంభం బాల జోజిరెడ్డి ......................................................... 41

9. దైవ సహవాసి - మానవ శ్రేయోభిలాషి సి. వేదమణి ................ 42

10. ఆదర్శ దంపతులు శ్రీమతి సుశీల ఆనందరెడ్డి ........................... 43

11. సందేశం వై.యస్. ప్రతాప్ రెడ్డి ........................................... 45

12. సంపూర్ణ వ్యక్తిత్వమున్న మనిషి డాక్టర్ ఇ.సి. గంగిరెడ్డి................. 46

13. మా నాన్నతో తీపి జ్ఞాపకాలు డాక్టర్ సుగుణమ్మ........................ 47

14. MY OPINION MESSAGE ON LATE (SRI) Y.S. CHINA KONDA REDDY .......
Y.S. Prakash Reddy, *S/o Y.S. Pedda Konda Reddy* ............................................. 51

15. నిరాడంబరుడు శ్రీమతి సులోచన వెంకటరెడ్డి ........................... 53

16. నాన్న శ్యామల వీరారెడ్డి..................................................... 54

17. నాన్న ప్రార్థన శక్తి! వై.యస్.భాస్కర్ రెడ్డి ................................ 56
18. క్రమశిక్షణగల క్రైస్తవుడు వై.యస్.లక్ష్మి ................................ 58
19. నాన్న - మేరుపర్వతం అమ్మ - ధీరవనిత వై.యస్. మనోహర రెడ్డి . 59
20. నిత్య ప్రార్థనాపరుడు! వై.యస్. జోసఫ్ రెడ్డి ........................... 63
21. మా భక్తికి మూలం వై.యస్. భారతి ................................ 64
22. MY GRAND FATHER Dr. E.C. Dinesh Reddy ................................ 66
23. స్థితప్రజ్ఞుడు! మాధవి పాల్ రెడ్డి ................................ 67
24. నా తొలి గురువు Manjula Sarvotham ................................ 68
25. TRUE CHRISTIAN F.C.S. PETER ................................ 70
26. SOME REMINISCENCES Mr. Vasanth D. Joseph ................................ 72
27. COMMITTED CHRISTIAN Rt. Rev.Dr. C.B.M. Frederick ............ 74
28. చిరస్మరణీయుడు రెవ. బి. ప్రభాకర రెడ్డి ................................ 76
29. ఒక్క మాట ఆచార్య ఆర్. ఆర్. కె. మూర్తి ................................ 78
30. క్రీస్తు తత్వం! వై. పాల్ రెడ్డి ................................ 79
31. కీ॥శే॥ వై.యస్.సి.కొండారెడ్డి గారిని గురించి కొన్ని మాటలు
రెవ.యం. థియోఫిలస్ ................................ 82
32. AJATHASATHURUVU S.V. Narayana Reddy ................................ 86
33. యథార్థవాది బి. నరసింహారెడ్డి ................................ 87
34. సౌమ్యుడు - వితరణ శీలి నర్రెడ్డి శివరామిరెడ్డి ........................... 89
35. సిసలైన వ్యక్తిత్వమున్న మనిషి సుధా మల్లికార్జున రావు ................ 90
36. ఆదర్శవంతుడు పాళెం చిన్న చెన్నారెడ్డి ................................ 93
37. Real Human Being Mr. K.Jagadeswar Chetty ................................ 95
38. గురుదేవ! జి. శివరామ నాయుడు ................................ 96
39. సంఘ స్థాపకులు థామస్ రెడ్డి ................................ 99
40. పేదల పాలిటి పెన్నిధి వల్లెపు నాగప్ప ................................ 100
41. దేవునికి భయపడేవారు యం. గంగిరెడ్డి ................................ 103
42. కృతజ్ఞతలు వై.యస్.కుటుంబములు

# Church of South India

## THE SYNOD SECRETARIAT

CSI Centre, No.5, Whites Road, P.O.Box No.688, Royapettah, Chennai - 600 014, South India
Phone : +91-44-28852 1566 / 4166, Fax ; 91-44-2852 3528, E-mail : csi@vsnl.com, web :www.csisynod.com

*Moderator*
**The Most Rev.S.Vasantha Kumar**
*B.Sc.,B.D.,M.Th.*
CSI Diocesan Office
#20, Third Cross, CSI Compound,
Bangalore - 560 027, Karnataka
Ph: (O) 080 - 22223766/4941
(R) 080-2558 4858
E-mail :csikcd@vsnl.com

*Deputy Moderator*
**Rt.Rev.G.Devakadasham**
*M.A.,B.D.,M.Th.,*
CSI Diocesan Office,
71A, Dennis St,
Nagercoil, K.K.Dist.-629 001
Ph: (O) 04652-231539, 233328
(R) 04652-278920 Fax:04652-226560
E-mail : csikkd@bsnl.in

*General Secretary CSI*
*& Hon.Secretary CSITA*
**Mr.M.M.Philip**
*B.Arch., A.I.I.A.*
CSI Centre, No.5 Whites Road
Royapettah, Chennai - 600 014
Ph: (O) 044-2852 1566/4166
(R) 044-28523763
Mobile : 95000 28193
E-mail : mani_philip@sify.com
mmpa@sify.com

*Hon.Treasurer CSI & CSITA*
**Dr.Bennet Abraham**
*M.D.,M.B.A.*
Pallivila Veedu, Gandhipuram Rd.,
Sreekariyam P.O.,
Trivandrum - 695 017
Ph: (O) 0471-2251956, 2416987
Fax :91-44-2858 4163
E-mail : jbennetabraham@yahoo.com
dr.bennetabraham@yahoo.com



# FOREWORD

I am happy to write the foreword to the book “Satyasakshi’, which depicts the life and ministry of Mr.Chinna Konda Reddy of Pulivendula. Late Mr.Y.Chinna Konda Reddy was the Son of Mr.Y.S.Venkat Reddy, a first generation Christian in Cuddapah District. The Reddy family has produced distinguished personalities like the late Mr.Y.S.Rajashekar Reddy who as the Chief Minister of Andhra Pradesh between 2004-2009. The contribution of the Reddy family to other Christian Diocese and to the Christian community in Andhra Pradesh cannot be measured.

This book is a tribute to Mr.Y.S.Chinna Konda Reddy, part of which has been written by Mr.Chinna Konda Reddy himself when he was alive. On his passing away other members of the family, church leaders and well wishers have added articles and important incidents in the life of Mr.Chinna Konda Reddy. The book unfolds the life of Mr.Reddy who was a building contractor and who was known for his honesty and integrity. He was a man who went beyond the barriers of caste considerations to embrace all those who accepted the Lord as their personal Saviour and Lord and helped them to worship the Lord as one family. The book enumerates the contribution of Mr.Reddy not only to the Church but also to society as a whole. Mr.Reddy has demonstrated through his life and ministry that those who have accepted the Lord as their personal Saviour are able to live in peace and harmony irrespective of caste, creed and colour. I do hope that this book would encourage many other individuals to devote their time for the enhancement of peace and hormony in church and society.

+ S. Vasanthakumar
29/6/10

**MOST REV. S. VASANTHAKUMAR**
MODERATOR, CSI

# PREFACE

**Rev. M. Bhaskara Reddy**

*Director, Philadelphia Bible Institute*



I am glad to go through this life story of Y.S. CHINNA KONDA REDDY, and its very interesting to me.

Many good Christian life stories of early days are not properly studied but neglected and rolled in past.

Sometimes, understanding Lord's foundations on early and younger movements are not so far deeply understood by us. Church needs to study early scattered and non-structural movements.

Younger movements or starting points are not written with proper analysis, with a prosperous mind to help the present generation church, to develop their evangelical strategy among unreached ruling castes.

**Y.S. (YEDUGURI SANDINTI) families belong to a group of early movements. Wittnessed Lord in their families. Y.S. Chinna Konda Reddy's life was filled with bold wittness that comes under scatered younger movements of evangelism and kingdom life.** In the early movements here a one family, here there after another family some involved in witnessing Lord and His kingdom.

These families some times do not have direct relationship stories of evangelism or crusading life stories. But they steadily walked with witness.

**Y.S. Chinna Konda Reddy belongs to those life stories. In those days the family of Sri Y.S. Venkata Reddy was the only wittness who stood boldly for Christ.**

**Chinna Konda Reddy sincerely followed the then known wittnessing models. In many good Christian life stories we see no direct connection with church planting, but later their life style helped in evangelism.**

**The mission heart in the life of Chinna Konda Reddy is very strong, that helped later generation to enter into further level of evangelism and kingdom life.**

Chinna Konda Reddy made good foundation in his witnessing life for Christ. **If we look and analyse into his life with mission mind we will definitely find some systamatic lessons to modern missions.**

May God help us to study Y.S. Chinna Konda Reddy's life from other dimension of his **Love, Justice and Mission Mind.** May the Holy Spirit help and guide us in future to find new lessons or exemplary stories from the life of Chinna Konda Reddy.

***God bless you all***

**Rev. M. Bhaskara Reddy**

*Director, Philadelphia Bible Institute*

*Kavitam- 534 338, W.G. Dist.*

అతడు విశ్వాసమునుబట్టి
నీతిమంతుడని సాక్ష్యము పొందెను.
**అతడు మృతినొందియు**
**విశ్వాసముద్వారా మాటలాడుచున్నాడు.**
హెబ్రీ 11:4

# మా మామ – ఒక మహిమాన్వితుడు!

సి.సి. రెడ్డి



దేవుడెట్లా ఉంటాడో ఎవరికీ తెలియదు. కానీ బైబిల్‌లోనూ, ఇతర మతగ్రంథాలలోనూ దేవుని లక్షణాల గురించి మనం చదివాం. మనిషి దేవుడవుతాడని నేననుకోను, కాని కొద్దిమంది మనుష్యులను చూసినప్పుడు దేవునిపై ఉన్న ప్రేమ, గౌరవం, విశ్వాసం వారిపైనా కలుగుతాయి. ఇలాంటి వారికి చేతులెత్తి మొక్కాలనిపిస్తుంది. వారికి ఎదురుగా కూర్చోవాలన్పిస్తుంది. వారి మాటల్ని వినాలన్పిస్తుంది. అలాంటి అరుదైన వ్యక్తి మా మామ చిన్నకొండారెడ్డి. ఆయనను ప్రేమించిన వారు తప్ప ద్వేషించిన వారు ఎవరూ ఉండరని నా నమ్మకం. నేను ఎప్పుడో తప్ప వారితో చాలాకాలం గడపలేదు. ఆ స్వల్ప కాలంలోనే నేను ఒక మహావ్యక్తిని చూశానని, ఆయనతో గడిపినవి క్షణాలే అయినా అవి నా జీవితంలో నిల్చిపోయిన మధుర క్షణాలని భావిస్తాను.

ఆయన మహా ధనికుడు కాదు. గొప్ప మేధావికాదు. దేనిలోనూ పండితుడు కాదు. ఆయనకున్నవి రూకలుకాదు. ఆయన నమ్మి ఆచరించిన మానవ విలువలే ఆయన ధనరాసులు. మేధావి కాకపోయినా కష్ట సుఖాలను వడబోసి నిగ్గు తేల్చుకున్న అసాధారణ మానవుడు. ఆయన మాటల్లో పాండిత్య ప్రకర్షణ కన్పించదు. కాని ఆణిముత్యాల్లాంటి జీవిత సత్యాలు కన్పిస్తాయి. ఆయన గుండెల్లో సాగరాలు పొంగుతున్నా మనకు పైకి కన్పించేది మాత్రం చల్లగా మెల్లగా సాగిపోయే సెలయేరులాంటి చిరునవ్వు.

ఆయన వ్యాపారస్తుడు. వ్యాపారాలన్నీ లాభాల కోసమే. ఈ లాభార్జన కోసం చాలామంది అబద్ధాలాడుతారు. మోసము చేస్తారు. నిలువెత్తు బురదలో మునిగి పోతారు. కానీ చిన్న కొండారెడ్డి గారు చేసిన వ్యాపారంలో ఆయన ఏ బురదనూ అంటించుకోలేదు. వారి సంపాదన అన్యాయార్జితం కాదు. కేవలం కష్టార్జితం

మాత్రమే. ఆయన ఎంత సంపాదించాడో లేదో తెలియదు కానీ లేమి తాకలేని సంపద ఆయనది. ఆయనో నిండుకుండ. తన పరిధిలో అర్హులైన వారికి కావాల్సినంత ఆ కుండలోంచి లభించింది.

చరిత్ర పుటల్లోకెక్కిన వారి కోవలో లేరు ఆయన. కోటాను కోట్ల మంది ఆయన వెంట నడువలేదు. అయినా మహానుభావుల జీవితాల్లో ఎన్ని విలువలు నిండాయో మాన్యుడైన మా మామలోనూ ఆ విలువలన్నీ ఉన్నాయి. చరిత్రలో కాకపోయినా మా అందరి గుండెల్లో నిండిపోయిన మహా మనిషి ఆయన. మంచిని ప్రేమించిన, పొరుగు వారిని ప్రేమించిన మహాత్ముడు ఆయన.

నా కంటె చాలా ఎక్కువ కాలం గడిపిన వారు, మేధావులు ఆయన చుట్టూ ఉన్నా ఆయన గురించి రాయటానికి నాకు లభించిన ఈ అదృష్టాన్ని చూసి గర్వపడుతున్నాను. దేవుని పరిశుద్ధ వాక్యాలే కాదు మనకు కావాల్సింది. అవి గ్రంథాలు నిండా ఉన్నాయి. కాని ఆ వాక్యాల అంతరార్థాల్ని తమ జీవితాల ద్వారా చూపగల్గిన మా మామలాంటి మనుషులే మనకిప్పుడు కావాల్సింది. వారు నడిచిన దారులే మన జీవితాలకు దిశా నిర్దేశాలవు తాయి. యేసుక్రీస్తు దేవుడా – మనిషా, మనిషిగా పుట్టిన దేవుడా అనే చర్చ ఇప్పటికీ సాగుతూనే ఉంది. కానీ దేవుని ఎరిగిన మా మామలాంటి వారి ద్వారా దేవుని మహిమలు, ఆశీస్సులు సదా మనకందుతాయి.

సి.సి. రెడ్డి

# దేవుని అనాది సంకల్పం!

**రెవ. టి.యస్.ఆర్.ప్రసాద రెడ్డి**
ఫిలదెల్ఫియ బైబిల్ ఇనిస్టిట్యూట్, కవిటం



సృష్టికర్తయైన యేసుక్రీస్తు ప్రభువు భూమిమీద ఆయా కాలములలో ఆయా స్థలములలో కొంతమంది వ్యక్తుల ద్వారా భూమిపై తన రక్షణకార్యమును ప్రారంభించి - విస్తరింప చేస్తున్నాడు.

ఆంధ్రరాష్ట్రములో జగద్రక్షకుడైన క్రీస్తు సత్యసువార్త ప్రకటించబడుతున్న తొలిదినములలో దేవుడు కొంతమంది వ్యక్తులను ఆయా జాతులలోనుండి ఏర్పరచుకున్నాడు. **దేవుని అనాది సంకల్పాన్ని బట్టి తొలిదినములలోనే సత్య దేవుని దివ్య సువార్తను ధైర్యంగా అంగీకరించి, మహాదేవుడైన యేసుక్రీస్తు ప్రభువును ఆరాధ్య దైవంగా స్వీకరించి, జగద్గురువైన యేసుక్రీస్తు ప్రభుని ఉపదేశం ప్రకారం జీవించినవారు శ్రీ వై.యస్.వెంకటరెడ్డిగారు, వారి తనయులు శ్రీ వై.యస్. చిన్నకొండారెడ్డిగారు.**

పరుగెడుతున్న కాలపు ఇసుక పొరల క్రింద (కాలగర్భంలో) మరెన్నటికీ రాకుండా కప్పబడిపోకముందే ఆ మహాభక్తుని జీవిత చరిత్రను అక్షరబద్ధం చేయాలన్న స్ఫూర్తితో ఈ భక్తుని జీవితచరిత్రను మీ ముందుంచుచున్నాము.
ఈ పుస్తకంలో శ్రీ వై.యస్.చిన్నకొండారెడ్డిగారి జీవితంలోని కొన్ని విషయములను సంఘటనలను మాత్రమే పొందుపరచగలిగాము. నిజానికి ఈ పుస్తకం స్వర్గీయ వై.యస్.చిన్నకొండారెడ్డిగారి జీవితానికి ఒక అంగుష్ట మాత్ర చిత్రణ మాత్రమే!

ఈ పుస్తకం రూపకల్పన చేసిన తర్వాత దీనికి ఏ పేరు పెట్టాలా అనే ఆలోచన కలిగింది. చిన్నకొండారెడ్డిగారు సత్యదేవుడైన యేసుక్రీస్తును దేవునిగా అంగీకరించి, ఆ దేవుని సత్యగ్రంథాన్ని అనుదినం పారాయణం చేసి, సత్యసంధత్వ వ్యక్తిత్వాన్ని అలవర్చుకున్న మహావ్యక్తి గనుక ఈ మహనీయుని జీవితగాథకు **"సత్యసాక్షి"** అని పేరుపెట్టాము.

అనుభవజ్ఞులు, పితృసమానులైన వై.యస్.ప్రకాశ్‌రెడ్డిగారి నేతృత్వంలో నేను ఈ గ్రంథరూపకల్పన చేయటం నాకెంతో ఆశీర్వాదకరం!

ఈ అమూల్య చిరు గ్రంథం భారతజాతి ప్రజలందరికీ, సార్వత్రిక క్రీస్తు సంఘమునకూ సత్యమార్గదర్శకంగానూ, ఆశీర్వాదకరముగానూ ఉండాలని నా ప్రార్థన. ఆమేన్!

**టి.యస్.ఆర్.ప్రసాద రెడ్డి**


యేసుక్రీస్తు సర్వాధికారియైన
దేవుడై యుండి నిరంతరము
స్తోత్రార్హుడై యున్నాడు.
రోమా 9:5

# INTRODUCTION



**The Rev. Dr. B.D. Prasada Rao**

Pastor,

CSI-JCM Church, Madanapalle

At the outset I thank brother YS Prakash Reddy for giving me this rare opportunity to translate this cherishable publication. Cherishable because I am the best beneficiary of this book through the inspiration I received. The Autobiography of late Sri. Chninna Konda Reddy along with the promising witnesses of his family and friends is indeed a classic story of Christian faith in action. Chinna Konda Reddy proved some thing which we think impossible to live such an honest life in the midst of huge scope for temptations.

I am over whelmed when brother Prakash Reddy asked me to translate this book into English, because my taste of doing similar work on " Turn of the spirit" still remain in mind. How many more jewels are to be unearthed from YS families we need to wait.

The way the material is collected and compiled is a miracle and providential. I am grateful to God for having given this opportunity. God has given me many answers to my spiritual struggles through these stories, which I can never obtain from any theological libraries .This book is a classic model of bringing out the shared Gospel of Jesus' Love stories translated into the language of charismatic lives such as Chinna Konda Reddy.

The book contains two phases namely the Autobiography by Late Sri Chinna Konda Reddy and in the second phase the stories of several near and dear ones who have been influenced by the sparks that glittered from his faith story.

The way the book is compiled by Bro T.S.R. Prasada Reddy is simply meticulous in order, progressive spell of information and in a design of a lovely extended family. The contributors belong to inter generational and multi cultured nature. The witnesses are complementary to the biography. The illustrations fixed in different pages take the readers join the YS families to experience the shared gospel of a faith community.

I also note with respect the preface written by the Most Rev. S.Vasnthakumar the Moderator of Church of South India, who I am sure would bring out many faith stories such as Sri Chinna Konda Reddy from all corners of the CSI, which would consolidate the strength and guidance not only to the leadership but also to the younger generation.

I am sure that God would bless this book in wide readership.

**The Rev. Dr. B.D. Prasada Rao**

Pastor

CSI-JCM Church, Madanapalle

## Rev. P. Isaac Vara Prasad

**Presbyter,** CSI Town Church



***Dear Rev. Prasad***

*Greetings to you from the Diocese of Nandyal.*

I am pleased to know that, a publication is planned by you and Rev. Theophilus to honour and prepetuate the memory of Late. Sri. Y.S.C.Konda Reddy of pulivendula. I recall my pleasant memories of meeting this man and exchanging thoughts with him. I know him as a man of integrity, who has conducted his business with honesty and christian values.

It is important that such publications on Christian leaders are made available to the general public which will be an inspiration and guidance for the younger generation.

It is indeed very rare to find such Chirstian Witness from such prominent business men belonging to CSI Church. I commend this Godly work done by both of you and I wish it will have wider reader ship and influence.

May God bless his family members. I wish all the success for this publication.

With kind regards,

Yours sincerely,

*Rt. Rev. Dr. P.J.Lawrence*

**BISHOP**

Diocese of Nandyal.

# స్వీయ చరిత్ర

వై.యస్. చిన్న కొండారెడ్డి



## కుటుంబ నేపథ్యం!

**నా** పేరు వై.యస్. చిన్నకొండారెడ్డి. నేను వై.యస్. వెంకటరెడ్డి గారి రెండవ కుమారుడను. మేము కడప జిల్లా పులివెందుల తాలూకా బలపనూరు వాస్తవ్యులము. బలపనూరు గ్రామంలో మా పూర్వీకుల ఇల్లు ఒక సందులో ఉన్నందుచేత మా కుటుంబమునకు సందింటి వారు అని పేరు వచ్చింది (యెడుగూరు సందింటివారు). అందువలననే మా కుటుంబాలను వై.యస్. కుటుంబములని పిలుస్తూ వచ్చారు.



కీ.శే. శ్రీ వై.యస్. వెంకటరెడ్డి గారు (1885-1959)

నా తండ్రి వై.యస్.వెంకటరెడ్డి గారు సనాతన భారతీయ సాంప్రదాయాలపట్ల నిష్ఠాగరిష్టులు. వారు బాల్యం నుండి భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పట్ల ఎంతో మక్కువ కలిగినవారు. వేదాంత సభలలో భక్తిపురాణ గ్రంథాలను చదివి వినిపించేవారు. మా తండ్రిగారు గురోపదేశం పొంది, అనేకమందికి భజనా విధానాలను నేర్పిస్తూ వుండేవారు. ప్రతిదినము దీక్షాస్నానం ఆచరిస్తూ, రుద్రాక్షలు ధరించి అధికంగా పూజలు ఆచరించేవారు. నా తండ్రి బాల్యంలోనే భారతీయ భక్తిగ్రంథాలు అన్నింటిని చదివి వాటిలోని నీతివాక్యాలు అనేకమందికి ఉపదేశిస్తూ ఉండేవారు.

నా తండ్రి వెంకటరెడ్డిగారు మా కుల వృత్తి అగు వ్యవసాయమందు విశేషమైన శ్రద్ధ గలిగి ఉండేవారు. నా తండ్రికి బట్రాజులు హిందూమత వేదాంత విషయములను ఉపదేశించుట వలన స్వయంగా భజనకూటములు జరిపించే యోగ్యత లభించింది. మనశ్శాంతి కోసం నిరంతరం పురాణాలు పఠించేవారు. మత గురువులతో కలిసి తీర్థయాత్రలు చేస్తూ దేవాలయాలు దర్శించేవారు. మెడలో రుద్రాక్షలు, నొసట విభూది ధరించి, నమఃశివాయ మంత్రం జపించేవారు. తిరుమల వెంకటేశ్వరుని కొలుస్తూ ఆ భక్తిభావంతో తన ఐదుగురి పిల్లలకు 'వెంకట' అను పేరు కలుపుతూ నామకరణం చేసారు. బలపనూరు ప్రాంతం పచ్చని పైరుపంటలకు నిలయమైనట్టుగానే వెచ్చని

రాజకీయాలకు నిలయముగా ఉండేది. ఆ గ్రామంలో రైతులు, భూస్వాములు (ధనికవర్గాలు, అణగారిన వర్గాలు) వారు నివసించేవారు. నా తండ్రి వెంకటరెడ్డిగారు ఎవ్వరికి హాని కలుగకుండా పేదప్రజలకు ఎన్ని సమస్యలు వచ్చినా వాటిని సామరస్యంగా పరిష్కరిస్తూ అనాథ ప్రజల పాలిట ఆపద్బాంధవుడిలా ఉండేవారు. గ్రామంలో అందరూ సామరస్యంగా ఉండాలనే సదుద్దేశ్యంతోనే ఆయన అందరికీ అందుబాటులో ఉండేవారు.

## నా బాల్యం

నా తండ్రి వెంకటరెడ్డి గారు ఇద్దరు స్త్రీలను వివాహమాడినట్లు నాకు తెలియవచ్చింది. మొదటిసారి పులివెందుల తాలూకా బోనాల గ్రామవాస్తవ్యులు సిద్ధారెడ్డిగారి కుమార్తె లక్ష్మమ్మ అను ఆమెను పెండ్లి చేసుకొనెను. ఆమెకు సంతానం లేనందున నా తండ్రి రెండవసారి కమలాపురం తాలూకా ఉలవలపల్లె రాజుపాలెం వాస్తవ్యులు పాళెం చెన్నారెడ్డి గారి కుమార్తె అయిన మంగమ్మ అను ఆమెను వివాహమాడినట్లు తెలియవచ్చింది. రెండవ భార్య మంగమ్మ గారు గర్భము ధరించిన కొంతకాలానికే నా తల్లి అయిన లక్ష్మమ్మ గారు కూడా గర్భము ధరించగా, ఆ కాన్పులో జన్మించిన కుమార్తె చనిపోయింది. తదుపరి రెండవసారి లక్ష్మమ్మ గారు గర్భం ధరించగా, దేవుని మహాకృపనుబట్టి నేను జన్మించాను. నేను జన్మించినది 1913వ సం॥రం జూలై 13వ తేదీ అని నా తండ్రి పొందుపరిచిన వివరములను బట్టి తెలుసుకున్నాను.

నేను దాదాపు 5వ తరగతి వరకు బలపనూరు ఎలిమెంటరీ స్కూలులో చదువుకున్నాను. తరువాత 1924వ సం॥లో పులివెందుల రైతుల హైస్కూల్లో 5వ తరగతిలో చేరితిని. నేను 1928 వరకు ఫోర్త్ ఫాం (9వ తరగతి) ముగించి సర్టిఫికెట్ తీసుకొని చదువు ముగించాను. నేను ఇంటి వద్ద ఉన్న సమయంలో నా తండ్రికి వ్యవసాయ పనులలో సహకరిస్తూ ఉండేవాడిని.

## సత్యదేవుని దివ్య ప్రత్యక్షత

నా తండ్రిగారు ఒక వైపు సనాతన భారతీయ హిందూ మతాచారములపట్ల ప్రగాఢ నమ్మకం పెంపొందించుకుని, మరోవైపు సామాజిక స్పృహ, సేవాదృక్పథం కలిగి ఎంతో ఆదర్శప్రాయమైన జీవితాన్ని కలిగియుండేవారు. నా తండ్రి వై.యస్.వెంకటరెడ్డి గారికి బాల్యము నుండి క్రైస్తవమతమంటే ద్వేషం కలిగి ఉండి, ఇది పరాయి మతమని, మాల, మాదిగలకే ఈ మతం పరిమితమని అపహాస్యంగా చూసేవారు. యేసుక్రీస్తు విదేశీ దేవుడని ద్వేషిస్తూ ఉండేవారు.

నేను 12 సం॥రముల వయస్సులో ఉండగా బలపనూరులో బడిపంతులుగా పనిచేస్తూ ఉన్న ఐజయ్యగారు మా నాన్న గారికి యేసుక్రీస్తు ప్రభువు జీవిత చరిత్రగల క్రొత్త నిబంధన గ్రంథాన్ని ఇచ్చి – "అయ్యా, దయచేసి దీనిని బాగుగా చదవండి, మీకు ఇష్టం లేకపోతే వాపసు ఇవ్వండి" అని చెప్పారు. క్రొత్తనిబంధన గ్రంథంలోని తప్పులను, పొరపాట్లను కనుగొనాలన్న ఉద్దేశ్యంతో గ్రంథాన్ని తెరిచారు. సరిగ్గా అదే సమయములో మదూరు వాస్తవ్యులు డాక్టర్ నంబి నరసయ్య గారి స్నేహంతో క్రీస్తు భగవానుని గూర్చిన సత్య సువార్త పరిచయం జరిగింది. ఈ సమయంలోనే దేవుని దర్శనములను బట్టి మా ఇంట్లో మా తమ్ముడు దేవరాజారెడ్డి జన్మించటం జరిగింది. ఫలితంగా మా ఇంట్లో క్రీస్తు ప్రభువు పట్ల విశ్వాసం అధికమైంది. బైబిల్ గ్రంథ పఠనం చేస్తుండగా క్రీస్తుప్రభుని ఉపదేశంలో– "నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించుము" (మత్తయి 22:39) అనే మాట మా తండ్రి గారిని ఎంతో ఆకర్షించింది. ఈ విధంగా ప్రేమోపదేశాన్ని చేసినవారు ప్రపంచ చరిత్రలో మరొకరు లేరని గ్రహించారు. "యెహోవా తమకు దేవుడుగాగల జనులు ధన్యులు" అని కీర్తన 144:15లో వ్రాయబడిన ప్రకారం మహాదేవుడైన యేసుక్రీస్తును దేవునిగా విశ్వసించే మహాభాగ్యం మాకు లభించింది.

బైబిల్ గ్రంథ పఠనద్వారా మా తండ్రి వై.యస్.వెంకటరెడ్డిగారు యేసుక్రీస్తు ప్రభువే సాక్షాత్తూ లోకరక్షకుడని, ఆయన కార్చిన పవిత్రరక్తం ద్వారానే పాపికి విమోచన, మోక్షమూ లభిస్తాయనే సత్యాన్ని గ్రహించారు. ఆ విధంగా మేము యేసుక్రీస్తు ప్రభువును స్వరక్షకునిగా అంగీకరించి ఆరాధించటం ప్రారంభమైనది. మా తండ్రిగారితో కలిసి నేనూ యేసుక్రీస్తునందు విశ్వాసముంచి బాప్తిస్మం పొందాను.

ఆ రోజులలో కూలి పనికి వచ్చే వ్యక్తులకు జీతముగా (సేరుముంతలు) ముంతలతో గింజలు కొలిచి ఇచ్చేవారము. పనివారికి జీతపు గింజలు కొలిచే పాత్రల పరిమాణము 1/3 వ భాగం తక్కువ పరిమాణము ఉన్నట్టు తెలిసింది. అది ఎంతో అన్యాయముగా నేను భావించాను.

యెహెజ్కేలు 45వ అధ్యాయం 9వ వచనం ప్రకారం – "యెహోవా సెలవిచ్చుచున్నాడు. ...నా జనుల సొమ్మును అపహరింపక నీతిన్యాయములను

అనుసరించి నడుచుకొనుడి. ఇదే ప్రభువైన యెహోవా వాక్కు ! ఖరాత్రాసులను ఖరాపడిని ఖరాతూమును, ఒక్కటే పడియు ఒక్కటే తూమును మీరుంచుకొనవలెను". దైవవాక్యమునకు లోబడి జీవించటమే మన ప్రధాన కర్తవ్యం!.

ఆ పొరపాటు తెలిసిన వెంటనే అది తప్పుగాను, అన్యాయముగాను భావించి తక్కువ పరిమాణములో ఉండిన కొలతశేర్లను, ముంతను తొలగించి వాటిస్థానంలో న్యాయమైన కొలత ఉండే ఖరాసేరు ఖరాముంతను ఉంచాను. ఈ విషయం నా తండ్రికి తెలిసినప్పుడు నన్నెంతగానో అభినందించారు. ద్వితీయోపదేశకాండము 24:14,15 వచనాలలో–"... నీ దేశమందలి నీ గ్రామములోనున్న...కూలివానిని బాధింపకూడదు. ఏనాటి కూలీ ఆనాడియ్యవలెను. సూర్యుడు అస్తమింపకమునుపు వానికియ్యవలెను, వాడు బీదవాడు గనుక దానిమీద ఆశపెట్టుకొనియుండును. వాడు నిన్ను బట్టి యెహోవాకు మొర్రపెట్టుకొనగా అది నీకు పాపమగును" అని వ్రాయబడివున్న ప్రకారం, కూలీపనికి వచ్చిన కూలీలకు ఏ దిన కూలి ఆ దినమే ఇవ్వవలెనని నా తండ్రిగారు నాకు ఎప్పుడూ చెబుతూ ఉండేవారు. ఈ విధంగా నా తల్లిదండ్రులకు సహాయంచేస్తూ, నా తండ్రిని ఎక్కువగా ప్రేమిస్తూ ఉండేవాడిని. ఎఫెసీ 6:1,2 వచనములలో ఉపదేశించినట్లు – "ప్రభువునందు మీ తల్లిదండ్రులకు విధేయులైయుండుడి. ఇది ధర్మమే. నీకు మేలు కలుగునట్లు నీ తల్లిని నీ తండ్రిని సన్మానింపుము....నీవు దీర్ఘాయుష్మంతుడవగుదువు..." ఈ లేఖనభాగంలోని ఆజ్ఞ, వాగ్ధానములు, ఆశీర్వాదములు నేను నా జీవితములో ప్రస్ఫుటముగా చూసాను. **తల్లిదండ్రులకు లోబడుట, వారిని ప్రేమించుట, వారి ఉపదేశములకు విధేయులగుట ద్వారానే ఏ వ్యక్తి అయినా తన జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోగలడని నేను అనుభవ పూర్వకముగా చెప్పగలుగుచున్నాను.**

మా తండ్రి వై.యస్. వెంకటరెడ్డిగారు మాకు బాల్యం నుండి చక్కని ప్రార్ధనా జీవితమును అలవాటు చేసారు. ప్రతిదినము మా కుటుంబములో సాయంత్రవేళ భోజనం అయిన తరువాత తప్పనిసరిగా కుటుంబ ప్రార్ధన జరిగేది. కుటుంబ ప్రార్ధన తరువాతనే నిద్రపోవాలి. కుటుంబ ప్రార్ధనలలో మా తండ్రిగారు దేవుని పరిశుద్ధ గ్రంథంలో నుండి అనేక సంగతులను మాకు బోధించేవారు.

## వివాహము

నేను యుక్తవయస్సులో ఉండగా నాకు పరిశుద్ధ వివాహము జరిపించుటకు మా పెద్దలు కమలాపురం తాలూకా ఉలవలపల్లె రాజుపాలెం గ్రామ వాస్తవ్యులైన పాళెం పెద్దసుబ్బారెడ్డిగారి రెండవకుమార్తె అయిన రాజమ్మతో వివాహము జరిపించుటకు నిశ్చయించినారు. 1932 వ సం॥రం డిసెంబర్ 29 వ తేదీన దేవుని ఆశ్చర్యమైన మహాకృపను బట్టి నా వివాహం బలపనూరు పడమటి దిక్కున ఉన్న ఒక తోటలో పరిశుద్ధ దేవుని యాజకులైన రెవ.వై.సత్యజోసఫ్ గారి ఆధ్వర్యములో జరిగినది.

మా బంధుమిత్రులు, రైతుసోదరులు, సమీప గ్రామస్థులలో అధిక సంఖ్యాకులు క్రైస్తవేతరులు గనుక ఈ క్రైస్తవ వివాహమెట్టిదో, ఏ విధంగా వై.యస్.వెంకటరెడ్డి గారి కుమారుడు చిన్నకొండారెడ్డి గారి వివాహం జరిగిస్తారో చూచుటకు అనేకులు ఆశ్చర్యపడుతూ రావటం జరిగింది. అప్పటికే క్రీస్తును స్వరక్షకునిగా అంగీకరించి, ఆరాధిస్తున్న శ్రీ వేల్పుల పౌలురెడ్డి, శ్రీ సర్వాయపల్లె నాగిరెడ్డి, కడపనుండి రాంపాస్ దొరగారు వచ్చి ఉన్నారు. ఆ దినములలో బస్సు సౌకర్యము లేనప్పటికీ అనేకులు నా వివాహమునకు హాజరయ్యారు. మా కుటుంబములలో నాది రెండవ క్రైస్తవ వివాహము. ఎట్లనగా మా అన్నయైన పెద్దకొండారెడ్డిగార్కి 1929 వ సంవత్సరంలో కమాలాపురం తాలుకా ఉరుటూరు గ్రామమునకు చెందిన డాక్టర్ మారెడ్డి జోజిరెడ్డిగారి కుమార్తె మరియమ్మతో జమ్మలమడుగు తాలూకా నాగరాజుపల్లెలోని రోమన్ క్యాథలిక్ చర్చిలో పరిశుద్ధ వివాహం జరిగింది.

"సుబుద్ధి గల భార్య యెహోవా అనుగ్రహించు దానము" అని సామెతలు 19:14లో సెలవిచ్చునట్లుగా, దేవుడు నాకు వివేకము కలిగిన గుణవతియైన భార్యను ఒక వరముగా అనుగ్రహించాడు. నన్ను అర్థంచేసుకుని, అన్నివేళలా నాకు సహధర్మచారిణియై, మా కుటుంబ గౌరవానికి వన్నె తేవటంలో నా భార్య కలిగిన గుణలక్షణములు ఎంతో ఆదర్శప్రాయమైనవి.

దేవుడు మా కుటుంబ జీవితాన్ని ఆశీర్వదించి మాకు చక్కని బిడ్డలను అనుగ్రహించాడు. మా దాంపత్య జీవిత ప్రారంభంలో మేము కొంత వేదనకరమైన పరిస్థితులు భరించాల్సి వచ్చింది. ఎందుకనగా నా భార్యకు మొదటి మూడు కాన్పులలో ముగ్గురు ఆడ బిడ్డలు జన్మించారు. అందులో పెద్ద పాపకు బాల్య దశలోనే రెండు కండ్లకు పొరలువచ్చి కంటిచూపు లేకుండా పోయింది. ఆ బిడ్డ విషయంలో చాలా దుః

ఖాన్ని భరించాల్సి వచ్చింది. ఆ బిడ్డ 3 సం॥రముల 3 నెలలు బ్రతికిన తర్వాత చనిపోయింది. ఆ సందర్భములో ప్రభువు నాకు గొప్ప సహాయము చేసినట్లు నమ్మితిని.

ఆ బిడ్డ మరణానంతరం ఎంతగానో దుఃఖించి కృపగల దేవుని పాదాలచెంత విజ్ఞాపన చేయగా, దేవుడు మమ్మును ఎంతగానో ప్రేమించి వరుసగా నాలుగు కాన్పులలో చక్కని మగపిల్లలను అనుగ్రహించాడు. కానీ వారిలో రెండవవాడు జన్మించిన 10 నెలలకే చనిపోవటం జరిగింది. దేవుని సన్నిధిలో ప్రార్థించగా దేవుడు మరలా మమ్మును ఎంతగానో దీవించాడు. తరువాత మూడు కాన్పులలో వరుసగా ముగ్గురు ఆడపిల్లలు జన్మించారు. తదుపరి మూడు కాన్పులలో ముగ్గురు మగ బిడ్డలు జన్మించారు.

1934వ సంవత్సరం నుండి 1955 వరకూ 13 కాన్పులు జరుగగా, ఆ బిడ్డలలో ఒక ఆడబిడ్డ ఒక మగబిడ్డ చనిపోయారు. దేవుని యొక్క సంరక్షణను బట్టి, ఆశీర్వాదములను బట్టి 6 మంది మగపిల్లలు మరియు 5 మంది ఆడబిడ్డలు సజీవంగా ఉన్నారు. దేవుని ప్రాపకంలో వారందరూ పెరిగి పెద్దవారై సంతోషంగా జీవిస్తున్నారు. నేను, నా భార్య మా బిడ్డలందరి కోసం నిరంతరం ప్రార్థిస్తూ ఉండగా కీర్తన 85:12లో సెలవిచ్చినట్లుగా – అందరికీ ఉత్తమమైన దీవెనలను దేవుడు అనుగ్రహించాడు.

> కొన్ని హృదయాలు
> ఎప్పటికీ బ్రతికే ఉంటాయి
> అమృతం త్రాగికాదు –
> ప్రేమను ధారపోసి

నాకు పెండ్లి అయిన తరువాత మా కుటుంబములో నా కంటే చిన్నవారైన నా తమ్ముళ్ళు, చెల్లెళ్ళ విద్యాభ్యాసం విషయమై నేను ఎక్కువ శ్రద్ధ వహించి, నేను నా తండ్రి కుటుంబము కొరకు, నా అన్న కుటుంబము కొరకు, నా కుటుంబము కొరకు ఎక్కువ శ్రమపడవలసివచ్చింది. పిల్లలందరి విద్యాభ్యాసము కొరకు 1933 సంవత్సరము నుండి 1944 సం॥వరకు దాదాపుగా 11,12 సం॥రములు ఎంతగానో కష్టపడ్డాము. ఆ దినములలో నేను ప్రతీరోజూ 40 నుండి 50 మైళ్ళ దూరం సైకిలుపై ప్రయాణించి వ్యాపారపు, వ్యవసాయ పనులు చక్కబెట్టవలసివచ్చింది.

శక్తికి మించి ప్రయాసపడుటవలన 1944 వ సం॥ ఏప్రిల్ నెలలో నాకు న్యూమోనియా జ్వరం వచ్చి, దాదాపు రెండు నెలలు పనికి పోలేకపోతిని. శక్తిగల దేవుని సన్నిధిలో ప్రార్థించగా దేవుడు నన్ను స్వస్థపరిచాడు.

## సమైక్య కుటుంబ ప్రార్థనా శక్తి

**మా కుటుంబములు అన్ని విషయములలో వర్థిల్లటానికి మూలకారణం - మా కుటుంబ ప్రార్థనే! ఎన్ని శ్రమలెదురైనా, ఎన్ని ఆటుపోట్లు మా కుటుంబాలలో, వ్యాపారములలో సంభవించినా ప్రార్థనా శక్తి ద్వారానే పరిష్కరించుకునేవారము. ప్రతి శ్రమలో, నష్టములో మా విజయానికి మూలకారణం దేవుని సన్నిధిలో మేము చేసుకునే ప్రార్థనే!**

నా జీవితములో నేను ప్రతి విషయంలో అభివృద్ధిని, శ్రమలో దేవుని ప్రోత్సాహాన్ని అనుభవించటానికి నిత్యకృపను దేవుడే నాకు ప్రార్థన ద్వారా అనుగ్రహించాడని నా పరిపూర్ణ విశ్వాసం. నా వివాహం అనంతరం అనేక సంవత్సరములు నా తండ్రితోనే కలిసి ఉంటూ అన్ని విషయాలలో ఆయనకు నేను, నాకు మా తండ్రి ఒకరికొకరము తోడుగా సంసారనౌకను సాగించినాము. 1949 సం॥ సెప్టెంబరు 30 వ తేదీన మేము వేరైనాము. మేము వేరైన తరువాత కూడా మా తండ్రి గారికి కొంత ఆర్థిక సహాయం ఆయన మరణపర్యంతము కూడా చేసితిని.

నేను, నా భార్య, నా కుమారులు, నా కుమార్తెలు కలిసి దేవుని సన్నిధిలో, వాక్యములో, ప్రార్థనలో ఎంతో బలపడుటకు దేవుడు కృపజూపినారు. దేవుని సమయోచిత సహాయమునుబట్టి నా కుమారులు, కుమార్తెల యుక్తవయస్సులో వారికి చక్కగా వివాహములు చేయగలిగాము. వీరందరి వివాహములు 1952 సం॥ అక్టోబర్ మాసం నుండి 1975 సం॥ జూన్ మాసములో అందరి వివాహములు పూర్తయ్యాయి. దేవుడు నా కుమారుల, కుమార్తెల కుటుంబములను ఆశీర్వదించి చక్కని సంతానమును అనుగ్రహించాడు. అందుకు దేవునికి మహిమకలుగును గాక!

అందరికీ ప్రభువు సంతానాన్ని అనుగ్రహించారు. మేమంతా క్షేమంగా ఉన్నాము. రెండవకుమార్తె పెద్ద కుమారుడు సి.సుభాకర్‌రెడ్డికి బలపనూరులో వివాహం జరిగింది. 1972 సం॥లో ఈ వివాహం జరుగగా వారికి ఒక మగబిడ్డను ఒక ఆడబిడ్డను ప్రభువు అనుగ్రహించారు.

1977 సం॥ ఫిబ్రవరి నెల 3 వ తేదీ తెల్లవారుజామున బెంగుళూరు సమీపంలో జీపు యాక్సిడెంట్ జరిగి, శరీరమంతా గాయాలై పక్షవాతం వచ్చింది. వీరి తండ్రి సుబ్బారెడ్డిగారు కొన్ని లక్షల రూపాయలు ఆరోగ్య విషయమై ఖర్చుచేసారు. కాని ఆరోగ్యం చక్కబడలేదు కాని ప్రభువు కృపవలన మాట్లాడగలడు. కొంచెం ఆరోగ్యంగా వున్నారు. తన పని తాను చేసుకోలేడు. ఇతరుల సహాయం అవసరమైవుంది. అతని సంపూర్ణ స్వస్థత కొరకు ప్రార్థించుచున్నాను.

నాకు ఇప్పుడు 74 సం॥రాలు. 1987 జూలై నెల 12వ తేదీకి 75 సం॥రములు నిండుతాయి. 1987 డిసెంబర్ 29వ తేదీకి నా వివాహమై 55 సం॥రాలు పూర్తి అవుతాయి.

**ఈ నా 74 సం॥రాల జీవితకాలంలో 19 సం॥రాలు తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ఉన్నాను. 36 సం॥ నాకు పూర్తి అయ్యేవరకు అంటే నా వివాహమైన తరువాత 17 సం॥రాల వరకు తల్లిదండ్రులతో కలిసి ఉన్నా, చాలా ఆర్థికపరమైన ఇబ్బందులకు గురి అయ్యాను. ఆ తరువాత 1949 నుండి 1970 వరకు అప్పుడప్పుడు చిన్న చిన్న ఇబ్బందులు ఎదుర్కొన్నాను. 1974 నుండి 1982 వరకు ఆర్థిక ఇబ్బందులకు గురై చాలా ఆస్తి అమ్మి బాకీలు తీర్చాను.**

అతడు ప్రమాణము చేయగా నష్టము కలిగినను మాట తప్పడు. కీర్తన 15:4

## శ్రమలో దేవుని కృపాహస్తం

నేను 1953 సంవత్సరములో కర్నూలు జిల్లా కెనాల్ త్రవ్వకము కాంట్రాక్ట్ పని చేపట్టడం జరిగింది. ఆ పని నిమిత్తం పులివెందుల ప్రాంతము నుండి దాదాపు 600 మంది కూలీలను (మగవారిని, ఆడవారిని) తీసుకుని వెళ్ళాము. కెనాల్ త్రవ్వకము పని జరుగుతున్న ప్రదేశంలోని పి.డబ్ల్యు.డి. డిపార్ట్‌మెంట్ తరుపు నుండి మాకు సరైన సహకారం లేనందుచేత ఇక్కడ నుండి తీసుకుని వెళ్లిన పనివారికి దాదాపు 3 వారములు వరకు పని చూపించలేకపోయాను. సరిగ్గా అదే సమయంలో ఆ చుట్టు ప్రక్కల ఉన్న గ్రామములలో కలరా వ్యాధి సోకింది. కూలీవారు ప్రక్కపల్లెలకు వెళ్ళిరావటం వలన మా క్యాంపులోని పనివారిలో కొంతమందికి కూడా కలరా వ్యాధి సోకింది. దురదృష్టవశాత్తు వ్యాధి తీవ్రత వలన మా క్యాంపులో 35 మంది చనిపోయారు.

అందువలన ఆ పని ప్రారంభములో నేను పెద్ద మొత్తంలో ధనం కూడా నష్టపోవలసివచ్చింది. ఆ క్లిష్ట సమయంలో నేనెంతో తీవ్రంగా మానసిక సంక్షోభానికి గురై దేవుని సన్నిధిని ఆశ్రయించాను. నేను ఒప్పుకొనిన పని కొనసాగించుటలో చాలా కష్టపడవలసి వచ్చింది. పని జరుగుతున్న స్థలానికి కూలీలను తీసుకువెళ్ళటం కూడా చాలా కష్టంగా పరిణమించింది. ఆ సంక్లిష్ట పరిస్థితులలో దేవుని సహాయం వలన తప్ప మరేవిధంగా ఈ పని కొనసాగించలేనని గ్రహించి సర్వశక్తిగల దేవుని పాదాలచెంత ప్రార్థించాము.

37వ కీర్తన 5 వచనంలో "నీ మార్గమును యెహోవాకు అప్పగించుము, నీవు ఆయనను నమ్ముకొనుము, ఆయన నీ కార్యమును నెరవేర్చును" అన్న వాగ్దానం ప్రకారం శక్తి ప్రదాతయైన దేవుని యొద్ద విజ్ఞాపన చేసాను. నేను చేయ తలపెట్టిన ఆ కార్యభారాన్ని నా శక్తికి మించినదిగా ఉన్న సమయంలో సర్వశక్తిగల దేవుడే నాకు ఆశ్రయమయ్యాడు.

దేవునితో మొదలుపెట్టు ప్రతి దినం
నీ సూర్యుడాయనే
ప్రాతఃకాలపు వెలుగాయనే
చెయ్యాలనుకున్నవన్నీ చెప్పు ఆయనకే

దేవునితోనే వెయ్యి నీ మొదటి అడుగు
నీతో రమ్మని ఆయన్ని అడుగు
నదులైనా పర్వతాలైనా, జలపాతమైనా
అడుగు ఆయన తోడు

నీ మొదటి వ్యవహారం దేవునితో
వర్ధిల్లుతుంది నీ వ్యాపారం
మహిమఘనత సృష్టికర్తకే
ఆయన చేసిన సృష్టికి కాదు

మానవులమైన మనము మన కార్యభారములను మన స్వంత బలము, స్వంతజ్ఞానము, స్వంతశక్తితో కాక వాటిని సకాలములో ముగించుటకు శక్తి దయచేయగల దేవుని పాద సన్నిధి చాలా అవసరమనే సత్యాన్ని నేర్చుకుని, అప్పటి నుండి ప్రతిరోజూ వేకువజామునే పని ప్రారంభించక ముందు దేవుని సాన్నిధ్యములో ధ్యానము చేసుకున్న తరువాతనే పనిలో ప్రవేశించేవాడిని. దేవుని కోసం గొప్ప కార్యాలు చేసిన భక్తులంతా తెల్లవారు జామునే లేచి మోకరించి ప్రార్థించిన వారు. కాబట్టి మనం ఉదయమే దేవునితో సహవాసం చేయుట మనకెంతో మంచిది.

మానవ జీవితంలో కష్ట సుఖాలు సమానంగానే ఉంటాయి. ప్రకృతిలో జరిగే అతివృష్టి, అనావృష్టి, కరువులు ఎలా సంభవిస్తాయో మానవ జీవితంలో హెచ్చుతగ్గులు అలానే వస్తాయి. అలాంటి సమయంలో ప్రభువు ఇచ్చిన ఆత్మబలంతో, ప్రార్థనా శక్తితో సావధానంగా పోరాడి, నీతి, న్యాయం, సత్యం, ప్రేమ, దయాళుత్వం అనే దైవ లక్షణములను మనం అలవర్చు కోవాలి. వీలైనంత వరకు ప్రజలందరితో సామరస్యంగా, సమాధానంగా ఉండటం ఎంతో మంచిది.

సృష్టికర్తయైన మన దేవుణ్ణి అనుదిన జీవితంలో మన భాగస్వామిగా గుర్తించి ప్రతిరోజూ ముమ్మారు ప్రార్థనా జీవితం కలిగి ఉంటేనే ఆయనలో వర్ధిల్ల గలుగుతాము. ఆయనను ఆత్మతోను, సత్యముతోను ఆరాధించుట అనేది మన ప్రధానకర్తవ్యముగా ప్రతి ఒక్కరూ ఈ సమయంలో తెలుసుకోవాలి!

మానవుని జీవితం అశాశ్వతం కాని మనలో ఉన్న స్వార్థం పోవాలంటే మనం చేసే ప్రతీ పనిలో పేదలను, అంగహీనులను, దిక్కులేనివారిని, తల్లిదండ్రులను కోల్పోయిన వారిని, వితంతువులను, రోగులను మొదలైన వారందరినీ పరామర్శించి, సహాయపడడం అలవర్చుకోవాలి. అలాంటి వ్యక్తే దేవునితో సరైన సహవాసం చేయగలడు. మన చుట్టు ప్రక్కల ఉన్నవారికి చేతనైన సహాయాన్ని చేయవలెనన్న సత్యాన్ని ప్రతి మానవుడు గ్రహించవలసి ఉన్నది. వీటిని ఆచరణలో పెట్టు ప్రతివాడు దేవునితో సహవాసము కలిగి వుండును. ఎందుకనగా మొదటి యోహాను పత్రిక 4:20వ వచనములో ఉపదేశించినట్లుగా **"మనకు ఎదురుగా, మన చుట్టు ప్రక్కల ఉండు వారికి మనము చేతనైన సహాయము చేయలేని ఏ మానవుడైనను మనకు కనబడని దేవుని ప్రేమిస్తున్నామని ఆయనను ఆరాధిస్తున్నామని చెప్పడం భావ్యము కాదని"** నా భావన.

> దేవుని యెదుట పవిత్రమును నిష్కళంకమునైన భక్తి యేదనగా – దిక్కులేని పిల్లలను విధవరాండ్రను వారి ఇబ్బందిలో పరామర్శించుటయు, ఇహ లోక మాలిన్యము తనకంటకుండా తన్నుతాను కాపాడుకొనుటయునే. యాకోబు 1:27

జంతు జాలముల మీద మానవుడు విధిగా ప్రేమ చూపవలెను. వాటికి జీవము ఉన్నది గనుక బాధ, నొప్పి వగైరాలు వాటికి కూడ ఈ ప్రకృతిలో సంభవించును. దేవుడు వాటికి కూడ మనతో పాటు జీవము ఇచ్చినాడు, కానీ వాటిని మానవుని ఆధీనములో ఉంచినట్లు ఆదికాండము 1:28వ వచనములో మనము చూడగలము. ఇదే విషయము కీర్తన కర్త అయిన దావీదు 8వ అధ్యాయ ములో గూడా మానవుని చేతి క్రిందనే ప్రపంచములోని జంతు జాలమును, పక్షులు జలచరములను సమస్తసృష్టిని మానవునికి లోబడునట్లు దేవుడే నిర్ణయించినాడు. అయితే 'నీతిమంతుడు తన పశువుల ప్రాణమును దయతో చూచును' అని సామెతలు

12:10లో వ్రాయబడి యున్న ప్రకారము మనము జంతుజాలమును విధిగా ప్రేమించి వాటికి ఉపకారము చేయవలసిన వారమైవున్నాము.

జీవరాశిపై ఇట్టి దయగలిగిన ప్రతి మానవుడు దేవునికి ఇష్టుడుగా ఉండునని నా సంపూర్ణ విశ్వాసము. వీటన్నింటిని మనము ఆచరణలో పెట్టుటకు మానవుల మైన మనకు మంచి మనస్సాక్షి, దయగల మనస్సు, నీతి, న్యాయము, సత్యము అవసరము. ఇవి ప్రతి మానవునిలో ఉన్న యెడల మన గ్రామములు, మన జిల్లాలు, మన దేశము శాంతి సమాధానములతో వర్ధిల్లునని నా విశ్వాసము. ఈ మాటలు చెప్పడం, చేతితో వ్రాయడం చాల సులభముగా ఉండును. కానీ వీటిని ఆచరణలో పెట్టు ప్రతివారు ఎన్నో ఇబ్బందులు, అభ్యంతరములు, అవమానములు ఎదుర్కొనవలసి వచ్చును.

*ప్రార్థించడానికున్నూడా ఓపిక లేదు*
*అలసిన దేహం సొమ్మసిల్లింది*
*మనసంతా ఒకటే దాహం, ఒకటే ఆలోచన*
*ఆదమరిచి కొంతసేపు నిదురపోవాలి*

*ప్రార్థనకు కూడా ఓపికలేని అలసటలో*
*మానవ సహజమైన బలహీనత లొంగదీసినవేళ*
*నిస్సంకోచంగా పడుకుని విశ్రాంతి తీసుకో*
*తల్లి ఒడిలో ఉన్నట్టుగా నిదురపో*

*నువ్వు అలసిపోయిన విషయం తండ్రికి తెలుసు*
*నోటిమాటల ప్రార్థనొక్కటే కాదు ఆయన్ని చేరేది*
*నీ హృదిలోని ప్రేమని చూడగలడాయన*
*ఎన్నుకున్న వాళ్ళని ఎల్లవేళలా గమనిస్తాడాయన*

*నీ ప్రాణాన్ని ఆయనకు అప్పగించు*
*ఇక భయమే లేకుండా ఆయనలో పవ్వళించు*

# కీ॥శే॥ వై.యస్.చిన్న కొండా రెడ్డి గారిని గూర్చి...

పాస్టర్ పి.ఐజక్ వరప్రసాద్
సి.యస్.ఐ. చర్చ్
పులివెందుల



ఒకరి ఆధ్యాత్మిక జీవన విధానం అనేకమందికి ఒక సాక్ష్యంగానూ, ఆ సాక్ష్యం ఈ జీవిత యాత్రలో అనేకులకు ఓ మార్గదర్శకంగా ఉండగలదు. అది స్ఫూర్తిగాను అనేకులకు ఆదర్శంగానూ ఉంటుంది. ఈ నేపథ్యంలో పలువురికి స్ఫూర్తిదాయకమైన కీ॥శే॥ యెడుగూరి సందింటి చిన్న కొండారెడ్డి గారి జీవితాన్ని ఓ ప్రయోజనకర ప్రయత్నంగా ఓ పుస్తకరూపంలో రూపొందించాలనే సత్‌సంకల్పంతో, అసమాన విలువలతో కూడిన వీరి జీవిత విశేషతలచేత ప్రేరేపించబడి ఈ ప్రయత్నానికి సంకల్పించాము. ఈ సాక్ష్య పుస్తకము మా ప్రియ పాఠకులకు ఓ మహా ఆశీర్వాదకరంగానూ, ఒక దైవ సంధింపుగానూ ఉంటుందని నా దృఢమైన విశ్వాసం.

దాదాపు 18 సం॥రాల క్రితం అంటే 1990-91 సంవత్సరాలు. అవి వారి వృద్ధాప్య దినాలు. ఆ సమయంలో పులివెందుల డివిజన్‌నందు నేను పనిచేసే రోజుల్లో చిన్న కొండారెడ్డి గారిని నేను ప్రత్యక్షంగా చూడటం, పులివెందుల సి.యస్.ఐ. సంఘ ఆరాధనలో 18వ కీర్తన పై వారు బోధించిన చిన్న సందేశాన్ని నేను ప్రత్యక్షంగా విన్నాను.

సంఘం పట్ల వీరికున్న ఆసక్తి, సంఘము వారి యెడల కలిగి ఉన్న అపార గౌరవ అభిమానాలను చూశాను. ఓ నిరాడంబరుడు, నిజాయితీపరుడు, కృషీవలుడు, దైవభక్తిని అలవర్చుకున్న ఓ శ్రామికుడు, పారిశ్రామికుడు, సంస్కారవంతుడైన కీ॥శే॥ చిన్న కొండారెడ్డి గారి జీవిత సంగ్రహ చరిత్ర ఓ పుస్తక రూపంలోకి తీసుకురావడం మహాభాగ్యంగా భావిస్తున్నాము.

ఈ పుస్తక కూర్పు, సంకలనం కోసం విషయ సమాచారాన్ని అందించిన ప్రియులందరికీ నా హృదయపూర్వక కృతాభివందనములు.

## బాల్యము - విద్యాభ్యాసము

కీ॥శే॥ యెడుగూరి సందింటి చిన్నకొండారెడ్డి గారు 1913 సం॥ జూలై 13వ తేదీని కడప జిల్లా పులివెందుల తాలుకా బలపనూరు గ్రామం నందు కీ॥శే॥ వై.యస్.వెంకటరెడ్డిగారు, కీ॥శే॥ శ్రీమతి లక్ష్మమ్మగార్లకు జన్మించారు.

వీరు జన్మించిన నాటికి వీరి తల్లిదండ్రులు హైందవ మతంలోనే ఉండిరి. 1925 సం॥లో వీరి తండ్రి వై.యస్.వెంకటరెడ్డిగారు యేసుక్రీస్తును తన స్వంత రక్షకునిగా అంగీకరించి, బాప్తీస్మమును పొంది, క్రైస్తవ విశ్వాసిగా మార్పుచెందారు. అంటే అప్పటికి చిన్న కొండారెడ్డి గారి వయస్సు 12 సం॥రాలు. తన తండ్రి బాప్తీస్మం పొందిన సమయంలోనే తండ్రితో పాటు కొండారెడ్డి గారు కూడా బాప్తీస్మం పొందారు. తండ్రి యొక్క క్రైస్తవ విశ్వాస జీవిత ప్రభావం, నెమ్మదిగా చిన్న కొండారెడ్డి గారిపై బహుబలంగా ఏర్పడింది. కుటుంబంలో నిత్యం కుటుంబ ప్రార్థనలు, సంఘసహవాస ప్రార్థనలు, క్రైస్తవ మిషనేరీలతో ఆ కుటుంబానికి ఉన్న ఆధ్యాత్మిక అనుబంధాన్ని బట్టి కొండారెడ్డి గారిపై బాల్యం నుండే మంచి ప్రభావాన్ని చూపాయి.

కుటుంబములో పెద్ద కుమారుడైన పెద్ద కొండారెడ్డి గారు కుటుంబ బాధ్యతల విషయంలో తండ్రికి తగినంత సహకారిగా లేకపోవడం వలన వారి తరువాత కుమారుడు చిన్న కొండారెడ్డి గారు తండ్రితో పాటు కుటుంబ బాధ్యతలను, కాంట్రాక్టు పనులు, వ్యవసాయం చూసుకోవలసి వచ్చింది. తన చెల్లెళ్ళు, తమ్ముళ్ళు చదువులు, వివాహ తదితర బాధ్యతలన్నీ కొండారెడ్డి గారే వహించారు. కుటుంబమంతటిలో మంచి విధేయత కలిగి తండ్రితో కలిసి నడిచినవాడుగా చిన్న కొండారెడ్డిగారి బాల్యం, యవ్వనం ఇలాగే గడిచిపోయింది.

## వివాహం - కుటుంబ జీవితం

రాజుపాలెం గ్రామం వాస్తవ్యులైన పెద్ద సుబ్బారెడ్డి కుమార్తె రాజమ్మగారితో 1932 సం॥వారి స్వగ్రామమైన బలపనూరు గ్రామంలో పరిశుద్ధ వివాహం జరిగింది. ఉమ్మడి కుటుంబంలోకి కోడలుగా అడుగుపెట్టిన రాజమ్మగారు ఎంతో ఒద్దికగా ఆడబిడ్డలతో, తోడికోడళ్ళతో మరుదులుతో ఎంతో అన్యోన్యంగా అందరి క్షేమాన్ని కోరుతూ కుటుంబ ప్రగతికోసం ఎంతో ప్రయాసపడినారు.

వీరి దాంపత్య జీవితాన్ని దేవుడు ఆశీర్వదించి ఆరుగురు కుమారులు, ఐదుమంది కుమార్తెలను అనుగ్రహించారు. వారి సంతాన క్రమము

## కుమారులు - కుమార్తెలు

1. సుశీల 2. వేదమణి 3. ఆనంద్‌రెడ్డి 4. ప్రకాశ్‌రెడ్డి 5. ప్రతాప్‌రెడ్డి
6. సుగుణ 7. సులోచన 8. శ్యామల 9. భాస్కర్ రెడ్డి 10. మనోహరరెడ్డి
11. జోసఫ్ రెడ్డి.

చిన్న కొండారెడ్డిగారి భార్య రాజమ్మగారు పూర్తిగా నిరక్షరాస్యులైనప్పటికీ, కుటుంబాన్ని ఎంతో నేర్పుతో, జ్ఞానవంతురాలు తన ఇంటిని కట్టేవిధంగా నడిపిస్తూ, భర్తకు అన్ని పరిస్థితుల్లో సహచరణిగా ఉంటూ, పిల్లలందర్నీ ఎంతో సంస్కార వంతులుగా, ఆధ్యాత్మికమైన వాతావరణంలో విద్యావంతులుగా, ప్రయోజకులుగా పెంచి పెద్దచేశారు. తల్లి పెంపకమే తన బిడ్డలకు గొప్ప ఆశీర్వాదంగా పరిణమించింది. కుటుంబంలో కష్టాలు వాటిల్లినప్పుడు కలత చెందకుండా దేవుడిచ్చిన ధైర్యంతో కుటుంబ పురోగతికి సహాయకురాలై నిలిచింది. అలా 1949 సం॥వరకు ఉమ్మడి కుటుంబంగా తమ స్వంత వ్యాపారాలు, కాంట్రాక్టు పనులు చేసుకుంటూ సాగిపోయారు.

## కాంట్రాక్టర్‌గా చిన్నకొండారెడ్డి గారు

వీరి తండ్రి వెంకటరెడ్డిగారు అప్పటికే గొప్ప పేరు కల్గిన కాంట్రాక్టరుగా ఆయా ప్రాంతాలలో నిర్మాణపనులు జరిగించేవారు. తండ్రిగారితో కలిసి పనిలో మెళుకువలు, మంచి నైపుణ్యాన్ని చిన్న కొండారెడ్డి గారు సంపాదించారు. కాంట్రాక్ట్ పనులలో ఎంతో సమర్థవంతంగా నాణ్యతలో రాజీలేకుండా జరిగించారు. క్లాస్ 1 కాంట్రాక్టర్‌గా ప్రభుత్వ గుర్తింపును పొందారు.

తన కాంట్రాక్ట్ పనులన్నీ పర్యవేక్షించే అధికారులు చూడకపోయినప్పటికీ, దేవుని భయం కలిగి దేవుడు చూస్తున్నాడనే భావంతో ఎంతో నిజాయితీగా తన కివ్వబడిన కాంట్రాక్టు బాధ్యతలను స్పెసిఫికేషన్స్ ప్రకారం పూర్తి చేసేవారు. ధన లాభం కంటే గౌరవాభిమానాల కొరకు పనిచేస్తున్నాను అన్ని చెప్పేవారు.

తనకు ఎంతో పేరు ప్రఖ్యాతులు తెచ్చిన కాంట్రాక్టు రంగంలోనే ఊహించని సంక్షోభం ఎదుర్కోనవలసి వచ్చింది. ఆ కారణాన ఆర్థిక స్థితిగతులు అస్తవ్యస్తంగా మారిపోయాయి.

చిన్న కొండారెడ్డిగారి జీవితంలో అత్యంత సంక్షోభాత్మక సమస్య ఆయనను మానసికంగా కృంగుదలకు లోనయ్యేటట్లు చేసింది. "కొండారెడ్డి ఒప్పుకున్న పని చేయలేకపోయాడు అనే అపఖ్యాతి నాకు రాకూడదు" అని ఆర్థికంగా కృంగిపోయినా, ఒప్పుకున్న పని కొనసాగించాడు. అందుకోసం అక్కడక్కడ కొంతమంది దగ్గర అప్పులు చేయాల్సివచ్చింది. ఫలితంగా చిన్న కొండారెడ్డి గారు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడ్డారు.

ఈలాంటి క్లిష్ట పరిస్థితుల్లో వారి కుమారులు ఈ సంక్షోభాన్ని ఒక సవాలుగా తీసుకొని ఎంతో కష్టపడి దేవుని కృపను బట్టి, తన పట్టుదల, శ్రమతో ఈ సమస్యల నుండి, ఆర్థిక సంక్షోభం నుండి నెమ్మది నెమ్మదిగా కుటుంబాన్ని గట్టెక్కించారు.

## దేవునిపై వ్యక్తిగత విశ్వాసం

చిన్నకొండారెడ్డిగారు హైందవ కుటుంబంలో జన్మించినా, చిన్న తనమునుండి తండ్రిగారైన వెంకటరెడ్డిగారు నిష్టగల హైందవమత జీవితంలో నుండి యేసుక్రీస్తును తన స్వంత రక్షకునిగా ఎంతో పరిశోధనాత్మకంగా తెలుసుకొని అంగీకరించిన విధానం చిన్నకొండారెడ్డిగారి జీవితంపై బలమైన ప్రభావాన్ని చూపింది. వీరి వివాహ అనంతరం భార్య రాజమ్మ(అచ్చెమ్మ గారు) హైందవ కుటుంబం నుండి వచ్చినప్పటికీ క్రీస్తునందు విశ్వాసం గల మంచి గృహజీవితానికి దోహదపడింది.

కాంట్రాక్టరుగా వీరు ఎంత పనిభారం కలిగివున్నా బైబిలు చదవడం, ప్రార్థించడం, ఆదివారం క్రమం తప్పకుండా కుటుంబమంతా కలిసి సి.యస్.ఐ. చర్చి పులివెందులకు ఆరాధనకు వెళ్ళేవారు.

## దేవుని ఆలయం నిర్మాణం

పులివెందులలో మొట్టమొదటి క్రైస్తవ దేవాలయ నిర్మాణం ప్రారంభమైనప్పటికీ కొన్ని ఆర్థిక కొరతలు కారణంగా అసంపూర్ణంగా ఉన్నప్పుడు అప్పటి సంఘగురువు రెవ.యాడికి సత్యాజోసఫ్‌గారు దేవాలయ నిర్మాణం పూర్తిచేయడానికి అవసరమయ్యే ఆర్థిక సహాయాన్ని లండన్ మిషన్ సొసైటి నుండి తెప్పించి, మంచి పేరు కలిగిన కాంట్రాక్టరుగా ఉన్న వై.యస్.చిన్న కొండారెడ్డి గారికి ఆ రోజుల్లో 2,000 రూ॥లు ఇచ్చి ఆలయ నిర్మాణపు పనులు పూర్తిచేయాలని ఓ బాధ్యత అప్పగించారు.


సి.యస్.ఐ.టౌన్ చర్చ్, పులివెందుల

చిన్నకొండారెడ్డి గారు ఆ బాధ్యతను ఎంతో సంతోషంతో స్వీకరించి ఆలయ కప్పునకు అవసరమైన కలపదూలముల కోసం బలార్షా ప్రాంతానికి వారే స్వయంగా వెళ్ళి మేలైన, నాణ్యతలో ఉన్న కలప దూలములను అంత దూరము నుండి తీసుకొచ్చి త్వరిత గతిన ఆ ఆలయ నిర్మాణమును పూర్తిచేసి తనకిచ్చిన 2,000 రూ॥లలో కేవలం 1500 రూ॥లకే పనంతా పూర్తిచేసి మిగిలిన 500 రూ॥లు రెవ.యాడికి సత్య జోసఫ్ అయ్యగారికి నమ్మకంగా అప్ప చెప్పడం జరిగింది. అయనకు అప్పగించిన సంఘ బాధ్యతలను ఎంతో అంకిత భావంతో, దేవుని పట్ల వారికున్న ఆరాధన భావంతో, నమ్మకంగా వ్యవహరించిన ఒక మంచి క్రైస్తవ విశ్వాసి.


సి.యస్.ఐ.టౌన్ చర్చ్, పులివెందుల

## వాక్య పఠన

పరిశుద్ధ గ్రంథ పఠన వీరికెంతో ఇష్టం. వాక్యాన్ని బాగా చదివి, అర్థం చేసుకున్న తరువాత సంఘ ఆరాధనలో సైతం ఎంతో చక్కగా బోధించేవారు. నెమ్మదిగా ప్రతి ఆదివారం వీరు కొంత సేపు సంఘంలో వాక్య పరిచర్య చేసేవారు. **వయస్సులో పెద్దవారైనా, దేవుని మందిరంలో ఎంతో తగ్గించుకుని సంఘములో అందరితోపాటు క్రింద కూర్చొని సంఘ ఆరాధనలో పాల్గొనేవారు.**

కాంట్రాక్టు పనులు, వ్యాపారాలు, వ్యవసాయం, ఫ్యాక్టరీ తన కుమారులు చూచుకునే స్థాయికి వచ్చినపుడు వీరు పూర్తిగా దేవుని సేవకే తన జీవితాన్ని అంకితం చేసుకుని దైవచింతనలో ఎక్కువ సమయం గడిపేవారు. సువార్త ఎడల ఎంతో

ఆసక్తి, అపేక్ష కలిగిన వారుగా ఎన్నో గ్రామాలు తిరిగి అనేక ప్రాంతాలలో బహిరంగముగా తన జీవిత సాక్ష్యాన్ని నిర్మొహమాటంగా తెలియజేస్తూ క్రీస్తు సువార్తను ప్రకటించారు. వీరు ప్రతి ఆదివారం ఎదో ఒక గ్రామానికి వెళ్ళి సువార్త ప్రకటించేవారు. ఈ నేపథ్యంలో వీరు మడూరు, బలపనూరు, ఎద్దులయేనె, బెస్తవారి పల్లె గ్రామాలు ఎక్కువ వెళ్ళేవారు. పులివెందుల పట్టణ ప్రధాన కూడలిలో నిలబడి తాను ఏ విధంగా సత్యదేవుడైన యేసుక్రీస్తును తెలుసుకున్నారనే విషయం, తన జీవితంలో ఆయా పరిస్థితులలో, కష్టాలలో ప్రభువు ఏ విధంగా సహాయం చేసారో **ఓ సాక్ష్యరూపములో బహిరంగంగా అందరి ఎదుట నిర్భయంగా ప్రకటించిన వ్యక్తి.**

దైవజనులకు, దైవపరిచర్యకు ఆర్థిక సహాయం చేయడంలో ఎంతో శ్రద్ధ కనపరిచేవారు.

## రాజకీయ జీవితం – సమాజసేవ

మొదటినుండి పులివెందుల ప్రాంతంలో వై.యస్. కుటుంబాలకు గొప్ప రాజకీయ చరిత్ర వుంది. వీరికున్న రాజకీయ అనుభవం, సామాజిక స్పృహ, నాయకత్వపు లక్షణాలు, వీరి సహజ విలక్షణం. ప్రజలకు అత్యంత చేరువై ప్రజలందరితో మమేకమై ఉండేవారు, ప్రజాసేవయే పరమావధిగా భావిస్తూ, మంచి రాజకీయ చరిత్ర కల్గిన కుటుంబము నుండి వచ్చిన వై.యస్.చిన్న కొండారెడ్డిగారు 1966 సం॥ పులివెందుల పంచాయితీ ఎన్నికలకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పంచాయితీ ప్రెసిడెంట్‌గా 1966–1971 సం॥రముల వరకు తన పదవీకాలన్నీ ఎంతో సమర్థవంతంగా నిర్వహించారు.

అక్కరలో ఉన్నవారికి శక్తివంచన లేకుండా సాయపడేవారు. వారు చేసే ఏ సహాయమైనా వేరొకరికి తెలియకుండా గోప్యంగా చేసేవారు. ఎన్నో కుటుంబాలను నిలబెట్టారు. ఎందరో జీవితాలకు ఓ దారి చూపిన ధర్మశీలి. ఎంతో మందికి చదువులు చెప్పించారు. వివాహాలు చేసారు. వీరి సహాయం పొందినవారు ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగారు. ఈనాటికి చిన్న కొండారెడ్డి గారు చేసిన సహాయాలను ఎంతో కృతజ్ఞతాభావంతో జ్ఞాపకం చేసుకుంటున్నవారు ఎందరో ఉన్నారంటే అతిశయోక్తికాదు.

## వృద్ధాప్యం - చివరి రోజులు

వయసు పైబడే కొద్ది వ్యాపార, కుటుంబ బాధ్యతలు నెమ్మదిగా తన కొడుకులకే అప్పచెప్పి, 1979 సం॥లో కుమార్తెలకు, కుమారులకు భాగపరిష్కారాలు చేసారు. 1980 సం॥నుండి తన చిన్న కుమారుడైన జోసఫ్ రెడ్డి గారి ఇంటిలోనే ఉంటూ వచ్చారు. వ్యవసాయంలో చిన్న కొడుకుకు తోడుగా ఉండాలని అక్కడే తన జీవిత చివరి కాలమంతా గడిపారు.

టెలిఫోను ద్వారా బిడ్డల క్షేమ సమాచారాలు, యోగక్షేమాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండేవారు. తనకు శక్తి ఉన్నంత వరకూ క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం మందిరానికి వెళ్తూండేవారు.

చివరికి 1993 నవంబర్ 14 వ తేదీన తన తుదిశ్వాస విడిచి నిత్య విశ్రాంతిలోకి ప్రభువు నందు నిద్రించారు. ఒక మహోన్నత విలువలతో నిండిన వీరి జీవితం క్రమశిక్షణతో కూడిన వీరి అనుభవాలు అనేకమందికి ఆదర్శం, అసమానం, దేవునికి స్తోత్రం!!!

రెవ. పి.ఐజక్ వరప్రసాద్

శ్రమభారంతో కృంగిన మనసా
సిలువక్రింద చితికిన మనసా, తెలుసుకో
నీ అపార నష్టమే నీ అంతులేనిలాభం,
త్యాగమే నీ బ్రతుకున తరగని నిధి
ఎకరాలనిండా పూసిన పూలన్నీ కలిపితే
ఒకటి రెండు చుక్కల పరిమళమవుతుంది.

# తండ్రిని గూర్చి...

**వై.యస్. ప్రకాశ్ రెడ్డి**

పులివెందుల



**నా** పేరు ప్రకాశ్ రెడ్డి. మా కుటుంబములో నేను ఆరవ సంతానం. ఇప్పుడున్న వారిలో నాల్గవ వాణ్ణి. కుమారులలో రెండవ సంతానం. మా అన్న ఆనంద్ రెడ్డిగారికి నాకు మధ్య ఇంకొక అన్న ఉండేవారు. నాకు ఊహ తెలియక ముందే వారు మరణించారని తెలుసుకున్నాను. మా నాన్న గారు మా పుట్టిన రోజుల వివరములలో రాసినట్లుగా పెద్ద కుమారుడు ఆనందరెడ్డి. రెండవకుమారుడు ప్రకాశ్‌రెడ్డి, మూడవ కుమారుడు జోసఫ్ రెడ్డి. రెండవ కుమారుడు ప్రకాశ్‌రెడ్డి మరణానంతరం నా పేరును ప్రకాశ్ రెడ్డిగానే ఉంచారని రికార్డులు వల్ల తెలుసుకున్నాను.

పేరుకు నేను రెండవకుమారుణ్ణి అయినప్పటికీ, అన్నయ్య ఆనంద్‌రెడ్డి వివాహం అయిన తర్వాత హైదరాబాద్‌లో ఉండటం వలన, నేను పెద్దవాడిగా అన్ని విషయాలు ఇంటి దగ్గర చూస్తూ ఉన్నాను. నాకంటే వయసులో పెద్దవారు ఉన్నా పెద్దరికం నేను అలవర్చుకున్నాను. అది కేవలం మా తండ్రి గారి ఆశీస్సులు మరియు దేవుని కృపగానే భావిస్తాను. నాకు అందరి దగ్గర ఎక్కువ చనువు ఉండేది. ఎవరికి ఏ అవసరం వచ్చినా నా దగ్గరకు వచ్చేవారు. అలా నన్నెంతో గౌరవిస్తూ ఉండేవారు. అన్నదమ్ములలో ఎవరికి ఏ కష్టం వచ్చినా అందరం ఒకే మాటమీద ఉండే వాళ్ళం. అన్న ఎప్పుడు వచ్చినా అందరిని వ్యక్తిగతంగా వచ్చి పలకరించేవారు. మేము హైదరాబాద్ వెళ్ళినా అలాగే వెళ్ళే వాళ్లము.

1973 సం॥ అక్టోబర్ నెలలో రేణిగుంటనుండి బాలపల్లె రైల్వే కాంట్రాక్టుకు మూడు – టెండర్లకు ఆహ్వానం వచ్చింది. అందులో మొదటిది, మూడవది మాకు వచ్చాయి. "వైయస్‌సి కొండారెడ్డి & కంపెనీ" పేరు మీద టెండర్లు వచ్చాయి. రెండవది అనంతపురం కాంట్రాక్టరు హంపిరెడ్డిగారు ప్రారంభించారు. అనుకోకుండా

1974సం॥ ఏప్రిల్ నెలలో డీజిల్, పెట్రోల్, లారీ విడిభాగాలు రేట్లు విపరీతంగా పెరగడం వలన, కొన్ని లారీలు సరిగా పనిచేయనందున, కూలీల రేట్లు పెరగడం వలన పనిలో నష్టం రావడం మొదలైంది. 1974 సం॥ ఆఖరుకు మొదటి దశ పని పూర్తి చేయగలిగాము. అప్పటికీ పెట్టుబడులు పోయి పనిలో విపరీతంగా నష్టం రావడం వలన మూడవ రీచీ పనులు నిలిపి వేయాల్సిన పరిస్థితి కనబడింది. పని విడిచి పెట్టినట్లయితే 20,000 రూ/- డిపాజిట్టు మాత్రమే పోతుంది, లేని యెడల రోజూ 2 లేక 3 వేలు అదనంగా నష్టపోవలసి వస్తుందని చెప్పినారు. పనులు నిలిపివేస్తే 20,000 రూ/- డిపాజిట్ ఇవ్వరు.

ఆ పని కొనసాగిస్తే రోజుకు 2 వేలు నుండి 3 వేల రూపాయల వరకు నష్టంతో పని చేయాల్సివస్తుందని నాన్నగార్కి తెలియజేసి పని ఆపేద్దాం అని అడిగాము. అప్పుడు ఆయన మనం సంపాదించినదంతా కాంట్రాక్టులోనే గనుక అంతా పోయినా పర్వాలేదు, కొండారెడ్డి పని వదలిపెట్టి పారిపోయాడనే చెడ్డపేరు మనకు రాకుండా చూడండని మాకు చెప్పారు. అప్పుడు వారి మాట ప్రకారం పనులు ప్రారంభించాము. ఆ సమయంలో మా చిన్నాన్నగారు కోడూరులో ముగ్గురాయి పనులు చేస్తుండేవారు. అప్పుడప్పుడు బట్వాడాలకు డబ్బు అడిగినప్పుడల్లా సహాయం చేస్తుండేవారు. బిల్లు వచ్చిన వెంటనే తిరిగి డబ్బు చెల్లించేవాళ్ళం.

ఇలా జరుగుతున్న సందర్భంలో రెండవ కాంట్రాక్టరు అప్పులు ఎక్కువ చేసి పనిలో నష్టం రావడం వలన ఆత్మహత్య చేసుకున్నారు. తర్వాత ఆ పనిని నెల్లూరు వాళ్ళు చేపట్టారు. 1976 సం॥ దివిసీమ వర్షాలు కారణంగా తుఫాను సమయంలో పనిలో అపారమైన నష్టం వాటిల్లింది. 1977 సం॥లో పోయిన నష్టం పూడ్చమని నాన్న గారు ఇంజనీర్లను అడిగారు, గాని వారు అందుకు సమ్మతించలేదు. కనీసం చేసిన పనికి బిల్లులు ఇవ్వమని అడిగినా పని పూర్తయ్యాకే చేస్తామని చెప్పడం వలన ఇన్స్పెక్షన్ మధ్యలో ఆఫీసర్స్‌తో విభేదించి వారితో ఓ ప్రాముఖ్యమైన మాట చెప్పారు- పనులు నిలిపివేస్తున్నామని చెప్పి సామానులతో మమ్ములను ఇంటికి రమ్మని చెప్పి ఆయన వెళ్ళిపోయారు. అప్పుడు నాన్నగారు వారితో అన్నమాట "People came to know about the greatness of Jesus only after His

Crucifiction" ఇంత చేసినా మీరు నన్ను అర్థం చేసికోలేదని అన్నారు. అప్పుడు అక్కడున్న ఆఫీసర్లు అందరూ నా దగ్గరకు వచ్చి మీ నాన్నగారికి నచ్చ చెప్పి పనిని పూర్తిచేస్తే రెండు నెలల్లోగా మీ పేమెంట్ మొత్తం ఇప్పించే ఏర్పాటు చేస్తాము. ప్రస్తుతానికి కొంత పేమెంట్ ఇస్తామని నన్ను నాన్నగారి దగ్గరకు పంపారు.

నేను నాన్నగారిని ఒప్పించి బెంగుళూరు ఆఫీసుకు తీసికెళ్ళి సి.ఇ.గారితో రాజీ చేయించి పని పూర్తిచేసేటట్లు మాట్లాడాము. 1978 సం॥లో పనిని పూర్తిచేసి ఫైనల్ బిల్లు రాయించి ఇంటికి వచ్చేసాను. వచ్చాక రైల్వేమీద ఆర్‌బిట్రేషన్‌పోయి దాదాపు 6,00,000/- రూపాయలు ఆ రోజుల్లో రాబట్టగలిగాము. ఆ క్లిష్ట పరిస్థితులలో ఉన్న ఆస్తులు అమ్మవలసి వచ్చింది.

## ఆస్థిపరంగా విడిపోవడం

అస్థిపరంగా మా అన్నదమ్ములకు ఎప్పుడూ విభేదాలు లేవు. దయచేసి గమనించండి - మా అన్నదమ్ముల మధ్య ఎలాంటి విభేదాలు లేవు. కానీ 1979 సం॥లో ఆస్తిపరంగా విడిపోయినాము. అలా జరగడం నాకు ఏ మాత్రం ఇష్టం లేకపోయినా అందరితో పాటు సర్దుకుపోయాను. విడిపోయినా నాన్నగారిని నా దగ్గర ఉండమని కోరాను. తమ్ముడు చిన్నవాడు, పొలాలు ఒక్కడే చూడలేడని, వేరే పనులు తను చేయలేడని నాన్నగారు తమ్ముని దగ్గరనే ఉంటానని అన్నారు. ఆ సమయంలో తన జరుగుబాటుకు ఏర్పాటు చేసితిమి. అందులోనుండి కొంత వాపసుచేస్తూ, ఆయన- తండ్రిగా నాకు ఒక బాధ్యతను గుర్తుచేశారు. మీరు దండిగా సంపాదించినప్పుడు నేను ఖర్చు చేయగలను, నా కొడుకులు ఇబ్బందిలో ఉన్నప్పుడు నేను బ్యాంకులో డబ్బు దాచుకోవటం నాకు ఇష్టం లేదని అన్నారు."

ఆ మాట విని నేను కన్నీళ్ళ పర్యంతం అయ్యాను. ఆ రోజునుండి ప్యాక్టరీ కట్టాలనే నిర్ణయానికి వచ్చి రేయింబగళ్ళు కష్టించాల్సి వచ్చింది. పిల్లలు ఎదిగారు, చదువులో కొనసాగుతుండగా స్వంతగా కాంట్రాక్టుపనులు, రైల్వే కేసులు అన్ని చూసుకోడానికి సమయం సరిపోయేదికాదు. బైబిలు చదవడం క్రమంగా తగ్గింది. పాటలుమాత్రం నిద్రవచ్చేవరకు పాడుకునేవాణ్ణి. నా భార్యమాత్రం నిత్యం ప్రార్థనలో గడుపుతూ దేవునిపట్ల నమ్మకంగా కొనసాగేవారు.

కొన్ని సందర్భాలలో విసుకు కలిగి నా ముఖ్యమైన స్నేహితులతో నా భక్తి జీవితం గురించి ప్రస్తావించినప్పుడు వారు ఆ సందర్భంలో నాతో చెప్పిన మాటలు నా కళ్ళు తెరిపించాయి. “ఆమె ప్రార్థనలవల్లె నీ ప్రయాణాలు, వ్యాపారాలు సంక్రమంగా జరుగుతున్నాయి. రాత్రిళ్ళు ప్రయాణంలో ఎన్నో ప్రమాదాలు జరగవచ్చు, అయినా నీకు ఏనాడూ ప్రమాదం జరుగలేదు, నీ బండికూడా ఎప్పుడూ చెడిపోలేదు అంటే ఆమె ప్రార్థనా శక్తివలనే అని నీవనుకోవచ్చు గదా” అని నాతో అన్నారు.

ఫ్యాక్టరీ ఫౌండేషన్ వేసే రోజు నాన్నగారు నాతో ఏమన్నారంటే – “నీవేమో మైన్స్, ఆఫీస్ అని బైట పనుల్లో తిరుగుతావు. పిల్లలేమో కాలేజీకి వెళుతుంటారు. ఫ్యాక్టరీలో ఎవరుంటారు? అని అడిగారు.

అప్పుడు నాన్నగారితో ఓ మాట చెప్పాను– మా నాన్న గారిని గూర్చి అందరూ ఒకప్పుడు – కొండారెడ్డి మిషనులో ఉన్నాడని చెప్పుకునేవారు. మరలా అలాంటి మాట నేను వినాలనే ఉద్దేశ్యంతో తప్ప, ఫ్యాక్టరీలో వ్యాపారం చెయ్యాలని కాదు– అని అన్నప్పుడు, “ఇంత మొండితనం మంచిది కాదని అన్నారు.” ఇది ఇలా ఉండగా, ఫ్యాక్టరీలో లాభాలు రాలేదు. పెట్టుబడిలో రూ 20,000/– లు వాడుకున్నానని నాన్న గారు నాతో చెప్పినప్పుడు లాభం కోసం, వ్యాపారం కోసం కాదని ముందే చెప్పాను గదా అని అన్నాను. అప్పుడాయన చెప్పాల్సిన బాధ్యత నాకుంది అన్నారు.

గంగిరెడ్డి బావగారి హాస్పటల్ కన్స్ట్రక్షన్ సమయంలో కూడా చాలాసార్లు నా అభిప్రాయం కోసం వచ్చి అడిగారు. ఆయన నాకు ఇచ్చిన గౌరవం ఏ తండ్రీ తన బిడ్డలకు ఇచ్చి ఉండరని నా అభిప్రాయం.

## కుటుంబంలో సాన్నిహిత్యం

కుటుంబమంతటిలో మా నాన్నగార్కి నాకు ఉన్న సాన్నిహిత్యం మిగతా ఎవ్వరితో లేదని నా అభిప్రాయము. వ్యాపార విషయాలలో ఓ తండ్రిగానే కాకుండా ఎంతో ఆప్యాయత కనబరిచే వారు. ఇద్దరం ఎన్నోసార్లు కఠినంగా మాట్లాడుకున్న సందర్భాలు ఉన్నాయి. ఇద్దరం కలిసి ఏడ్చుకున్న సందర్భాలు ఉన్నాయి. అయినప్పటికి

మరుసటి నిమిషంలోనే ఒకరి మనస్సు ఒకరం విప్పి మాట్లాడుకోవడం అన్నింటికంటే ప్రాముఖ్యత సంతరించుకుంది.

కొన్ని సందర్భాలలో నన్ను చాలా మొండివాడనని అనేవారు. కొన్నిసార్లు నా దగ్గర వుంటే నెమ్మదిగా ఉందని అనేవారు. అలాంటి సందర్భాలలో నా అనుభూతి వర్ణించనలవికాని విధంగా ఉండేది.

**ఏ తండ్రి అయినా తన కుమారునితో నీ దగ్గర నాకు మనశ్శాంతి ఉంది అని అంటారో అప్పుడే ఆ కుమారుని జన్మ సార్థకమవుతుంది. అలాంటప్పుడు ప్రాణం పోయినా బాధలేదనిపిస్తుంది. ఆ రోజున అన్ని సాధించాననే నమ్మకం కలిగింది.**

1993 సం॥ జూలై నెల 13వ తేది సాయంత్రం 6 గం॥ల సమయంలో కుటుంబ విషయంలో అన్నదమ్ములం ఆయన దగ్గరకు వెళ్ళి కఠినంగా మాట్లాడి, మనస్సు నొప్పించి అందరం మా ఇంటికి వచ్చేసాము. అప్పుడు నిదానంగా ఆలోచిస్తే ఆ రోజు ఆయన పుట్టిన రోజని గుర్తుకు వచ్చి, అందరం ఎంతో బాధపడి ఆ క్షణమే ఫోనులో క్షమించమని అడిగి ఉదయమే మీరు చెప్పినట్లు నడచుకుంటామని మేమంతా ఆయనకు మాట ఇచ్చాము.

మేము మాట్లాడుతున్న సమయంలో మా నాన్నగారి బాధను అప్పుడు ఆ పరిస్థితిలో మేము గమనించలేకపోయాము. 14వ తేది ఉదయం ఆయన దగ్గరకు వెళ్ళి క్షమాపణ అడిగాము.

ఆ రోజు దాదాపు ఉదయం 10 గం॥ సమయంలో ఆఖరి తమ్ముడు జోసఫ్ రెడ్డి ఫోన్ చేసి నాన్నగార్కి ఊపిరితిత్తులనుండి నీరు తీసి చెక్‌చేస్తే రక్తము, చీము వచ్చిందని చాలా విచారముగా మాట్లాడి నప్పుడు నాకు ఏడ్పు ఆగలేదు. వెంటనే హాస్పటల్‌కు వెళ్ళాను. లేబ్‌లో రిపోర్టు ప్రకారం దాదాపు మధ్యాహ్నం 2 గం॥ల సమయాన, ఆయనకు క్యాన్సర్ అని రిజల్ట్ వచ్చింది.

డా॥ గంగిరెడ్డి బావగారి సలహా మేరకు హైదరాబాద్ వెళ్ళాము. 15వ తేది మెడ్విన్ హాస్పటల్‌లో చేర్పించి, అక్కడ కీమో థెరపీ చేయించి 23 రోజుల తరువాత

పులివెందులకు తీసుకొచ్చి, గంగిరెడ్డి బావ గారి హాస్పటల్‌లోనే ఉంచాము. ఆ రోజు నేను "నడిపించు నా నావ" అనే పాట పాడి, ప్రార్థనచేసి, నిద్రపట్టే వరకు ఉండి ఇంటికి వెళ్ళిపోయాము.

ఉదయాన్నే తిరిగి హాస్పటల్‌కు వెళ్ళినప్పుడు ఆయన నన్ను వదలి ఎక్కడికి వెళ్ళవద్దని అడిగాడు. అందుకు నేను - మీరు డిశ్చార్జి అయ్యేంతవరకు మీతోనే ఉంటాను, ఎక్కడికీ వెళ్ళనని చెప్పాను. ఆ కారణాన ఏదైనా క్యాంప్ ఉన్నా వెంటనే వెళ్ళి వచ్చేవాణ్ణి. ఆయన ఆశీర్వాదంవలనే నేను ఇప్పటికీ నా వ్యాపార సంబంధమైన ఆర్డర్లకోసం క్యాంపులకు వెళ్ళే అవసరం రాలేదు. **చనిపోయే ముందురోజు మా అందరిమీద చేతులుంచి "గాడ్ బ్లెస్ యు" అని ఆశీర్వదిస్తున్న సమయంలో ఊళ్లో చాలామంది ఆయన ఆశీర్వాదం కోసం రావడం చెప్పుకోవలసిన విషయం.** మా నాన్నగారు గంగిరెడ్డి బావగారి హాస్పటల్లో ఉన్న మూడు నెలలు మా మేనమామ చెన్నారెడ్డి గారు, వారి కుమారులైన జనార్థన రెడ్డి, రాజశేఖర్ రెడ్డి గార్లు నాన్న గార్కి ఎంతో ప్రేమతో పరిచర్య చేసారు.

## ఆయన మా నాన్న!

సత్ ప్రవర్తన మాకు నేర్పించావు
సనాతన మార్గాలు మాన్పించావు
సన్మార్గంలో నడిపించావు
సత్యంతో జీవించమన్నావు
సదా దైవాన్ని ధ్యానించమన్నావు
నిత్యత్వంలో జీవించమన్నావు
మా కొరకు **"సత్యసాక్షి"**గా
మాలో జీవిస్తున్నావు.

అందరినీ ఆదరించమన్నావు
అర్థించే వారిని ఆదుకోమన్నావు
ఆదర్శంగా నిలవమన్నావు
ఆచరించి చూపించావు
"ఆదరణను" పొందమన్నావు

కనిపించే వన్ని కల్లలన్నావు
కనిపించని దానిని వెదకమన్నావు
కన్నీటితో ప్రార్థించమన్నావు
కల్వరి మన్ననలను పొందమన్నావు
దైవాన్ని ధ్యానించమన్నావు
దేహి అని అడగమన్నావు
దాసత్వం (సేవ) చేయమన్నావు
ధన్యతగా జీవించమన్నావు

కుమారుడు
- వై.యస్.ప్రకాశ్ రెడ్డి

నాన్న గారు ఎవ్వరితో మాటపడే మనిషికాదు. ఒకవేళ ఎవరైనా ఏమైనా అన్నా కూడా ఎదురు మాట్లాడకుండా ఇంటికి వచ్చి బాధపడేవారు. కష్టాలు ఎన్నున్నా నిత్యం ప్రార్థనలో సమయాన్ని గడిపేవారు. హాస్పటల్లో ఉన్నంత కాలం నిత్యం సువార్త వినడం, ప్రార్థనలు చేయడమే వారి జీవిత విధానం. ఎవ్వరి గురించి అనవసరంగా మాట్లాడేవారు కాదు. చివరి రోజుల్లో నా ప్రాణం ఆదివారం పోతే బాగుండును అని ఆశపడేవారు. సాయంత్రం 5:30 గంllల ప్రాంతంలో ప్రభుదాస్ చిన్నాన్నను బాగా కలవరించారు. నాన్న గారు కోరుకున్నట్లుగానే 1993 సంll నవంబరు 14 ఆదివారం తుది శ్వాస వదిలి నిత్య విశ్రాంతిలో ప్రవేశించారు.

నా మట్టుకైతే ఆయన నడిపింపును బట్టే ప్రభువును నమ్ముకొని ఏ పనిలోనైనా ప్రార్థన ద్వారా సఫలతను పొందుకుంటున్నాను. జీవితంలో ప్రభువు నాకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసారు. ఈ జీవితంలో సాధించవలసింది ఏమీ లేదు. ఈ నా స్థితికి యేసయ్య కృప, నాన్న ఆశీర్వాదం, నా భార్య పద్మావతి నిత్య ప్రార్థనలేనని నిరాటంకంగా చెప్పగలను. చర్చికి వెళ్ళినప్పుడల్లా చిన్నాన పురుషోత్తమరెడ్డిగారు సమక్షంలో ఉంటే నాకు, తండ్రి ప్రక్కనే ఉన్నాడనే భావన ఇప్పటికీ వస్తుంది. నాన్న గారు లేని లోటు ఎప్పటికీ వెలితిగానే ఉంటుంది.

## ఆధ్యాత్మిక క్రమశిక్షణ :-

నాన్నగారు నేర్పిన ఆధ్యాత్మికతతో కూడిన క్రమశిక్షణ అన్నదమ్ములందరిలో, అక్కచెల్లెళ్ళందరిలో ఇప్పటికీ సంపూర్ణంగా ఉంది. అందువల్లనే ప్రభువు మమ్మల్ని సంఘంలో, సమాజంలో గౌరవంగా జీవించడానికి కావలసిన వనరులు సమకూర్చియున్నారు.

ఈ ఆధ్యాత్మిక మార్గంలో నిత్యం నడవడానికి ఈ వాక్యభాగాలు ఎక్కువగా స్మరణకు వస్తుంటాయి.

1. దేని కాలమందు అది చక్కగా జరుగునట్లు సమస్తమును ఆయన నియమించి యున్నాడు. ప్రసంగి 3:11

2. కష్టార్జితము వలన సుఖమనుభవించుట దేవుడిచ్చిన వరమే, అందులో మన గొప్పతన మేమి లేదు. ప్రసంగి 3:13

3. చేయుటకు నీ చేతికి వచ్చిన ఏ పనినైననూ నీ శక్తి లోపము లేకుండా చేయుము. ప్రసంగి 9:10

4. విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టులై యుండుట అసాధ్యము. హెబ్రీ 11:6

5. తన యందు భయభక్తులు గలవారి యందు, తన కృప కొరకు కనిపెట్టు వారి యందు యెహోవా ఆనందించువాడైయున్నాడు. కీర్తన 147:11

6. నీతిమంతుని పెదవులు అనేకులకు ఉపదేశించును. సామెత 10:21

7. నీ తండ్రి ఆజ్ఞను గైకొనుము, నీ తల్లి ఉపదేశమును త్రోసి వేయకుము. సామెత 6:20

8. అన్యాయము చేత కలిగిన గొప్ప వచ్చుబడి కంటె, నీతితో కూడిన కొంచెమే శ్రేష్టము. సామెత 16:8

9. పరాక్రమశాలి కంటే దీర్ఘశాంతము కలవాడు శ్రేష్టుడు; పట్టణము పట్టుకొను వాని కంటె మనస్సును స్వాధీనపరచుకొనువాడు శ్రేష్టుడు. సామెత 16:32

10. నీతిమంతుని జ్ఞాపకము చేసుకొనుట ఆశీర్వాదకరము. సామెత 10:7

11. నీతిమంతుడు బాధనుండి తప్పింపబడును. సామెత 11:8

12. సత్ ప్రవర్తన గలవారై నమ్మకమైన సృష్టికర్తకు తమ ఆత్మలను అప్పగించుకొన వలయును. 1పేతురు 4:19

13. తాము భూమి మీద పరదేశులమును యాత్రికులమునై యున్నామని ఒప్పుకొని విశ్వాసము గలవారై మృతినొందిరి. హెబ్రీ 11:13

14. నీతి మార్గములో జీవము కలదు, దాని త్రోవలో మరణము లేదు. సామెత 12:28

15. ఆయన ఆత్మని దయచేసిన దేవుని యొద్దకు చేరును. ప్రసంగి 12:7

16. ఆయన ఏర్పరచిన స్థలములో నివాసము చేయుటకు వెళ్లినారని నమ్ముచున్నాము. యోహాను 14:1-4

# త్యాగానికి ప్రతిరూపమైన తల్లి ప్రేమ

దేవుని సృష్టి కార్యంలో స్త్రీకి ఎంతో ప్రాధాన్యత వుంది. పురుషుని ద్వారా స్త్రీ అని రాయబడినప్పటికి, సృష్టికార్యంలో స్త్రీకి ఉన్న ప్రాధాన్యత పురుషునికి తక్కువే! ఓ కుటుంబంలో తండ్రి ఇంటి యజమానిగా గుర్తింపబడినా – బిడ్డల పుట్టుకలో, పోషణలో పురుషాధిక్యత ఉన్నా – తండ్రి శ్రమ కంటే తల్లి త్యాగం ఎంతో గొప్పది. తన బిడ్డల ఎదుగుదలకు తన జీవితాన్ని ధారపోస్తుంది.

తండ్రి నిర్మాతగా కుటుంబాన్ని నిర్మించినా, తల్లి సూత్రధారియై ఆ కుటుంబాన్ని నడపిస్తుంది. తల్లి తన బిడ్డలకోసం మూడు దుర్భరమైన కష్టాలను భరిస్తుంది. మొదటిది తొమ్మిది నెలలు తన బిడ్డను మోస్తుంది. రెండవది ప్రసవ సమయంలో ఆమె పడే బాధ వర్ణనాతీతం. మూడవది పుట్టిన బిడ్డకు తన పాలను, శక్తిని ఇచ్చి పోషిస్తుంది. తండ్రి తన సంపాదనతో ఎక్కువ వసతులు సమకూర్చినా, తల్లి చాకచక్యంతో ఆ వసతులను సరియైన విధానంలో ఉపయోగించుకునేలా ఓర్పుతో, నేర్పుతో వారిని ముందుకు నడిపిస్తుంది. తన కుటుంబం కోసం తన ఆరోగ్యాన్ని సహితం లెక్కచేయకుండా శ్రమిస్తుంది. అందుకే తల్లిని తండ్రిని దూషించకూడదని పెద్దలంటారు. మనిషి చేసే పాపాలలో తల్లిని దూషించడం ఘోరమైన అత్యంత పాపకార్యంగా పరిగణించ బడుతుంది.

**మన సమాజంలో స్త్రీ చిన్నతనంలో తండ్రి మీద, వివాహమైన తరువాత భర్తమీద, ముదిమి వయసులో బిడ్డల మీద ఆధారపడుతుంది. అన్ని వయస్సులలో వీరందరి మన్ననలను పొందగలిగిన స్త్రీ ఎంతో ఘనురాలు.**

ప్రభువైన క్రీస్తు సిలువ మరణం పొందుతున్న సమయంలో కూడా తన తల్లిని గూర్చిన ఆవేదనతో, తన తల్లి బాధ్యతను శిష్యుడైన యోహానుకు అప్పగించినట్లుగా సిలువమీద పలికిన మూడవ మాటలో మనం గమనించగలం. కుటుంబంలో, సంఘంలో, సమాజములో ప్రతి స్త్రీకి స్వేచ్ఛ, గౌరవాన్ని మనం తప్పనిసరిగా ఇవ్వాలి. ఆమెను ఒంటిరిని చేసి, ప్రతి పని ఆమెకు అప్పగించి మానసికంగా ఎదగనివ్వకుండా చదువుకు దూరం చేయకూడదు. సమాజంలో స్త్రీ విలువ దిగజారిపోవడానికి కారణం – స్త్రీని పురుషునితో సమానంగా చూడకపోవడం వలననే. "Behind every Succesful Man Stands a Woman" అనే మాటను అక్షరాల నిజం చేయగలిగింది మా అమ్మగారు!

మా అబ్బగారైన (తాతగారైన) వెంకటరెడ్డి గారి మొదటి భార్య లక్ష్మమ్మ గారి, ఏకైక సంతానంగా మా నాన్న చిన్నకొండారెడ్డి గారు జన్మించారు. అనారోగ్య కారణంగా లక్ష్మమ్మగారు చనిపోయారు. ఆ తరువాత రెండవ భార్య మంగమ్మ గారికి సుగుణమ్మ, రత్నమ్మ, ప్రభుదాసురెడ్డి, రాజమ్మ, రాజారెడ్డి, మేరమ్మ, పురుషోత్తమ రెడ్డి, కమలమ్మగారు జన్మించారు. క్రమేణా వెంకటరెడ్డి గారి ఆరోగ్యం క్షీణించడం వలన కుటుంబ బాధ్యతలు మా నాన్నగారైన చిన్న కొండారెడ్డి గారు స్వీకరించాల్సి వచ్చింది.

మా అమ్మ రాజమ్మ గారు మంగమ్మ గారి పెదనాన్న కొడుకైన పెద్ద సుబ్బి గారి కుమార్తె. మా అమ్మ తన స్వగ్రామమైన రాజుపాళెం నుండి చదువు నిమిత్తం బలపనూరు గ్రామానికి వచ్చింది. అత్యంత ఉన్నత విద్యార్హతలు గల కుటుంబీకులుగా, జిల్లాలో తొలిగ్రాడ్యుయేట్లుగా పేరుపొందిన ఇంటిలో చదువురాని వారు ఎవరైనా ఉన్నారంటే అది మా అమ్మ రాజమ్మగారే! ఆమె మంచితనము వల్ల వెంకటరెడ్డిగారి రెండవ కోడలుగా చిన్న కొండారెడ్డి గారికి సతీమణి కాగలిగింది. అందరి మన్ననలు పొందగలిగింది.

13 మంది సంతానానికి జన్మనిచ్చినా, ఆడబిడ్డలను, మరుదులను తన సొంత బిడ్డలుగా ఆదరించి వారి చదువులకు, ఎదుగుదల కోసం, నిస్వార్థంగా భర్తతో సహకరించి జీవితం కొనసాగించిన ఆదర్శ మూర్తురాలు. నాన్నగారు కాంట్రాక్టు పనుల మీద ఎప్పుడూ క్యాంపుల్లో ఉండేవారు. కాని ఆ లోటు ఎన్నడూ మాకు తెలియలేదు. “చదువు – సంస్కారం” అని అంటారు కాని, సంస్కారవంతుల్ని చేయడానికి చదువుతో పనిలేకుండా మమ్మల్నందర్నీ ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్ద గలిగిందంటే అది మా అమ్మ కృషే! ఉన్నత విద్యను అభ్యసించిన విద్యావేత్తలకంటే మా అమ్మ గొప్పవ్యక్తి. అంతటి ఉన్నతమైన స్వభావం, ఆధ్యాత్మిక లక్షణాలు కలిగిన స్త్రీ మూర్తి కాబట్టి వెంకటరెడ్డిగారి రెండవ కోడలిగా న్యాయం చేకూర్చగలిగింది.

ఉదయమే 4 గం॥లకు నిద్రలేవటం, ప్రార్థన చేసుకోవడం, పాడి పశువులను చూసుకోవడం, ఇంటిల్లిపాదికి భోజన సదుపాయాలు చూడటం, ఇంటి పనులన్నీ చక్క బెట్టుకోవడం, సాయంత్రం అయ్యేసరికల్లా కూలీలకు ధాన్యాన్ని కొలిచి ఇవ్వడం,

రోజంతా పనిలో నిమగ్నమవ్వటం, రాత్రి కుటుంబ ప్రార్థనలో పాల్గొని, 9:30 గం||లకు నిద్రకు ఉపక్రమించటం ఆమె దినచర్య. సమయాన్ని సద్వినియోగం చేసుకోవటం, మన పని మనం చేసుకోవటం లాంటి ఎన్నో పాఠాలను మా అమ్మే మాకు బోధించేది. అమ్మే మా అందరికీ తొలి గురువు.

## ఆమె మా అమ్మ - ఆదర్శమూర్తి!

అహర్నిశం మా కోసం అలుపెరుగక శ్రమించావు
ఆసరా లేకున్నా అన్ని నెరవేర్చావు
అక్షర జ్ఞానం లేకున్నా - ఇంగిత జ్ఞానం నేర్పించావు
క్రమం తప్పని రీతిలో క్రమశిక్షణ నేర్పించావు
కష్టించే జీవితంలో కన్నీళ్ళుండవన్నావు
పదమూడు మంది సంతానంలో
పదవ దశాబ్దంలో కూడా మా కోసం శ్రమిస్తున్నావు
తల్లులకు తల్లిగా నేటికి మా కళ్లు తెరవజేస్తున్నావు

అనురాగం ఆమె స్వంతం
ఆదరణ ఆమె హక్కు
అంతా నా వారే నని ఆరాటపడ్డావు
అధితుల్ని అక్కున చేర్చుకున్నావు
అందరి మన్ననలు పొందుకున్నావు
అందుకున్నావు దైవాశీర్వాదాల్ని
అధికురాలిగా ఆరాధించబడుచున్నావు

కుమారుడు
- వై.యస్.ప్రకాశ్ రెడ్డి

అలుపెరగని ఆమె జీవిత పయనంలో ఏ లోటు తెలియని మా అమ్మకు తాను చదువుకోలేకపోయాననే బాధ వెంటాడుతూ ఉండేది. నేను ఎనిమిదవ తరగతి చదువుతున్న రోజుల్లో వార్తా పత్రికలోని పెద్ద పెద్ద అక్షరాలను కూడా పలుక్కొని చదవడానికి ప్రయత్నిస్తూ ఉండేది. ఆమె అభిరుచిని గమనించిన నేను సి.ఎస్.ఐ. చర్చిలో పని చేస్తున్న బైబిల్ అమ్మగారిని అడిగి పెద్ద అక్షరాల బైబిలు "క్రీస్తు కథలు"

అనే పుస్తకాలను తీసుకున్నాను. అవి సైకిల్ వెనుక క్యారియర్‌లో పెట్టుకుని మిస్సమ్మ బంగ్లానుండి తీసుకొని వస్తుండగా, అవి దారిలో ఎక్కడో పడిపోయాయి. ఆ తరువాత ఎంత వెదకినా అవి దొరకలేదు. ఈ విషయం తెలుసుకున్న అమ్మ విచారంగా – "నేను చదవడం ఆ భగవంతునికి కూడా ఇష్టం లేదేమో" అని నిరుత్సాహంగా పలికిన మాటలు నా మనసును చాలా గాయపరిచాయి.

పిల్లలంతా పెద్దవారై చదువులకోసం ఆయా ప్రాంతాలకు వెళ్ళిపోవడం, కుటుంబ భారం పెరగడం వలన ఆ కొంచెం చదువుకూడా అమ్మకు పూర్తిగా దూరమైంది. విద్యలేకున్నా సనాతన హిందూ సాంప్రదాయం నుండి వచ్చినా, అన్ని సమయాలలో నాన్నకు చేదోడు వాదోడుగా వుంటూ, నిత్యం కుటుంబ ప్రార్థనలో తన విశ్వాసాన్ని నిరూపించుకోగలిగింది. **"స్త్రీ" అనే పదానికి సంపూర్ణతను కలుగచేయుటలో ఆమె జీవితమే ఒక సజీవ సాక్ష్యం.** ఎవరైనా క్రీస్తును నమ్ముకున్నావా? – అని ప్రశ్నించినప్పుడు, చదువు రాని కారణంగా బైబిల్‌ని చదవలేదు, ప్రసంగాలు చేయలేదు అని వేదన చెందుతూ ఉండేది. బైబిల్ చదవలేనంత మాత్రాన, ప్రసంగాలు చేయలేనంత మాత్రాన క్రీస్తుని నమ్ముకోలేదనుకోవటం అజ్ఞానం. **"నిన్ను వలె నీ పొరుగు వానిని ప్రేమించు" అన్న వాక్యాన్ని తన జీవితం ద్వారా పదిమందికి అర్థమయ్యేటట్లు చేసిన నిజ విశ్వాసి – మా అమ్మ!**

ఒక కూతురుగా, భార్యగా, కోడలుగా, తల్లిగా, అత్తగా, అమ్మమ్మగా, నాయనమ్మగా, అందరి మన్ననలను పొంది "స్త్రీ" యొక్క అర్థానికి సంపూర్ణతను కలుగ చేయటంలో ఆమె జీవితమే ఓ నిలువెత్తు సాక్ష్యం.

ఇట్టి తల్లిదండ్రులకు బిడ్డలమైన మేము మళ్లీ జన్మంటూ ఉంటే వీరికే బిడ్డలుగా జన్మించాలని మనసారా కోరుకుంటాము. ఇటువంటి తల్లిదండ్రులను ప్రసాదించిన ఆ క్రీస్తు భగవంతునికి సర్వదా ఎంతో ఋణస్థులమై ఉన్నాము.

నేను దైవలేఖన గ్రంథాన్ని ప్రార్థనాపూర్వకముగా పఠిస్తున్న ప్రతిసారీ సామెతలు 31 అధ్యాయంలోని ఈ క్రింది వచన భాగములలో చెప్పబడినట్లుగా మేము మా తల్లిని గూర్చి హృదయపూర్వకముగా చెప్పుకొనుచున్నాము.

గుణవతియైన భార్య దొరుకుట అరుదు, అట్టిది ముత్యముకంటె అమూల్యమైనది.
ఆమె పెనిమిటి ఆమెయందు నమ్మికయుంచును
అతని లాభప్రాప్తికి వెలితి కలుగదు.
ఆమె తాను బ్రదుకు దినములన్నియు
అతనికి మేలు చేయును గాని కీడేమియు చేయదు.
తన చేతులార పనిచేయును.
ఆమె చీకటితోనే లేచి, తన యింటివారికి భోజనము సిద్ధపరచును
తన పనికత్తెలకు బత్తెము ఏర్పరచును.
ఆమె నడికట్టుచేత నడుము బలపరచుకొని
చేతులతో బలముగా పనిచేయును.
దీనులకు తన చెయ్యి చాపును, దరిద్రులకు తన చేతులు చాపును
ఆమె పెనిమిటి దేశపు పెద్దలతో కూడ కూర్చుండును
గవినియొద్ద పేరుగొనినవాడై యుండును.
బలమును ఘనతయు ఆమెకు వస్త్రములు
జ్ఞానము కలిగి తన నోరు తెరచును
కృపగల ఉపదేశము ఆమె బోధించును.
ఆమె తన యింటివారి నడతలను బాగుగా కనిపెట్టును
పనిచేయకుండ ఆమె భోజనము చేయదు.
ఆమె కుమారులు లేచి ఆమెను ధన్యురాలందురు
చాలామంది కుమార్తెలు పతివ్రతాధర్మము ననుసరించియున్నారు గాని
వారందరిని నీవు మించినదానవు అని ఆమె పెనిమిటి ఆమెను పొగడును.
అందము మోసకరము, సౌందర్యము వ్యర్థము
యెహోవాయందు భయభక్తులు కలిగిన స్త్రీ కొనియాడబడును.
చేసిన పనినిబట్టి అట్టిదానికి ప్రతిఫలమియ్యదగును
గవునులయొద్ద ఆమె పనులు ఆమెను కొనియాడును.



శ్రీ వై.యస్.ప్రకాష్ రెడ్డి గారి చిన్న కుమారుడు
వై.యస్.పాల్ జగన్మోహనరెడ్డి (లేటు) గారి వివాహసమయంలో
నవ దంపతులను ఆశీర్వదిస్తున్న శ్రీమతి రాజమ్మగారు



శ్రీ వై.యస్.ప్రకాష్ రెడ్డి గారి చిన్న కుమారుడు వై.యస్.పాల్ జగన్మోహనరెడ్డి (లేటు)
గారి వివాహసమయంలో చిన్న కొండారెడ్డిగారితో
దివంగత ముఖ్యమంత్రి డా॥ వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారు

# గొప్ప దాత

**వై.యస్. ప్రభుదాస్**

పెద్ద తమ్ముడు

నంద్యాల, ఆర్.యస్.



మా తండ్రి వై.యస్.వెంకటరెడ్డి గారి రెండవ కుమారుడు వై.యస్.చిన్నకొండారెడ్డి. తన యవ్వన కాలములో తన ప్రభువును స్వంత రక్షకుడుగా ఎరిగి, అందరివలె కుటుంబములో బాధ్యత కలిగి తండ్రికి పనులలో సహకార మిచ్చాడు. అయితే వయస్సులో పెద్దవాడైన తరువాత కొంత అస్వస్థతను బట్టి తన అల్లుడు, కుమార్తె వారి గృహమునందు ఉంటూ చికిత్స పొందుతున్న సమయమున నేను వారి కొరకు ప్రార్థించాను. ప్రభువు కీర్తనలపట్ల ఆసక్తి కల్గి, ఆయన సేవయందలి భారము కలిగి పులివెందులలో సువార్త కొరకై వ్యాన్ కొనబోవుచుండగా అందులో ఆయన చూపిన దాతృత్వం ఎంతో గొప్పది. ప్రభువు కార్యములపట్ల అపారమైన ఆసక్తి కలిగి ఉండేవారు. తన జీవితంలో దేవుని కార్యములకు, ప్రార్థనకు, వాక్యమునకు అధిక ప్రాధాన్యత ఇచ్చేవారు.

ఆయన కుమారులలో కొందరు ప్రభువును అంగీకరించి ప్రభువు కొరకు సాక్షులుగా ఎదుగుతున్నారు. వారి కుమారులు వై.యస్.ప్రకాశ్‌రెడ్డి తన కుటుంబముతో కూడా ప్రభువును అంగీకరించి సాక్షిగా నిలువగల్గినాడు. దానిని బట్టి మరి కొందరు తన చెల్లెండ్రు తమ్ముల్లు కూడా ప్రభువు యందు ఆసక్తి కలిగి జీవించగల్గుచున్నారు. ఇదీలాగు జరుగుచుండగా మా అన్నయగు చిన్న కొండారెడ్డిగారు ప్రభువునందు నిద్రించి మహిమలో చేర్చబడినారు. మా వదినమ్మగారు శ్రీమతి రాజమ్మ బహువృద్ధురాలై పులివెందులలో నివసించుచున్నది.

ఇట్లు

క్రీస్తునందలి సహోదరుడు

**వై.యస్. ప్రభుదాస్**

# Honest Son / Brother

**Mrs. M. Rajamma David,** *B.Sc., Ng*

మూడవ చెల్లెలు, *Pulivendula*



It is my privilege today to say a few words about my brother late Y.S.Chinna Konda Reddy who was promoted to glory on 14-11-1993. **As a joint family we all lived together and his wife as daughter-in-law of a big family tookcare of us when we were childern and she worked very hard to build the family.**

Late Y.S.C.Konda Reddy Garu was my step brother. As a small child I knew him only as my brother and not step brother. His mother died when he was still an infant and my mother nursed him and took care of him. We all grew in one house as one family. My mother and my two sister-in-law were giving birth to children. My father Y.S. Venkat Reddy had two wives. He did not have children with his first wife so he married my mother and they both lived with him. His second wife conceived a boy baby (Pedda Konda Reddy) Later the first wife gave bitrth to boy baby and named him Chinna Konda Reddy. All these happened before my birth. Till I grew up I did not know that they are of different mothers.

My first brother Pedda Konda Reddy married and left Balapanur village (native village) for business in Mysore State. Therefore **Y.S.Chinna Konda Reddy Anna was considered to be the eldest in the family by my father. He stayed at home and looked after the fields and other responsibilities of the family by my father. Every child (Venkata Reddy's) respected him as the eldest brother in the family and obeyed him. He helped my father in all his responsibilites and my father also had a great respect for him.He was considerd to**

**be the eldest son (as the eldest son left the house) in the family and all the responsibilities were put on him.** My father lived mostly in Mysore State for his contract works. My brother Chinna Konda Reddy took care of all the finances of the family and kept accounts. He studied only upto 10th Class and stopped his education for family business.

**My brother Chinna Konda Reddy was considered to be an honest contractor and therfore he never worked for money but worked hard for the name of the family. He had 11 children. He visited villages for gospel work and helped poor christians financially.** He visited all the families when he was healthy he attended all the functions. He prepared his sons to follow his foot steps. He died on 14-11-1993 at Pulivendula and I had the privilege of preparing his body for funeral along with his daugter Dr. Suguna. He was ill for sometime before his death and we visited him often and prayed with him. He could remember the names of all (near and far) the relatives and prayed for them.

We wish that all his children may accept the Lord Jesus as their personal saviour and have the privilege of their souls going to heaven.

*Mrs. M. Rajamma David*

# బాధ్యత గల అన్న

**డా॥యస్. పురుషోత్తమరెడ్డి**

మూడవ తమ్ముడు

Ex.M.L.A. - పులివెందుల



**మా** అన్న శ్రీ వై.యస్.సి. కొండారెడ్డి గారిని జ్ఞాపకం చేసుకోవడం మనకు ఆశీర్వాదం.

చిన్నకొండారెడ్డి గారు మా అన్నదమ్ములలో రెండవవాడు. వ్యవసాయమే మా కుటుంబానికి ముఖ్యవృత్తి!

మా తండ్రిగారు రహదారులు, భవనాల కాంట్రాక్టరు పనులు చేస్తుండేవారు. మా పెద్దన్న వై.యస్.పెద్దకొండారెడ్డి గారు ఉన్నత పాఠశాల విద్య ముగించి మా తండ్రిగారితో కలిసి మైసూరు రాష్ట్రానికి వెళ్ళి కాంట్రాక్ట్ పనుల్లో అక్కడే స్థిరపడి కుటుంబానికి ఏ సహాయం చేయలేకపోయారు.

మా తండ్రిగారు మైసూర్ రాష్ట్రంలో కాంట్రాక్టు పనులు చేస్తూ ఉబ్బసం వ్యాధికి గురై అక్కడ పనులు ముగించుకొని కడప, అనంతపురం జిల్లాలలో కాంట్రాక్ట్ పనులు చేస్తూ వారానికి ఒక్కరోజు మాత్రం బలపనూరు గ్రామానికి వచ్చి కుటుంబ, వ్యవసాయపు పనులు పరిశీలించేవారు.

మా అన్న చిన్న కొండారెడ్డి గారు మా అమ్మగారి బంధువైన యు.రాజుపాలెం గ్రామస్థులైన రాజమ్మ గారిని వివాహం చేసుకున్నారు. వారికి ఆరుగురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు జన్మించారు. 1948 సం॥లో కుటుంబమంతా బలపనూరు వదిలి పులివెందులకు వచ్చి స్థిరనివాసం ఏర్పరచుకున్నారు.

1950లో ఆస్తిపంపకాలు జరిగాయి. **మా అన్న చిన్న కొండారెడ్డిగారు నా చదువు కోసం భారం వహించారు. వారికి నేనెంతైనా ఋణస్తుడను.** మా అన్నయ్య చిన్నకొండారెడ్డిగారు మంచి ప్రార్థనాపరులు. కుటుంబ సభ్యులందరినీ ప్రార్థనా పరులుగా తీర్చిదిద్దారు. సువార్తసేవను, సేవకులను ఎక్కువగా ప్రోత్సహించేవారు.

పులివెందులలో నివాసముంటూ బలపనూరు వచ్చి సంఘారాధనలు క్రమంగా జరిగేలా చూస్తూ, సంఘాభివృద్ధికి సహాయం చేసేవారు. **ప్రార్థనా మందిర నిర్మాణములకు ఎక్కువగా సాయపడేవారు.**

పులివెందులలో సి.యస్.ఐ. ప్రార్థన మందిరాన్ని కట్టడానికి రెవ. జోసఫ్ గురువులు ప్రయత్నించి, ఆ తరువాత నిర్మాణం నిలిచిపోయింది. తిరిగి నిర్మాణం చేపట్టారు. అదే సమయంలో బేతేలు ప్రార్థనా మందిరానికి ఓ వ్యాను కొనడానికి ఆర్థికంగా ఎంతో సహాయం చేసారు.

## సమాజసేవ

పేదలపట్ల సానుభూతితో తనవంతు సాయపడేవారు. ఓ సందర్భములో ఓ మారుమూల గ్రామంలో జ్వరాలతో బాధపడుతున్నప్పుడు ఆ గ్రామాన్ని దర్శించి, వైద్య సహాయం అందించారు. పులివెందుల గ్రామ పంచాయితీకి ప్రెసిడెంట్‌గా ఉంటూ సిబ్బందినంతా పనిచేసేలా చర్యలు తీసుకున్నారు.

శ్రీ వై.యస్.చిన్నకొండారెడ్డిగారు అప్పుడప్పుడు కడుపు నొప్పితో బాధపడేవారు. మందులు వాడినా వృద్ధాప్యం కారణాల వలన క్యాన్సర్ జబ్బుతో బాధపడినా మంచి విశ్వాసం, నిరీక్షణ కలిగి 14-11-93న ప్రభువు పిలుపు నందుకొని నిత్య విశ్రాంతిలో ప్రవేశించారు. వీరి జీవితం ఎంతైనా ఆదర్శప్రాయం!

డా॥యస్. పురుషోత్తమరెడ్డి

# "నీతిమంతుని జ్ఞాపకము చేసికొనుట ఆశీర్వాదకరమగును"



**యస్. కమలమ్మ**

ఐదవ చెల్లెలు, పులివెందుల

"ప్రభువు నందు మృతినొందువారు ధన్యులు" అని దేవుని వాక్యము సెలవిచ్చిన రీతిగా ప్రభువు నందు నిద్రించిన మా చిన్న అన్న శ్రీ వై.యస్.చిన్నకొండారెడ్డి గారి గురించి కొన్ని మాటలు పంచుకొనే భాగ్యాన్ని ఇచ్చిన దేవునికి వందనములు తెలియజేస్తున్నాను.

మా అమ్మ నాన్నలకు 5 గురు మగపిల్లలు, 5 గురు ఆడపిల్లలము. నేను మా కుటుంబములో చివరి సంతానము. నాకు ఐదుగురు అన్నలు, నలుగురు అక్కలు. పెద్ద అన్న అయిన పెద్ద కొండారెడ్డి గారు కాంట్రాక్టు పనులలోను ఇంకా ఇతర వ్యాపకాలతో మాకు దూరంగా ఉండేవారు. అందుచేత మా రెండవ అన్న అయిన చిన్నకొండారెడ్డి గారు కుటుంబ బాధ్యతలు చేపట్టి అన్ని పనులు చూచుకునేవారు. మా అన్న అయిన చిన్న కొండారెడ్డి గారిని చిన్నన్న అని పిలిచే వాళ్ళం. చిన్నన్న అని పిలిచే వాళ్ళమే గాని కుటుంబ బాధ్యతలు అన్నీ తానే పెద్దగా ఉండి చూచుకొనేవాడు.

నేను జన్మించేలోపు మా పెద్దవదిన మరియమ్మ గారికి (పెద్దకొండారెడ్డి గారికి) ముగ్గురు పిల్లలు చిన్నవదిన రాజమ్మగారికి (చినకొండారెడ్డి గారికి) ఇద్దరు పిల్లలు ఉండినారు. మాది పెద్ద కుటుంబము, ఉమ్మడి కుటుంబము. పిల్లలమైన మా అందరికి మా అమ్మ ఒకే కంచములో అన్నము కలిపి ముద్దలు చేసి వరుసగా మా చేతికి అందిస్తే ఆత్రంగా పోటీపడి ఆరగించేవాళ్ళము. ఆ విషయాన్ని నేను తలచు కుంటున్నప్పుడు కీర్తనల గ్రంథములో 128:3-4 వచనములో దావీదు భక్తుడు సెలవిచ్చినట్లు – "నీ భోజనపు బల్లచుట్టూ నీ పిల్లలు ఒలీవ మొక్కలవలె నుందురు. యెహోవా యందు భయభక్తులు గలవాడు ఈలాగు ఆశీర్వదించబడును" అను వాక్యము గుర్తుకొస్తుంది.

మా చిన్నన్న ఎక్కువగా పనులు చేసి అలసిపోయి ఇంటికి వచ్చేసరికి మా అన్నలు, మా అక్కలు, మా అన్నల పిల్లలు ఆయనకు ఎదురుగా వెళ్ళటానికి

భయపడేవారు. నేను మాత్రం భయపడకుండా ఎదురుపడేదాన్ని. నా మనస్తత్వం చిన్నప్పటినుండీ, "తప్పు చెయ్యకుండా ఉంటే ఎవరికి భయపడాల్సిన పనిలేదు" అని. మా నాన్నగారు పిల్లలందరికీ ఇంట్లో బట్టలు కొనాలంటే మా కొండారెడ్డి అన్నకు అప్పగించేవారు. కొండారెడ్డి అన్న అన్ని విషయములలో నాన్నకు చేదోడు వాదోడుగా ఉండేవాడు. మాది ఉమ్మడి కుటుంబము కాబట్టి అందరికి ఒకే ధరలో ఒకే రకమైన వస్త్రాలు తాన్లు తాన్లు కొనేవారు. టైలరును ఇంటికి పిలిపించి ఎవరి కొలతలు ప్రకారము వారికి కుట్టించేవారు. తన, మన భేదము లేకుండా ఈ పని మా అన్న చక్కగా జరిగించేవాడు. ఇంటిలో అన్ని కుటుంబాలకు తగు ప్రాముఖ్యతను ఇచ్చి అందరిని సమంగా చూడడానికి శ్రమించినారు.

నాకు 10సం॥ల వయస్సు ఉన్నప్పుడు ఉమ్మడి కుటుంబము నుండి అందరూ వేరు వేరుగా కాపురాలను ఏర్పాటు చేసుకున్నారు. అప్పుడు ఇంకా చిన్న కుమారుడు పురుషోత్తమ రెడ్డికి మరియు రాజక్కకు, మేరక్కకు మరియు నాకు వివాహము కాలేదు. పురుషోత్తము రెడ్డి అన్న విద్య మరియు వివాహపు బాధ్యతలు చిన్నకొండా రెడ్డి అన్ననే తీసుకుని చక్కగా నిర్వర్తించినాడు. ఆడపిల్లలమైన మా చదువులు, పోషణ మరియు వివాహ విషయాలు మా తల్లిదండ్రులే తీసుకున్నారు. **ఏ సహాయమైనా చిన్నకొండారెడ్డి అన్న దగ్గరికి వెళ్లి అడిగితే వెంటనే స్పందించేవారు. తన పిల్లలతో పాటు చెల్లెండ్రమైన మమ్మల్ని తన పిల్లలుగా ప్రేమించినారు.**

నా వివాహమైన తరువాత నా భర్తను (లేట్) దేవదానము గారిని చాలా గౌరవించేవాడు. ఎంతగానో ప్రేమించేవాడు. నా పిల్లలకు ఎప్పుడూ పండ్లు తెచ్చి ఇచ్చేవారు. ఇంటికొచ్చి తిరిగి వెళ్ళేటప్పుడు నా పిల్లలకు కొత్త రూపాయి నోట్లు వాళ్ళ చేతుల్లో ఉంచేవారు. వారు ఎంతో సంతోషంగా తీసుకొనేవారు. ఈ రీతిగా ఎంతగానో ప్రేమించేవారు.

మా అమ్మ చనిపోయినప్పుడు నేను ఏడుస్తుంటే చిన్నన్న నా దగ్గరికి వచ్చి, "దేవుడు అమ్మను తన దగ్గరకు పిలుచుకుంటే ఎందుకు తీసుకున్నాడో అనే హక్కు మనకు లేదు" అని చెప్పి నన్ను ఓదార్చినాడు. "అమ్మలేని లోటు మా అందరికంటే నీకే ఎక్కువ అని నాకు తెలుసు. నేను అర్థం చేసుకోగలను" అని నన్ను ఎంతగానో ఓదార్చినారు. నా భర్త ప్రభువునందు నిద్రించినప్పుడు కూడా నన్ను ప్రత్యేకంగా ఓదార్చి ధైర్యం చెప్పినారు.

## చిన్నన్న ప్రార్థనకు ఇచ్చే ప్రాధాన్యత

ఆదివారం ఆరాధనకు చర్చికి టైమ్ కంటే ముందుగా వచ్చేవారు. అన్ని విషయాలలో కెల్లా ప్రార్థనకు ఎప్పుడు అధిక ప్రాధాన్యత ఇచ్చేవారు. క్రిస్మస్ మరియు నూతన సంవత్సరము ఈస్టర్ మొదలగు పండుగ రోజుల్లో ఉదయాన్నే బంధువులు స్నేహితుల ఇళ్ళకు తను వెళ్ళి ప్రార్థన చేసి శుభాకాంక్షలు చెప్పేవారు.

యెహోషువ 24:15లో సెలవిచ్చినట్లుగా, "నేనును నా యింటివారును యెహోవాను సేవించెదము" అన్న రీతిగా **కుటుంబ ప్రార్థనకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు. మా తండ్రి గారు ప్రభువులో గొప్ప విశ్వాసము గల వ్యక్తి. ఆ విశ్వాసాన్ని మా చిన్నన్న ఎక్కువగా పొందుకొన్నారు.**

## చిన్నన్న చివరి దినాలు

చిన్నన్న బెడ్‌లో ఉన్నప్పుడు నేను, సరస్వతమ్మ, రాజారెడ్డి అన్న భార్య జయమ్మ తనను చూడటానికి వెళ్ళాము. అప్పుడు ఒక మ్యాగ్జైన్ ఇచ్చి నన్ను చదివి ప్రార్థన చెయ్యమన్నారు. నాకు చాలా ఆశ్చర్యమేసింది. మా చిన్నన్న తను ప్రభువు నందు నిద్రించక ముందు మా స్వగ్రామమైన బలపనూరు గ్రామానికి అనేకసార్లు వెళ్ళి కొందరినైనా ప్రభువులోనికి తీసుకురావడానికి ఎంతగానో తన వంతు ప్రయత్నం చేసినారు. చనిపోక ముందు రోజు కుటుంబ సభ్యులందరినీ పిలిపించి అందరి తలలమీద చేతులుంచి, "యేసు ప్రభువు నిన్ను దీవించునుగాక!" అని ప్రతి ఒక్కరిని దీవించినారు. ఇంకా కొందరికి, "యేసే ప్రభువు, ఆయనే దేవుడని" సాక్ష్యమిచ్చినారు. యాకోబు తన కుమారులందరిని దీవించినట్లుగా మా అన్న అందరిని దీవించిన సంఘటన నాకు ఇప్పటికీ గుర్తు. రాజైన దావీదు మరణ కాలము సమీపించినప్పుడు తన కుమారుడైన సొలొమోనుకు, "ధైర్యము తెచ్చుకొని నిబ్బరము కలిగి నీ దేవుడైన యెహోవా ఆజ్ఞలను అనుసరించిన యెడల నీవు ఏ పని పూనుకొనినను, అన్నిటిలో వివేకముగా నడుచుకొందువు" అని 1రాజులు 2:1–5 లో సెలవిచ్చినట్లుగా అందరినీ దీవించి ధైర్యపరచి ప్రభువు పిలుపు అందుకొని 14–11–1993వ సంవత్సరమున ప్రభువునందు నిద్రించినారు.

**"యెహోవా భక్తుల మరణము ఆయన దృష్టికి విలువగలది"** కీర్తనలు 116:15

**దేవుని నామమునకు మహిమ కలుగును గాక!**

**యస్. కమలమ్మ**

# శ్రీ వై.యస్.సి. కొండారెడ్డి గారి జీవన ప్రత్యేకతలు

**కంభం బాల జోజిరెడ్డి**

పెద్ద అల్లుడు-పులివెందుల



మా మామగారు శ్రీ వై.యస్.సి. కొండారెడ్డి గారి జీవన విధానములో ఎంతో ప్రత్యేకత ఇమిడియున్నది. అది దేవుడు ఆయనకు అనుగ్రహించిన వరము.

1. ఆయన నీతి, ధర్మము, ప్రేమ, వినమ్రత, దయ, నిస్వార్థము, కష్టము, క్షమాగుణము మొదలగు అష్ట భాగ్యములను కలిగి అనుదిన జీవితములో అలవరచుకొని జీవించి సాటి మానవాళికి ఎనలేని ప్రేమను పంచియిచ్చాడు. తోటి మానవులను తన కంటే అధికులు అని భావించి జీవించి చూపెట్టాడు.
2. రక్షకుడు, విమోచకుడు, సృష్టికర్తయైన యేసుప్రభువు నందు సంపూర్ణమైన విశ్వాసంతో జీవన యాత్ర కొనసాగించాడు. యేసు ప్రభువు రక్షణ కార్యమును మరణ పునరుత్థానమును నిత్య జీవమును గూర్చి ఆఖరి గడియ వరకు ప్రకటించాడు.
3. పాటలు, ప్రార్థనలు జరుగుచుండగా అందరిని హృదయపూర్వకంగా దీవించాడు. చిట్టచివరగా మా అత్తగారు శ్రీమతి రాజమ్మ గారిని దీవించి ధైర్యపరిచాడు. అటు పిమ్మట నెమ్మదిగా క్రీస్తునందు నిద్రించాడు.
4. 'మట్టి వేయక ముందు ఆరు సంవత్సరముల వయసుగల నా చిన్న మనుమరాలు వీణ' మా తాత మళ్లీ లేస్తాడు - అని పలుకగా, పాస్టరు గారు వెంటనే 'తాతగారు తప్పకుండ మళ్లీ లేస్తాడు అమ్మా' అని తెలియజేశారు. అటు పిమ్మట సమాధిని మూసివేశారు.
5. కంభం బాలజోజి రెడ్డి అయిన నేను మామ గారితో జీవన యాత్ర కొనసాగించి చూచి, విని పైన తెలియజేసిన వాస్తవములను అతి క్లుప్తంగా వ్రాయుచున్నాను.

కంభం బాల జోజిరెడ్డి

# దైవ సహవాసి - మానవ శ్రేయోభిలాషి

**సి. వేదమణి**

రెండవ కుమార్తె-పులివెందుల



**మా** తండ్రి గారిని గురించి వ్రాసే పుస్తకంలో ఏదైనా నన్ను కూడ వ్రాసి ఇవ్వమని తమ్ముడు ప్రకాష్‌రెడ్డి అడిగినప్పుడు ఏమి చెప్పలేక పోయాను. నాన్నగారి గురించి వ్రాయడం ఎక్కడ మొదలు పెట్టాలని ఆలోచిస్తే, అది అంతు పట్టని సమస్య అని అనుకున్నాను.

ఆయన అన్ని విషయాలలో చాలా క్రమశిక్షణ కలిగి ఉండేవారు. **ఉదయం 6 గం॥లకు రెడి అయ్యేవారు. నిత్యం ప్రార్థనలో గడిపేవారు.** పండుగల సమయం అంటే ముఖ్యంగా క్రిస్మస్ మరియు జనవరి 1వ తేదీలలో ఏదో ఒక రోజు అందరి ఇండ్లకు వచ్చి తప్పని సరిగా ప్రార్థనలు చేసేవారు. కుటుంబములో అందరి కష్టాలు తనవిగా భావించేవారు. తప్పని సరిగా ప్రతి ఆదివారం గుడికి వెళ్ళేవారు. మమ్మల్ని కూడా గుడికి ప్రోత్సహించింది, ప్రార్థనలో నడిపించింది ఆయనే. మా అత్తగారు లక్ష్మమ్మ గారు చనిపోక ముందు దాదాపు 4 (నాలుగు) మాసములు మంచములో ఉండినారు. ప్రతిదినం క్రమం తప్పకుండా వచ్చేవారు, ఆమె క్షేమం గురించి అడిగేవారు.

మా పెద్ద కుమారుడు దాదాపు 20సం॥లు ఆక్సిడెంటులో వెన్నెముక దెబ్బతినడం వల్ల కదలిక లేకుండా మంచములో ఉండినాడు. మాట్లాడగలడు, బాగుగా వినగలడు. **అట్టి సమయంలో నాన్న గారు బైబిలు గ్రంథం ఆదికాండము మొదలుకొని ప్రకటన గ్రంథం వరకు రోజూ వచ్చి మొత్తం చదివి వినిపించారు. అది నా జీవితంలో మరువలేని ఘట్టం. ఆయన ప్రార్థనల వల్ల మేము మనశ్శాంతిగా జీవించ గలుగుచున్నాము.** ఆ పిల్లవాడు చనిపోయిన తరువాత కూడా ఆయన తిరగ గలిగిన దినాలు తప్పని సరిగా వచ్చేవారు. ఆ అనుభవంలోనే మేము క్రీస్తు దగ్గర చేరబడినాము.

**సి. వేదమణి**

# ఆదర్శ దంపతులు

## శ్రీమతి సుశీల ఆనందరెడ్డి

పెద్ద కోడలు–పులివెందుల



**మా** మామగారు శ్రీ వై.యస్.చిన్నకొండారెడ్డి గారు చాలా గొప్ప వ్యక్తి అని చెప్పవచ్చును. క్రమశిక్షణతో ఉండేవారు, తన బిడ్డలను కూడ అదే విధముగా పెంచినారు. డబ్బులున్నా భోగభాగ్యాలతో జీవించాలని అనుకునేవారు కాదు. చాలా సాధారణమైన జీవితము జీవించేవారు. ఒకసారి క్రిస్మస్ పండుగ నాడు అందరికి బట్టలు తీసినారు. అప్పుడు పట్టుచీర వైపు చూస్తుంటే, అది 4 వేలు ఖరీదు. ఇంత విలువైన బట్టలు కొనే అవసరము లేదు. ఈ డబ్బుతో ఇంకా నలుగురికి తీసుకోవచ్చు అని చెప్పినాడు. ఎప్పుడూ విశాల హృదయంతో అందరికి సహాయము చేయవలెనని అనుకొనేవారు. మా అత్తగారి కుటుంబములో 11 మంది సభ్యులు, వాళ్ల అవసరాలన్ని తీర్చే దానికి ఎంతో కష్టపడాలి కాని మా కొండారెడ్డి మామగారు కేవలము తమ బిడ్డలను గురించి కాక, తన చెల్లెల్లను గురించి వారి బిడ్డలను గురించి, తన తమ్ముళ్లను గురించి వారి బిడ్డలను గురించి కూడా చాలా ఆలోచించేవారు.

విమలమ్మ భర్త కుమారకోటిరెడ్డి చనిపోయినప్పుడు మా మామగారు చాలా బాధపడి ఏడ్చినారు. రాజారెడ్డి మామ మా మామగారిని ఓదార్చినారు. ఇంత చిన్న వయస్సులో భర్తను పోగొట్టుకొని జీవితము ఎలా గడుపుతుందని బాధపడినారు.

మా మామ గారు కష్టజీవి. క్రమశిక్షణ గల మనిషి తన బిడ్డలను ఆ దారిలోనే నడుచుకొనుమని సూచించేవారు. మా మామగారికి దైవభక్తి ఎక్కువ. హైదరాబాద్ లోని విజయనగర్ కాలనీ లోని సంఘానికి ఎక్కువగా వెళ్ళేవారు. వారికి తనవంతు డబ్బు సహాయము కూడా చేసేవారు. ప్రతిరోజు ఇంటి వద్ద కుటుంబ సభ్యులతో కలసి ప్రార్థన కూటములు జరుపుకునేవారు. నేను ఒక రోజు మామ గారితో అన్నాను– “మీరు ఇంత భక్తితో ఉంటారు కాబట్టి దేవుడు మీకు మంచి అళ్ళుల్లను ఇచ్చినార”ని

అన్నాను. అయితే మామ గారు – "దేవుడు మంచి అల్లుల్లే కాదమ్మా మంచి కోడళ్ళలను కూడా ఇచ్చినారు" అని అన్నారు.

ఒక రోజు మా మామగారు చేయించే పని వద్ద నుండి ఒక ఇంజనీరు ఇంటి దగ్గరికి వచ్చియుండెను. అతను మాటలలో మీ మామగారు పని వద్ద ఉంటే లాభాలు ఎక్కువగా రావని చెప్పమని చెప్పినాడు. సిమెంట్ సరి అయిన కొలతలలో వేయాల్సిందే అందులో ఏ మాత్రము తక్కువ చేసిన ఒప్పుకొనేవారు కాదు. అయితే **నేను మామ గారు వచ్చినప్పుడు ఈ సంగతి చెబితే - మన లాభాలు చూసుకొని పనికి నష్టము చేయకూడదు కదా! ఎంత వచ్చినా అంతే చాలు, నిజాయితీగా పనిచేస్తే ఆ దేవుడే కాపాడుతాడని అని చెప్పినారు.**

మా అత్త మామగారు ఆదర్శదంపతులని చెప్పవచ్చు. మా అత్తగారు రాజమ్మగారు కూడా చాలా కష్టజీవి. పేదలకు ముఖ్యముగా రోగాలతో ఉండేవారికి చాల సహాయము చేసేవారు. ఇప్పుడు 94 సం॥లు అందువలన ఎక్కువగా చేయలేరు. కాని అందరి గురించి ఎక్కువగా అనుకుంటుంటారు.

మామగారి విగ్రహము ఒకటి ప్రకాష్‌రెడ్డి గారి మైన్స్‌లో పెట్టిన బాగుండేదని అనుకొనుచున్నాను. పనివాళ్ళు ఒక క్రమశిక్షణతో పనిచేయుటకు అలవాటు పడతారని అనుకుంటాను. నీతికీ నిజాయితికీ క్రమశిక్షణకూ మారు పేరు మా మామగారనే చెప్పవచ్చును. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకొనుచున్నాను.

శ్రీమతి సుశీల ఆనందరెడ్డి

# సందేశం

**వై.యస్. ప్రతాప్ రెడ్డి**

తృతీయ కుమారుడు–పులివెందుల



**నా** చిన్న తనము నుండి మా తల్లి, తండ్రి నాకు నేర్పినవి దైవభక్తి, కార్యదీక్ష, నీతి, నిజాయితీ. నా అనుభవంలో నా తండ్రి గారు రైల్వేవర్కు రేణిగుంట్ల మరియు బాలపల్లె మధ్యలో పని చేసిన సమయంలో పడిన కష్టములు, నష్టములు డబ్బు లేమిడి – ఈ పరిస్థితుల్లో కూడా అన్ని పూర్తి చేసి, ఆస్తి అమ్మి, అప్పులు చెల్లించి మా తండ్రి గారి నీతీ నిజాయితీ నిలబెట్టుకున్నారు. మా తండ్రిగారి దైవభక్తి, కార్యదీక్ష, నీతి, నిజాయితీవలననే నా అన్నదమ్ములు, అక్కచెల్లెల్లు ఈ రోజు ఈ పరిస్థితిలో ఉన్నందుకు సంతోషంగా ఉన్నాము. మేము ఈ స్థాయిలో ఉన్నాము అంటే మా తల్లి మరియు మా తండ్రి కారణము.

వై.యస్. ప్రతాప్ రెడ్డి

*యెహోవా, నీ గుడారములో అతిథిగా ఉండదగినవాడెవడు?*
*నీ పరిశుద్ధ పర్వతముమీద నివసింపదగినవాడెవడు?*
*యథార్థమైన ప్రవర్తన గలిగి నీతి ననుసరించుచు*
*హృదయపూర్వకముగా నిజము పలుకువాడే.*
*అట్టివాడు నాలుకతో కొండెములాడడు, తన చెలికానికి కీడు చేయడు*
*అతడు ప్రమాణముచేయగా నష్టము కలిగినను మాట తప్పడు.*
*కీర్తన 15:1-4*

# సంపూర్ణ వ్యక్తిత్వమున్న మనిషి

**డాక్టర్ ఇ.సి. గంగిరెడ్డి**

మూడవ అల్లుడు-పులివెందుల



1972 వ సంవత్సరములో నా వివాహము శ్రీ వై.యస్. చిన్నకొండారెడ్డి గారి మూడవ కుమార్తె డాక్టరు సుగుణమ్మ తో జరిగినప్పటి నుండి నాకు శ్రీ చిన్నకొండారెడ్డి గారితో చాలా సన్నిహిత సంబంధం ఏర్పడింది.

1977లో నేను డాక్టర్ చదువు పూర్తి అయినప్పటి నుండి నేను పులివెందులలో ప్రాక్టీసు చేయుచున్నాను. నా ప్రాక్టీసులో ఆయన చాలా సహకరించారు.

శ్రీ వై.యస్.చిన్నకొండారెడ్డి గారు ఒక సంపూర్ణమైన మంచి వ్యక్తి. ఆయనకు దేవునిపై అచంచల విశ్వాసముండేది. మంచి జరిగినా, చెడు జరిగినా ఏది జరిగినా అది దైవసంకల్పమే అని మనసారా నమ్మిన వ్యక్తి. ఆయన మంచి మానవతావాది. సాటి మనిషిని ప్రేమ గాను, గౌరవంగాను, అభిమానంగాను చూసేవారు. కష్టమంటే బాగుగా నమ్మిన వ్యక్తి, తన జీవిత కాలమంతయు కష్టపడి, ఆర్జించి బ్రతికిన వ్యక్తి. ఆయన బ్రతికినంతకాలము ప్రతి ఒక్కరికి మాదిరిగా బ్రతికేవారు. ఆయన వృత్తి రీత్యా చాలా నిజాయితిగల కాంట్రాక్టర్ గా జీవించారు.

వ్యక్తిగతంగా నాకు చాలా ఆప్తుడు, నా పెండ్లి జరిగినప్పటి నుంచి నన్ను చాలా ప్రేమగా చూసుకునేవారు. మా హాస్పటల్ దినేష్ నర్సింగ్ హోం స్థాపించటము, దీనిని సమర్థవంతముగా నడిపించుటకు, మా పిల్లలైన భారతిని, దినేష్‌ను చాలా బాగుగా చూసుకొని మంచి మార్గములో నడిపించేటందుకు ఆయన పెంపకమే ముఖ్యమని మేము భావిస్తాము. ఆయన చూపిన ప్రేమానురాగములు మేము ఎన్నటికీ మరువలేము.

**డాక్టర్ ఇ.సి. గంగిరెడ్డి**

# మా నాన్నతో తీపి జ్ఞాపకాలు

**డాక్టర్ సుగుణమ్మ**

మూడవకుమార్తె–పులివెందుల



మా నాన్న గారితో మాకున్న కుటుంబ, సన్నిహిత సాన్నిధ్య, అనుభవాలలో కొన్నింటిని మీతో పంచుకోవడానికి కృపనిచ్చిన దేవునికి వందనములు తెలియజేస్తున్నాను.

మాది పెద్దకుటుంబం – మొత్తం సంతానం 11 మంది. 6 గురు మగపిల్లలు, 5 గురు ఆడపిల్లలం. నేను ఆరవ సంతానం. నాన్న, రాజారెడ్డి చిన్నాయన, సి.వి. సుబ్బారెడ్డి మామగారు కలిసి కాంట్రాక్టు పనులు చేస్తుండేవారు. కొంతకాలం ముగ్గురు కలిసి పనిచేసిన తరువాత ఎవరికి వారుగా సొంతంగా కాంట్రాక్టు పనులు ప్రారంభించారు.

వేకువజామునే నాన్నగారు లేచి బైబిలు చదివి, ప్రార్థన చేసుకున్న తరువాతనే మిగతా పనులు చేసుకునేవారు. ప్రతిరోజు కుటుంబ ప్రార్థన తప్పనిసరిగా ఉండేది. నాన్నంటే ఎంతో గౌరవం, భక్తి. మేమెవ్వరం కూడా ఆయనకు ఎదురు సమాధానం చెప్పేవారం కాము.

నాన్న గారికి ఆరోగ్యం సరిగా ఉండేది కాదు. అమ్మ మాత్రం ఎంతో జాగ్రత్తగా నాన్నను చూసుకునేది. ఏది కావాలన్నా అప్పటికప్పుడు సిద్ధపరిచేది. అమ్మకు చదువురాదు. రాకపోయినా కుటుంబ ప్రార్థనా సమయానికి పనులన్నీ ముగించుకుని ఎక్కువగా ప్రార్థనకు ప్రాధాన్యత ఇచ్చేవారు. ఇంటి పనితో దినమంతా అలసిపోయినా మాకు పనులు చెప్పేది కాదు.

ప్రభువు కృపను బట్టి మెడిసిన్‌లో సీటు నాకు తక్కువ డొనేషన్‌కే రావడం, నాన్న కుటుంబ సభ్యులంతా ప్రోత్సహించి, ఎన్ని ఇబ్బందులు వచ్చినా నన్ను చదివించడానికి చాలా ప్రయాసపడ్డారు. కాంట్రాక్ట్ పనుల్లో నాన్న ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోనవలసి వచ్చింది. ప్రతి విషయంలో దేవున్ని ఆశ్రయించడం వలన ప్రభువులో ఆనందించగలిగారు.

నాన్నగారు క్రమంగా చర్చికి సరైన సమయానికే వెళ్తుండేవారు. చర్చిలో ప్రసంగం తరువాత కీర్తనల గ్రంథం చదివి వివరించేవారు. అందరికీ బైబిలు క్రమంగా చదవమని ప్రోత్సహించేవారు.

నాన్నగారు రైల్వే కాంట్రాక్ట్ పనులు చేస్తున్నప్పుడు ఎక్కువగా నష్టం వచ్చింది. అప్పగించిన పనిని పూర్తిచేయాలంటే మాకున్న ఆస్తులను సైతం అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫ్యాక్టరీ కూడా అమ్మాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ సమయంలో కీర్తనలు 37:25 రాజైన దావీదు - "నేను చిన్నవాడనైయుంటిని, ఇప్పుడు ముసలి వాడనైయున్నాను. అయినను నీతిమంతులు విడువబడుట గాని వారి సంతానం బిక్షమెత్తుట గాని నేను చూచి యుండలేదు" అన్నట్లుగా, మా నాన్నగారు ఎవరినీ చేయి చాపకుండా ఎవరి మీద భారం లేకుండా చేయగలిగారు.

ఓసారి కాంట్రాక్టు పనులకోసం మహారాష్ట్రకు వెళ్ళినప్పుడు ఎన్నో సంవత్సరాలు అక్కడ ఉండవలసి వచ్చినా, కీర్తన 34:19 ప్రకారం "నీతిమంతునికి కలుగు ఆపదలు అనేకములు. వాటి అన్నిటిలో నుండి యెహోవా అతనిని విడిపించును" అనే వాగ్ధానం నాన్న జీవితంలో ప్రభువు నెరవేర్చారు.

ప్రతి సంవత్సరం డిశెంబర్ 30,31 తేదీలలో మాలో ప్రతి ఒక్క కుటుంబాన్ని దర్శించి సంవత్సరమంతా దేవుడు చేసిన మేళ్ళను బట్టి అందరికోసం ప్రార్థించేవారు. అమ్మకు చదువు లేకపోయినా ప్రభువులో ఎక్కువగా నాన్న బలపరిచారు. ఎంతో ఓర్పు కలిగిన మహిళ మా అమ్మ అని నేను చెప్పక తప్పదు.

నాన్న ప్రతిరోజు ముమ్మారు ప్రార్థించేవారు. ఆ అలవాటు జీవితాంత కొనసాగించారు. నాకు వివాహం అయిన తరువాత, నా భర్త ఎమ్.డి. చదవడానికి ట్రైనింగ్‌లో ఉన్నప్పుడు నేను 4సం॥రాలు మా అమ్మ, నాన్నతో ఉన్నప్పుడు ఎక్కువగా బైబిలు చదవమని, యేసయ్య సన్నిధిలో ప్రార్థించమని నిత్యం చెప్పేవారు.

ముఖ్యంగా నా విషయంలో హాస్పటల్ ప్రారంభించే నాటికి మా దగ్గర అసలు ఏమీ డబ్బులేదు. 24000/- రూ॥లు అప్పులో ఉన్నాము. పాత బిల్డింగ్ అద్దెకు తీసుకొని హాస్పిటల్ ప్రారంభించాము. అలాంటి సందర్భంలో హాస్పటల్ కోసం మా మామగారు కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు. నాన్నగారు ఎంతో కష్టపడి

రూమ్స్ కట్టించి, ఆ పనిలో కుటుంబ సభ్యులంతా సహకరించారు. మా వారంతా అలా ఏకమనస్సుతో సహకరించడానికి గల కారణం మా నాన్న గారి పెంపకమే! కుటుంబంలో అందరి వివాహాలు అయిన కొంతకాలానికి వేర్వేరు కాపురాలు పెట్టారు. ఆ సమయంలో అమ్మ, నాన్న చిన్న తమ్ముడు జోసఫ్ రెడ్డిగారి వద్ద ఉన్నారు.

నాన్నగారు 81వ సం॥ పుట్టిన రోజున హాస్పటల్‌లో ఉన్నా, మా ఇంటికి వచ్చారు. అప్పటికే నాన్నగారు చాలా బలహీనంగా ఉన్నారు. నా భర్త పరీక్ష చేసి ఇంజక్షన్ వేశారు. బాగుందని తన ఇంటికి వెళ్ళిపోయారు.

మరుసటిరోజు ఉదయం 7 గం॥లకు నాన్న మా దగ్గరకు వచ్చారు. చాలా ఆయాసపడుతుండగా నా భర్త పరీక్షచేసి కొన్ని టెస్టులు చేయించారు. రిపోర్ట్‌లో క్యాన్సర్ అని తేలింది. ఆ రాత్రే హైదరాబాద్ మెడ్విన్ ఆసుపత్రిలో చేర్చాము. మూడు వారాలు హాస్పటల్‌లో ఆ తరువాత పులివెందుల్లో మా ఇంటి దగ్గరే ఉన్నారు.

నాన్న గారు హాస్పటల్లో ఉన్నప్పుడు ప్రతిరోజు ఎంతో మంది దైవసేవకులు, బంధువులు, ఆత్మీయులు వచ్చి నాన్నగారి ఆరోగ్యం కోసం ప్రార్థించేవారు. నాన్నగారు మాతో ఉన్న మూడు నెలలు ప్రార్థనతో బైబిలు పఠనంతో కాలం త్వరగా గడిచిపోతున్నట్లనిపించేది.

నాన్నగారు హాస్పటల్‌లో అనారోగ్యంతో చేరినప్పుడు అప్పటికి ఆయనకు ఏ విధమైన అప్పులు లేవు.. ఆయనకు ఒక స్థలం ఉండేది. దానిని అమ్మి, వచ్చినడబ్బులో 10 శాతం తన కోసం ఉంచుకుని మిగిలిన 90 శాతం దేవుని సేవకోసం సువార్త ప్రకటించడానికి వ్యానుకోసం బ్రదర్ పాల్‌రెడ్డి అన్నగారికి ఇచ్చారు. దేవునికి ఇచ్చే విషయంలో ఆయనకు ఆయనే సాటి.

1993 సం॥ నవంబర్ 12వ తేది శుక్రవారం మధ్యరాత్రి సమయంలో నిద్రలేచి “అన్ని కాలంబుల నున్న యెహోవా” అనే పాటంతా పాడుకున్నారు. శనివారం మధ్యాహ్నం నుండి అపస్మారక స్థితిలోకి వెళ్ళిపోయారు.

దేవుడు నాన్నకు చివరి ఘడియ అని తెలియపర్చారేమో కుటుంబంలో అందరినీ పిలిపించి ఒక్కొక్కరి తలమీద చేతులుంచి ‘దేవుడు నిన్ను దీవించుగాక’ అని దీవిస్తూ, రాత్రి పదిగంటల వరకూ మాట్లాడుతూనే ఉన్నారు. ఆదివారం పూర్తిగా

కోమాలో ఉన్నారు. ఆ సమయంలో చాలామంది బంధువులు - కుమార్తె ఇంటిలో తండ్రి చనిపోయాడు అంటారు, నాన్నను బయట పెట్టండి, లేదా సొంత ఇంటికి తీసుకెళ్ళండి అని అన్నారు. నేను వెళ్ళి మా మామగారితో ఈ విషయాన్ని తెలియజేసాను. మా మావయ్యగారికి మా నాన్నగారంటే ఎనలేని అభిమానం.

వెంటనే మా మావయ్య గారు - "ఆయనే మన కుటుంబానికి గాడ్ ఫాదర్ లాంటివారు, ఆయన చివరి శ్వాస ఆగేంత వరకు మన ఇంటిలోనే ఉంటారు" అని నన్ను మామయ్యగారు ధైర్యపరిచారు. చివరికి అదే రాత్రి 9:30 గం॥ల సమయంలో ప్రభువు పిలుపు అందుకొని మా తండ్రిగారు ప్రభువునందు నిద్రించారు!

నా చదువు విషయంలోను, మా ప్రాక్టీస్ విషయంలోను నాన్నగారు మా కుటుంబీకులు ఎంతగానో తోడ్పడినందుకు నేను ఎంతో కృతజ్ఞురాలను. నాన్నగారి అడుగుజాడలలో నడవగలుగుటకు యేసయ్య నాకు సహాయం చేయ్యాలని నిత్యం యేసయ్యకు ప్రార్థిస్తున్నాను. ఇలా నాన్నగారి జ్ఞాపకాలను గురించి వ్రాయుటకై అవకాశము ఇచ్చిన ప్రకాశ్‌రెడ్డి అన్నగారికి నా హృదయపూర్వక వందనములు.

**డాక్టర్ సుగుణమ్మ**

దేవుడు ప్రతీది ఉద్దేశిస్తాడు మన మంచికే
నాటి యోసేపు దేవుడే - నేడూ మన దేవుడు
శ్రమలను అడ్డుపెట్టడు
విశ్వాసం ద్వారా ఇస్తాడు విమోచన
ఆదిలోనే అంతాన్ని చూస్తాడు
ప్రేమతో నీలో ఒక ప్రయోజనం చూస్తాడు
ఆయన చేతిలో చేయి కలిపి సాగిపో
కృపా ఐశ్వర్యాలు నీ కంటబడేవరకు

# MY OPINION MESSAGE ON LATE SRI Y.S. CHINA KONDA REDDY



**Y.S. Prakash Reddy**

S/o Y.S. Pedda Konda Reddy

Hyderabad

I thank Y.S.Prakash Reddy for having invited me to give my opinion about his father late Chinna Konda Reddy and also he is my uncle (My Father's Brother). Late Y.S. Venkat Reddy had five sons and five daughters Chinna Konda Reddy was the second son to him.

I convey my Practical & Historically experienced events with Late Chinna Konda Reddy. Till 1946 Y.S. Joint Family was at Balapanur Village. At that time I was aged 1 to 5 years. We the children of Y.S. Pedda Konda Reddy ($1^{st}$ son of Venkat Reddy) were far away for the father's affection and love as my father died when I was 4 years boy. From that time onwards Chinna Konda Reddy was so much sympathetic and affectionate towards us. Several times when ever he comes to Balapanur he used call us to Share Dinner in his plate only. I can say he treated us as his own children with immeasurable affection. then Y.S. Joint family had shifted to Pulivendula TQ and all brothers were seperated in 1947 - 48. Later on though sisters also separated and setteled. **Right from 1944 to 1975 Chinna Konda Reddy was a corner pillar bearing entire load of Y.S. family structure as satated below.**

a) He was a spiritual leader and adviser cautioning and keeping the entire family members in God's faith and good character.

b) He was financial adviser to all the Y.S.Family members from time to time and helped those who were in financial crisis.

c) He was holding and carrying on his shoulders the whole responsibility of Y.S. Joint Family affairs from 1940 to 1970. With regards to all important events such as any settlements, advises, fixations, etc, etc.

d) Furhter in my opinion he was also God Father not only to Y.S. Family members but also to the people of both Pulivendula TQ and surrounding villages till his death.

To show him as gratuity and affection, I was willing to do some services to him when he was admitted in Camp Bell Hospital Jammalamadugu now and then. On telepnone call by his son Prakash Reddy we reached Shri E.C.Gangi Reddy Hospital to see my uncle and just two hours before his last breath he was in full senses and blessed me and my wife by laying his hand on our heads in the name of Jesus. In view of the above all attachments with him even now he comes in my dreams now and then and also other departed family members who died. One believe it or not it is a fact. Hence I felt it is my duty to pray for them and in Holy masses are offered every month from the past 4 to 5 Years for all the departed Y.S.Family members. At Present Holy Masses are offered at St. Alphosns Church banjara Hills, Hyderabad.

**I hope and i believe that he is with Jesus Christ in heaven now for all the services he has done and lived very simple life and holy life,** Though he was not much educated but he used to speak good English. He was a good farmer cultivating both at Pulivendula TQ and Balapanur Village. Every Thursday being bazar day of Pulivendula brings variety of fruits and sugar cane for the children by cycling all the way 8 km and stays 4 to 5 days at Balapanur village and then later on he became an efficient civil contractor having good technical knowledge in minor irrigation project, buldings especially roads and highway works.

May his soul rest in peace with Jesus and with all saints in heaven.

*Y.S. Prakash Reddy*

S/o Y.S. Pedda Konda Reddy

Consultant Engineer & Contractor for building,

Earth Works & Cd works

Hyderabad

# నిరాడంబరుడు

**శ్రీమతి సులోచన వెంకటరెడ్డి**

నాల్గవ కుమార్తె-నంద్యాల



నేను మా తల్లిదండ్రులకు 7వ సంతానము. నాన్నగారు మమ్ములను ఎప్పుడూ కొట్టడం, తిట్టడం ఎరుగము. ఆయనంటే చాలా గౌరవ భక్తులతో మెలిగేవారము. కార్యనిర్వహణ దీక్ష కలవారు. పేద ప్రజల యెడల జాలి, కరుణ కలవారు, పేదవారిని ఎంతో మందిని చేరదీసి వారికి సహాయము చేసేవారు.

మేము ఆయనలో ఓర్పు, ప్రేమ, దయ, క్రమశిక్షణ, క్రమబద్ధత చూశాము. అవి కొంత పాటించగలుగుచున్నామంటే ఆయన అడుగుజాడలలో నడిచే ప్రయత్నమే. ప్రతి రోజు కుటుంబ ప్రార్థనలో మాకు చాలా మంచి విషయాలు బోధించేవారు. ఆయన చివరి దినాల్లో ఆరోగ్య పరిస్థితి క్షీణించినప్పటికీ, ప్రతి రోజు ప్రపంచములో ఏమి జరుగుతుందో తెలుసుకోవాలన్న తపన ఎక్కువగా ఉండేది. వార్తలు బాగా వినేవారు. ఆయన ప్రపంచ శాంతిని కోరుకునేవారు. మా తండ్రిగారు నిరాడంబర జీవి. ఆయన అజాత శత్రువు అనడంలో అతిశయోక్తి లేదు.

**శ్రీమతి సులోచన వెంకటరెడ్డి**

W/o.వెంకటరెడ్డి

ప్రిన్సిపల్-రామకృష్ణ పి.జి.కాలేజ్, నంద్యాల

*నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణ శక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను. నేడు నేను నీకాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను. నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపజేసి, నీ యింట కూర్చుండునప్పుడును త్రోవను నడుచునప్పుడును పండుకొనునప్పుడును లేచునప్పుడును వాటినిగూర్చి మాటలాడవలెను; ద్వితీ. 6:5-7*

# నాన్న

**శ్యామల వీరారెడ్డి**
ఐదవ కుమార్తె-కడప
**అరుణ, రవీంద్రారెడ్డి, శారద**



ప్రకాశ్‌రెడ్డి అన్న నన్ను నాన్న గారితో నీకున్న అనుబంధం గూర్చి క్లుప్తంగా కొన్ని వాక్యాలు వ్రాయమన్నారు. అది విన్న వెంటనే ఎన్నో జ్ఞాపకాలు చుట్టుముట్టాయి. నాన్నను తలచుకుంటూ బాల్యంలోకి వెళ్ళిపోయాను. ఊహ తెల్సిన నాటి నుండి మా పట్ల చూపిన ప్రేమానురాగాలు గుర్తు కొచ్చాయి. ఎంతో క్రమబద్ధమైన జీవితం అలవర్చారు. తప్పు చేసినప్పుడు సున్నితమైన మాటలతో సరిదిద్దేవారు.

నా వివాహమునకు ముందు అమ్మను ఉదాహరణగా చెప్తూ కుటుంబములో స్త్రీ ఏ విధమైన బాధ్యత కల్గియుండవలసినది మరియు ఏ లోటును లోటుగా కాక



Asbestos Mines లో కార్మికులకు వస్త్రదాన కార్యక్రమములో వై.యస్.చిన్నా కొండారెడ్డి గారి దంపతులు, ఎడమవైపు కుమార్తె శ్యామలా వీరారెడ్డి గారు, శ్రీమతి వై.యస్.పద్మావతి గారు, కుడివైపు ప్రకాష్ రెడ్డి గారి కుమార్తె మంజులా సర్వోత్తమ రెడ్డి

ఉన్నదానిలో సర్దుకు పోయే నైజము కల్గియుండవలెనని తెలియపరిచే వారు. ఆ మాటలే ఇప్పుడు ఎటువంటి పరిస్థితి నైనా చక్కపరచుకునేందుకు దోహదం చేస్తున్నాయి. అలాగే అమ్మ ఇంటి వ్యవహారములలో కనుపరచిన ఓర్పు, సహనము, శాంతము, ఆదరణ మా వైవాహిక జీవితంలో ఎంతో స్ఫూర్తి నిచ్చాయి.

మా గృహప్రవేశం చేసిన సమయంలోను, మా పెద్దమ్మాయి వివాహ విషయంలోను, మా కుమారుడు పై చదువుల నిమిత్తము అమెరికా వెళ్లినప్పుడు నాన్నగారు ప్రత్యేక ప్రార్ధనలు చేసి మమ్ములను ఆశీర్వదించిన సందర్భములు మేమెన్నటికి మరువలేనివి. నా భర్త ఎన్నో సందర్భాలలో నాన్న గారు తన తండ్రిని మరిపింప చేశారని అన్నారు. ఆ మాట నన్నెంతో సంతోషపరిచేది. నాన్న గారి వద్ద నుండి ఉత్తరాలు వస్తే ఎన్నోసార్లు చదువుకునే వాళ్ళము, అవి సందేశాత్మకంగా ఉండేవి. ఇలా నాన్న గారు ప్రభువునందు నిద్రించు వరకు ఎన్నెన్నో అనుభూతులు పొందియున్నాము. అవి ఎప్పటికి చెరిగిపోని జ్ఞాపకాలు.

ఈ సందర్భంగా బాల్యము నుండి నాన్న మాతో ఉన్నంత వరకు ఉన్న ప్రతి సందర్భాన్ని పూర్తిగా గుర్తు చేసుకునే అవకాశం కలిగించిన అన్న గారికి మా కృతజ్ఞతలు.

**శ్యామల వీరారెడ్డి**, W/o.**వీరారెడ్డి**
రిటైర్డ్ జనరల్ మేనేజర్, కో-ఆపరేటివ్ బ్యాంక్

# నాన్న ప్రార్థన శక్తి!

**వై.యస్.భాస్కర్ రెడ్డి,**
నాల్గవ కుమారుడు-పులివెందుల



**మా** నాన్న గారు చిన్నకొండారెడ్డి గారిని గురించి కొన్ని సంగతులు మీతో పంచుకొనుచున్నాను. మా నాన్న గారి గురించి అందరికీ తెలుసు. కాబట్టి నేను కొడుకుగా ఎక్కువ చెప్పడము మంచిది కాదన్న ఉద్దేశ్యముతో నేను ప్రత్యక్షముగా చూసిన ఆయన ప్రార్థనా శక్తి గురించి కేవలము ఒక సంఘటన మాత్రమే చెప్పదలచుకున్నాను.

**నాన్నగారు తన జీవితంలో ఎక్కువగా దేవుని సన్నిధిలో ప్రార్థించడానికి ఇష్టపడేవారు. ప్రతివిషయంలోను దేవుని కృపమీద ఆధారపడమని మాకు నేర్పించేవారు.**

మా చిన్నతనములో వర్షాకాలపు సెలవు దినాలలో నాన్న గారితో కలసి నేను, నా తమ్ముండ్లు కారులో హైదరాబాద్ నుండి పులివెందులకు ప్రయాణిస్తుండగా, రోడ్డు సరిగా లేక బురదలో ఇరుక్కుని మధ్యాహ్నము భోజన సమయానికి జమ్మలమడుగు చేరవలసి వుండగా, చాలా ఆలస్యమై రాత్రి 11 గం॥ల సమయములో చేరుకున్నాము. నాన్నగారు జమ్మలమడుగు మీదగా ఎక్కడికైనా ప్రయాణము చేస్తే తప్పకుండ మా మేనత్త డి.రత్నమ్మ గారి ఇంటికి పోయేవారు. కాని ఆ రోజు రాత్రి చాలా ఆలస్యమైనందున మా మేనత్త గారిని ఇబ్బంది పెట్టకూడదని నేరుగా పులివెందులకు వెళ్లిపోదామని నిర్ణయించుకున్నాము.

జమ్మలమడుగు సమీపములో ఉన్న పెన్నా కాజ్‌వే పైన నీరు ఉధృతంగా పారుచుండెను. డ్రైవరు ప్రకాష్ నీటి ప్రవాహము చూసి నాన్నగారితో కారు నీటిలో దింపడము శ్రేయస్కరము కాదు అని చెప్పడం జరిగింది. కానీ నాన్నగారు - ఈ కాజ్‌వే కాంట్రాక్టు పని నేనే చేసినాను, నీరు ఎంత లోతు ఉంటుందో, ఎంత వేగము ప్రవహిస్తుందో నాకు తెలుసు అని డ్రైవరును కారును దింపమని చెప్పినాడు. డ్రైవరు నాన్నగారి మాట కాదనలేక కారు డ్రైవ్ చేస్తూ, కాజ్‌వే మధ్యలోనికి పోయిన తరువాత

సైలన్సర్ లోకి నీరు పోయి కారు ఆగిపోవడం జరిగింది. నన్ను స్టీరింగ్ దగ్గర కూర్చోమని నాన్నగారు, డ్రైవరు దిగి తొయ్యడం జరిగింది, కాని ఎక్కువ దూరము నెట్టలేకపోయారు.

నాన్నగారు కారులో కూర్చోని కొంత సేపు ప్రార్థన చేయడము జరిగింది. కీర్తన 41:1లో "ఆపత్కాలములో ఆయన నమ్ముకొనదగిన సహాయకుడు" అని సెలవిచ్చినట్లుగా దేవుని శక్తిని నమ్మి ప్రార్థన పూర్తి చేసిన తరువాత, కారు స్టార్ట్ చేసే ప్రయత్నము చేయగా దేవుని గొప్ప మహిమ, నాన్నగారి ప్రార్థనాశక్తితో కారు స్టార్ట్ అయి కాజ్‌వే నుంచి బయటకు రావడము జరిగింది. మామూలుగా పెట్రోలు కారు సైలెన్సర్ లోకి నీరు పోయిన తరువాత స్టార్టు కావడము అసాధ్యము. యెషయా 43:2లో దేవుడు వాగ్దానము చేసినట్లుగా – "నీవు జలములలోబడి పోయినప్పుడు నేను నీకు తోడైయుందును, నదులలోబడి వెళ్ళునప్పుడు అవి నీ మీద పొర్లిపారవు" అన్న అద్భుతకార్యాన్ని మా కన్నులారా చూచి ప్రభువును ఎంతగానో స్తుతించాము.

నేను వివరించిన ఈ సంఘటన ఒక్క ఉదాహరణ మాత్రమే. ఈ విధంగా ప్రార్థన ద్వారా ఆయన దేవుని నుండి పొందిన అద్భుతమైన కార్యాలు నాన్నగారి జీవితంలో కోకొల్లలు గలవు.

చివరగా మా నాన్నగారు మమ్ములను చిన్న వయస్సు నుండి ఎంతో క్రమశిక్షణతో పెంచడము వల్ల, మాకు పెద్ద ఆస్తులు ఇవ్వలేకపోయినా ఆయన కున్న మంచి పేరుతోనే తాలూకా ప్రజలు మమ్ములను ఎంతో గౌరవిస్తున్నారు. మా అబ్బగారి (తాతగారి) సంతతిలో అందరు ఎంతో క్రమశిక్షణతో పెరిగినవారే. నా కంటూ మరుజన్మ ఉంటే ఇటువంటి తల్లిదండ్రులకే జన్మించాలని నా కోరిక.

**వై.యస్.భాస్కర్ రెడ్డి**

కలతలు మనల్ని కలవరపెడతాయి
కాని మన ఆత్మలు చెదిరిపోకుండా
మనం పెద్ద ప్రమాదంలో పడకుండా
దేవుని కృపలే అడ్డుకుంటాయి.

# క్రమ శిక్షణగల క్రైస్తవుడు

**వై.యస్.లక్ష్మి,**

నాల్గవ కోడలు - పులివెందుల



**నా** పేరు లక్ష్మి. నేను చిన్నకొండారెడ్డి గార్కి 4వ కోడలును. మా మామ గారి గురించి కొన్ని సంగతులు మీతో పంచుకునే అవకాశం ఇచ్చిన దేవునికి స్తోత్రం!

**మా మామ గారు క్రమశిక్షణ కలిగిన క్రైస్తవుడు. ప్రతిదినం ఉదయం 5 గం॥లకు ఒక పాట పాడి, బైబిలు చదివి ప్రార్థన చేసుకొని తరువాత దినమును ప్రారంభించేవారు. ప్రతి రాత్రి కూడ భోజనం తరువాత కుటుంబమంతటితో కలిసి పాట పాడి, బైబిలు ఒక్కొక్క దినం ఒక్కొక్కరితో చదివించేవారు. తరువాత మా మామ గారే ప్రార్థన చేసేవారు. మా మామగారి దినచర్య ప్రార్థనతో ప్రారంభమై ప్రార్థనతో ముగిసేది.**

మా మామ గారు 1993 జూలై 14 నుండి నవంబరు 14 వరకు జబ్బుతో పడకలో ఉండినారు. జూలై 13వ తేది వరకు కూడ పొలం పనులు చేయించినారు. అప్పటికి ఆయన వయస్సు 80 సం॥లు. మా మామ గారి దగ్గరకు వచ్చే వాళ్లలో కొందరు ప్రార్థన చేసి వెళ్ళేవారు. మా నాన్న కూడా అదే సమయంలో హాస్పిటల్ లో జబ్బుతో పడకలో ఉండినారు. కాబట్టి నేను ఎక్కువగా మా మామను, నాన్నను చూడడానికి వెళ్ళేదానను. మా మామ గారు నన్ను ఆంధ్రక్రైస్తవ కీర్తనలలో ఆయనకు నచ్చిన పాట చెప్పి పాడమనేవారు. బైబిలు చదివించేవారు, ప్రార్థన కూడా చేయించేవారు.

ఒక దినాన నా అంతటి నేనే "స్తోత్రము చెల్లింతును - స్తుతి స్తోత్రం చెల్లింతుము" అనే పాట పాడినాను. ఆ పాట మా మామగారికి చాలా నచ్చింది. కమలాంటి, జయాంటి ఆ దినం సాయంత్రం వెళ్లినపుడు ఉదయం పాప పాడిన పాట చాలాబాగుందమ్మా, ఆ పాట పాడమని చెప్పినారని కమలాంటి చెప్పినారు. నాకు ఆ విధంగా ఆత్మీయంగా మా మధ్య దిన దినానికి అనుబంధం వృద్ధి చెందినది. నేను కూడ ఆత్మీయంగా బలం పొందినాను. మా మామ గార్కి ఇష్టమైన ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు

1. యేసు నన్ను ప్రేమించినావు - పాపినైన నన్ను ప్రేమించినావు.
2. ఘనమైన క్రీస్తు కృపను కనుగొంటినపుడు
3. సీయోను పాటలు పాడుచు సీయోను వెళ్ళెదము,
4. కరుణ పీఠము జేరరే

వై.యస్.లక్ష్మి

# నాన్న - మేరుపర్వతం
# అమ్మ - ధీరవనిత



**వై.యస్. మనోహర రెడ్డి**
ఐదవ కుమారుడు - పులివెందుల

**మా** నాన్న గారితో నా అనుభవాలు పంచుకొనే ముందు, మాకు స్నేహం, ఆప్యాయత, ప్రేమ పంచిన మా మాతృమూర్తి గురించి మొదటిగా చెప్పుకోవాలి. మా బాల్యం గురించి, మా భవిష్యత్తు గురించి, మా ఆలన, పాలన గురించి ఎంతో శ్రమించే అమ్మను చూసి మాకు ఎప్పటికీ ఆనందంగా ఉంటుంది. మా ఆదర్శ కుటుంబంలో అమ్మ పాత్ర అజరామరము. ముఖ్యముగా మా అమ్మ నాపై కురిపించిన ప్రేమ నేనెప్పటికీ మరువలేను. **ఆ కాలంలోనే అంటరానితనాన్ని రూపుమాపాలని మాకు బోధించిన మహాసాధ్వి, ఆచరించి చూపిన ధీరవనిత మా అమ్మ.**

**ఇక మా నాన్నగారి గురించి చెప్పాలంటే మేరు పర్వతము లాంటి వాడు, కష్టాలు, అవాంతరాలు ఎన్ని ఎదురైనా నమ్మిన సిద్ధాంతానికి తాను బలైపోయినా మొక్కవోని విశ్వాసముతో ముందుకెళ్ళిన ధీరుడు మా నాన్న. స్వచ్ఛతకు, ఆత్మ విశ్వాసానికి, నాణ్యతకు, నమ్మకానికి పెట్టింది పేరు మానాన్న. అలాంటి నాన్నను పొందిన మా జీవితము చరితార్థము.**

నాన్నగారి గురించి పుస్తక ప్రచురణ చేయాలనే తలంపు మా అన్నగారికి కలిగి, అందులో మా అనుభవాలు కూడా కొన్ని జత చేయమని మా అన్న వై.యస్.ప్రకాశ్‌రెడ్డి గారు కోరినప్పుడు, నాన్నతో నా అనుభవాలు పంచుకొనే అవకాశం కలిగినందుకు నాలో కలిగిన సంతోషం వర్ణణాతీతం. నాన్న గురించి ఈ పుస్తకములో నా అనుభవాలు కొన్నైనా పంచుకొనేందుకు అవకాశం కలిగించిన మా అన్నగారికి కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను.

నా మీద మా నాన్నగారికి బాగా చదవగలనని గట్టి నమ్మకము ఉండేది. నన్ను యం.బి.బి.యస్. చదివించే ప్రయత్నము చేశారు. మా అన్న వై.యస్.ప్రకాశ్

రెడ్డి గారు కూడ నన్ను యం.బి.బి.యస్.లో చేర్పించాలని చాలా ప్రయత్నము చేశాడు. కానీ అప్పటి మా ఆర్థిక పరిస్థితి, మా చదువులను, పెళ్ళిలను శాసించాయి. నాన్న కోరిక నెరవేర్చలేక పోయాను. నాన్న మనసెరిగిన నేను ఎలాగైనా ఎప్పటికైనా, మా కుటుంబంలో నుంచి కనీసం ఒకరినైన యం.బి.బి.యస్. చదివించాలనుకొన్నాను. నా చిన్న కుమారుడు వై.యస్.అరుణ్ కుమార్ రెడ్డి నాలోని తపనను, మా నాన్నగారి కోరికను నెరవేర్చగలిగినాడు.

నా బాల్యంలో నాన్న గారితో ఎక్కువగా పనుల వద్దకు వెళ్ళేడివాడిని, నాన్న గారు పనిలో దైవత్వము చూపేవారు. ఒకసారి ఒక్క నిర్ణయానికి వచ్చాక వెనక్కి తగ్గేవారు కాదు. నాన్న గారికి 1976-77లో రేణిగుంట - బాలపల్లెలో ఒక రైల్వే కాంట్రాక్టు పని వచ్చింది. మారిన పరిస్థితులవల్ల ధరలు తీవ్రముగా పెరగడము, డీజిల్ ధరలు దాదాపు రెండింతలు కావడము వల్ల ఆ కాంట్రాక్టులో విపరీతముగా నష్టమువచ్చే పరిస్థితి అని ముందే తెలిసినా ఇచ్చిన మాటకు కట్టుబడిన వాడైన మా నాన్న మా ఆస్థి మొత్తము అమ్మి ఋణములను తీర్చుటకు వెనుకడుగు వేయలేదు. ఆ కాంట్రాక్టు పని జరుగుచుండగా ఒక రోజు నాకు జ్వరము వచ్చినది. ఆ రోజు ఉదయం కూలి వాండ్లను పనిలోకి పెట్టి నేను టిఫిన్ చేయడానికి రూములోనికి వచ్చాను. అప్పుడే అక్కడకు వచ్చిన నాన్న పనిమీద అశ్రద్ధ చూపించావని, రేపటి గురించి ఏర్పాట్లు చేయలేదని తీవ్రంగా మందలించారు. కాని నా జ్వరం తీవ్రత వల్ల మరుసటి రోజు కావలసిన ఇసుక, కంకరు విషయం గమనించలేక పోయాను. మరుసటి రోజు విషయము తెలుసుకున్న నాన్న పనివద్ద తీసుకొనవలసిన జాగ్రత్తలు, పని చేయించాల్సిన విధానం నాకు బాగా చెప్పారు. అప్పుడు నాకు చాలా సంతోషము అనిపించింది. మా నాన్న గారు నా భవిష్యత్తు కొరకు ఈ సలహాలను ఇచ్చారనిపించింది.

నేను 1979 ఏప్రిల్ నెలలో పులివెందులలో వర్కుషాపు పెట్టాను. (మొదట్లో నా నిర్ణయాన్ని మా నాన్నగారు ఒప్పుకోలేదు) నాన్నగారు, మా మామ సి.వి. సుబ్బారెడ్డి గారు చాలా బాగా సహకరించినారు. అయితే మా నాన్నకు నేను వర్కుషాపు పెట్టడం నచ్చలేదు. నన్ను వైద్యునిగా చూడాలన్నది నాన్నగారి కోరిక. నాన్నగారు మా వర్కుషాపు

పనితీరును గమనించి నన్ను అభినందించారు. ఇంతమంది పనివారికి ఉపాధి కల్పించిన నువ్వు ఐ.టి.ఐ. ఒక స్కూలు పెట్టి పేదలకు ఉచితముగా విద్య నేర్పించమని కోరినారు. అప్పటి మా ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా నేను నాన్న ప్రతిపాదనలను నిరాకరించాను.

అయితే కాలక్రమేణా నాన్నగారి మాటలు పదే పదే నాకు గుర్తుకు వచ్చేవి. అప్పటినుండి పేద పిల్లల చదువు కొరకు సహాయం చేయడం అలవాటుగా, బాధ్యతగా తీసుకొన్నాను.

నాన్న గారు తన కుటుంబం, తనవారి గురించే కాక ఇతరులను గురించి, వారి ఇబ్బందుల గురించి కూడా ఆలోచించేవారు, ఒకసారి మా నాన్న గారితో కలిసి ధర్మవరంనకు కారులో బయలుదేరాను. కదిరి ఘాట్‌లో మూడవ మలుపు వద్ద ఒక బండరాయి రోడ్డు మీద ఉండినది. ఆ కాలంలో లారీలు ఘాట్ రోడ్డులో సరిగ్గా ఎక్కలేక వాటిని టైర్ల క్రింద పెట్టుకొని ఘాట్‌ను ఎక్కించేవారు. వెంటనే నాన్న గారు డ్రైవరును కారు ఆపమని చెప్పి, నన్ను దిగి ఆ రాయిని తొలగించమని చెప్పారు. అలాగే ఘాట్ మలుపులలో ఉన్న రాళ్ళను నాతో తీయించారు. **ఆ రాళ్లవలన మా కారుకు ఎటువంటి ఆటంకము లేకున్నా, ఇతరులకు ఆ రాళ్లతో సమస్య రాకూడదని దూరదృష్టితో ఆ పని నాతో చేయించారు. నాన్న గారి మనసెరిగిన నేను చాలా సంతోషపడ్డాను.**

1993 జూలై నెలలో నాన్న గారికి అకస్మాత్తుగా ఆరోగ్యము క్షీణించింది. హైదరాబాదునకు తీసుకొని వచ్చారు. అప్పుడు నేను హైదరాబాదులోనే ఉన్నాను. ఆ రోజు “మెడ్విన్ హాస్పిటల్”లో నాన్నగారికి వీపు నుండి నీరు తీసేటప్పుడు ఆయన పడిన బాధ నేను చూడలేకపోయాను. ఇప్పుడు కూడా ఆ సంఘటన చాలాసార్లు గుర్తుకొస్తుంది.

నాకు ఇప్పుడు కూడా అనిపించేది ఒక్కటే – మా నాన్నగారు యేసుక్రీస్తును నమ్మి పదిమందికి యేసుక్రీస్తును గురించి గొప్పగా బోధించినప్పటికిని, ఆయనకు అలాంటి పరిస్థితి రావడము ఏమిటని? మా నాన్నగారు తరువాత పులివెందులకు వచ్చి ఇక్కడ గంగిరెడ్డి బావ, సుగుణక్క దగ్గర ట్రీట్‌మెంట్ తీసుకొంటూ, కొన్ని

నెలల తరువాత అంటే 1993 నవంబరు 14వ తేదిన (ఆదివారం) పరమపదించి నారు. ఆ కొద్ది కాలములో మా నాన్న గారికి కొంతైనా సేవ చేసే భాగ్యము కలిగినందుకు ఎంతో సంతోషంగా ఉంది.

మా అమ్మ నాన్నలకు ఎక్కువగా సేవ చేసే భాగ్యము నాకు కలుగలేదు. మా అమ్మ నాన్న మా తమ్ముడు దగ్గరే ఉండేవాళ్ళు. ఒకసారి వారిద్దరు మా ఇంటికి వచ్చి మేము ఇంక ఇక్కడే ఉంటామని అన్నారు. అమ్మ నాన్నకు సేవ చేసే భాగ్యము వచ్చిందని అనుకున్నాను. కాని ఆ మరుసటి రోజే వాళ్ళిద్దరు మళ్లీ మా తమ్ముని దగ్గరకు పోయినారు. అప్పుడు చాలా బాధపడ్డాను. కాని నా బాధ కంటే వాళ్ళ సంతోషమే ముఖ్యం కాబట్టి దాన్ని గురించి అంత ఎక్కువగా పట్టించుకోలేదు. అయితే మా తమ్ముడు అమ్మ నాన్నలను బాగా చూసుకునేవాడు. నిజంగా అమ్మ నాన్నలు నా దగ్గర ఉన్నా అంత బాగా చూసుకోలేనేమో అని అనిపించింది. ఇప్పుడు నాన్న చనిపోయిన తరువాత కూడా అమ్మ మా తమ్ముడు "జోసఫ్ రెడ్డి" దగ్గర చాలా సంతోషముగా ఉంది.

**మా నాన్న గారు అందరిని ప్రేమించడము నేర్పించారు. పేదలకు, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం, నమ్మివచ్చిన వారికి అండగా ఉండడం, కష్టపడి బ్రతకడము నేర్పించారు. బైబిల్ చదవడము నేర్పించారు. ప్రార్థన చేయడము నేర్పించారు.**

నాన్నగారు ఎంతో శ్రద్ధగా మాకు నేర్పించిన ఆధ్యాత్మిక భక్తి జీవితంలో కొనసాగాలని కోరుకుంటున్నాను. ఇదే మేము ఆయనకు ఇవ్వగలిగిన నిజమైన బహుమానం.

వై.యస్.మనోహర రెడ్డి

# నిత్య ప్రార్థనాపరుడు!

**వై.యస్. జోసఫ్ రెడ్డి**

కనిష్ట కుమారుడు - పులివెందుల



**నా** పేరు వై.యస్.జోసఫ్ రెడ్డి, ఆరు మంది అన్న దమ్ములలో అందరికన్నా చిన్నవాణ్ణి. నేను చదువు చాలించిన కొద్ది రోజులకే పెద్దలు నిర్ణయించిన ప్రకారం మా పెద్దక్క గారి కుమార్తెను వివాహమాడాను. తర్వాత మాకు ఇద్దరు కుమార్తెలు మీన, వీణ జన్మించారు. పెద్దమ్మాయికి పెండ్లి చేసినాను. వారు అమెరికాలో ఉన్నారు. చిన్నమ్మాయి హైదరాబాద్‌లో చదువు కుంటున్నది. మా పెళ్ళి అయిన కొద్ది రోజులకే అన్నదమ్ము లందరము వేరుగా ఉంటున్నాము. అందరికంటే చిన్న వాణ్ణి అని అమ్మ నాన్న ఇరువురు నా వద్దనే ఉంటారు. నాన్న గారి సంరక్షణలోనే పుట్టింది మొదలు కొని వారిని విడిచి ఉండలేదు. వారు కూడ చిన్నవాణ్ణి అని నన్ను ప్రేమతో చూచుకొనేవారు. ఏదైనా సలహా ఇచ్చినా కూడా దాన్ని గౌరవించేవారు.

నాన్న గారు నిత్యం ప్రార్థన జీవితం గడిపేవారు. ఆయన నిత్యం ప్రార్థనలో ఉన్నా అప్పుడప్పుడు ఆయన పడే శ్రమలు కష్టాలు చూచి కొన్ని పర్యాయములు నాన్న గారితో ఇదే విషయం అడిగినాను. నిత్యం ప్రార్థనలు చేస్తుంటారు మనకెందుకు కష్టాలు వస్తాయి అని  అడిగినప్పుడు ఆయన ఇచ్చిన సమాధానం ఒక్కటే - "అన్ని మనకు అనుకూలంగా ఉండవు, దేవుని సృష్టిలో సుఖము, కష్టము రెండు వుంటాయి. కొంత మందికి కొన్ని ఎక్కువగాను, కొంతమందికి కొన్ని తక్కువగాను ఉంటాయి. అందువల్ల దేవున్ని మనము ప్రశ్నించగలమా?" అని అనేవారు.

ఇప్పుడు ఆయన మరణించి దాదాపు 17 సం॥లు అయినా అమ్మ నాతోనే వుంది. అందువల్ల ఆయన కూడ మా వద్దే ఉన్నారన్న అనుభూతితో జీవిస్తున్నాము. అందరిని గౌరవించమనేవారు. ఏ రోజు పని ఆ రోజే చేయాలని చెప్పేవారు. ఎవరికైనా సమయం ఇస్తే ఆ సమయం తప్పక పాటించేవారు. క్రమం తప్పక గుడికి వెళ్లడం, కుటుంబ ప్రార్థన చేయడం తప్పక పాటించేవారు సాయంత్రం ఆర్.ఆర్.కె. మూర్తి గారి రేడియో ప్రసంగం వినడం తప్పని సరిగా చేసేవారు.

*వై.యస్. జోసఫ్ రెడ్డి*

# మా భక్తికి మూలం

**వై.యస్. భారతి**

W/o వై.యస్.జగన్మోహన్ రెడ్డి, M.P.

పులివెందుల



**నా** పేరు పెట్టింది కొండారెడ్డి తాతగారు. నేను మరీ చిన్నగా ఉన్నప్పుడు (తాత వాళ్ళు Joint Familyగా ఉన్నప్పుడు) అందరు కలిసి తాతతో Family Prayer ప్రతి రాత్రి చెయ్యడం గుర్తు. నేను చిన్నప్పుడు బైబిల్ చదవటం ఆయనే మొదలు పెట్టించారు. కీర్తనలు, సామెతలు చదవమని చెప్పారు.

నేను hostel లో ఉన్నప్పుడు నాకు దేవుని గురించి letters వ్రాసేవారు. నేను కూడా నాకు దొరికిన దేవుని booklets ఆయనకు పంపేదాన్ని. అది ఆయనకు సంతోషం ఇచ్చేది అనుకుంటా. **ఆయన పిల్లలు, పిల్లల పిల్లలు దేవునికి దగ్గరగా జీవించాలని ఆయనకు ఎంతో ఇష్టంగా ఉండేది. ఆయన ఉన్నంతవరకు Church కి మేము ఆయనతో వెళ్ళే వాళ్ళము. పిల్లలందరిని ఆయన కారులో ఎక్కించుకొని Church కి తీసుకెళ్ళేవారు**

నన్ను, మా తమ్ముడిని Bangalore లో hostel లో చేర్పించడానికి school entrance test కు ఆయనే తీసుకెళ్ళారు. అప్పుడు మాకు చాలా books కొనిచ్చారు.

తాతగారు చాలా panctual గా ఉండేవారు. ఏ పని అయినా time ప్రకారం చెయ్యడం ఆయనకు అలవాటు. ఎంత panctual అంటే ఆయనను చూసి మనము time set చేసుకోవచ్చు. ఏదైనా మితంగా ఉండేవారు. ఏదైనా ఇష్టం అని ఒక్క మెతుకు కూడా ఎక్కువ తినరు. చాలా మితంగా మాటలాడే వారు కూడా. చాలా balanced గా ఉండేవారు. తన కంటే గొప్పవారితో నైనా తనకంటే తక్కువ వారితోనైనా తన తోటి వారైనా ఎవరితోనైనా ఒకేలాగా ఉండేవారు. **దేవుని కోసం ఎక్కువ time కేటాయించేవారు. Radio లో దేవుని వాక్యం వినటం కాని, early morning Bible చదువుటలోనూ ప్రార్థన చెయ్యటంలోనూ ఎప్పుడు తప్పేవారు కాదు.**

**Simplicity అంటే ఆయనకు ఎంతో ఇష్టం.** నాతో ఒకసారి చెప్పారు. cotton బట్టలు వేసుకుంటే బాగుంటుందని. గొప్ప గొప్ప పనులు చెయ్యాలి అని చెప్పలేదు కాని గొప్పగా ఉపయోగపడాలని చెప్పారు. నా 10th exams అయిపోయిన తర్వాత teacher అయితే ఎంతో మంది పిల్లలను మంచి మార్గంలో నడపవచ్చు అని చెప్పారు.

Cancer తో అనారోగ్య పాలైనంత వరకు Contract పనుల్లో, తోట పనుల్లో, Construction పనుల్లో చూసుకునే వారు. ఖాళీగా కూర్చొని ఉండటం ఆయనకు ఇష్టం ఉండేది కాదు at the same time workaholicగా ఉండే వారు కాదు.

మా మామ గారు (Dr. Y.S. Rajasekhar Reddy garu) 1st election సందర్భంలో తాతగారి (ఆయనకు పెద్దనాయన) దగ్గరికి వెళ్ళినప్పుడు ధైర్యము కలిగి నిబ్బరంగా ఉండాలని చెప్పి యెహోషువ 1వ అధ్యాయం చదివి prayer చేసి పంపినారని మా మామ గారు మాకు 2-3 పర్యాయములు చెప్పినారు.

ఇన్ని గొప్ప లక్షణాలు కలిగిన కొండారెడ్డి గారి మనవరాలిగా ఉన్నందుకు, ఆయనలోని కొన్ని సుగుణములైన దేవుడు నాకు అనుగ్రహించాలని కోరుకుంటున్నాను.

**వై.యస్.భారతి**

ఫలించే కొమ్మనే కత్తిరిస్తారు
ఆ కొమ్మే మరిన్ని ఫలాలనిస్తుంది
నీ ఆనంద జీవితం కూలిపోయిందా
నీ ఆశలు అడియాసలైనాయా

నీ కలలు, కోరికలు, ఆశయాలు నశించి
అణగారిపోతే ఆనందించు. - ఇది దేవుని పనే
ఆయన చేతుల్లో కత్తెర ఉన్నది
కొంత ఫలించిన నీ జీవితం మరింత
ఫలభరితమవుతుంది.

# My Grand Father

**Dr. E.C.Dinesh Reddy**

*Pulivendula*



The first thing I remember about my grand father was when I was probably 2 years old. It was raining pretty hard and I was standing outside the house in the verandah when a loud thunder got me screaming. Tata who was inside the house alongwith some other people was the first to rush out and hold me up.

He was the one who took bujji and myself to Bangalore to write the entrance and was there to see us on quite a few times when we were in the hostel. There are many such further instances I can remember when he was there with us.

He was there when the hospital old building was being renovated and the new building was being built. We had a great number of occasions to meet and get to know him well.

He as a man of integrity, character and credibility. He was a man of God. Always exhorting us to get to know God better. How God had been there through every step in life. It has made a difference in my life. Getting to know God right from my young age has been because of my grandfather.

There are mnay things I could learn from him and I hope I do.

***Dr. E.C.Dinesh Reddy***

# స్థితప్రజ్ఞుడు!

**మాధవి పాల్ రెడ్డి**

వై.యస్.ప్రకాశ్‌రెడ్డి గారి చిన్న కోడలు

Atlanta - U.S.A.



ఎవరూ పరిపూర్ణులు కారు. కొండారెడ్డి తాత లాంటి వారు మాత్రమే దేవుని ఆసరాతో పరిపూర్ణతనకు ప్రయత్నించి సాధిస్తారు. అనుభవం లేని నేను కొంతకాలం ఆయన సమయపాలన, నిజాయితీ, క్రమశిక్షణను చాధస్తంగా అనుకొని చిన్నగా నవ్వుకోవటం గుర్తు. ఓ సమస్య పరిష్కారంలో రెండు గంటలు తాతతో మాట్లాడటం ఆయన స్థితప్రజ్ఞతను తెలియజేసింది. ఆ గురుత్వమే నా బిడ్డకి ఆయన పేరు పెట్టుకోవడానికి కారణమైంది.

**మాధవి పాల్ రెడ్డి**

*నమ్మికలో నిలకడగా ఉండు*
*సహనపరుడే జయిస్తాడు*
*క్రీస్తును ధరించినవాడు*
*నింగీ నేలా పడిపోయినా నిలిచే ఉంటాడు*

*ఆవేదన ఎంతో కాలం ఉండదు*
*మట్టి కలసిన ఆశ మళ్ళీ పల్లవిస్తుంది*
*తుఫాను నిమ్మళించాకే అరుణోదయం*
*సిలువ పథము పరలోకానికి బాట*

*రాజ్యం తండ్రిదే నమ్మండి*
*హృదయమా, స్థిరంగా ఉండు.*
*నీవు నిశ్చలంగా ఉంటే*
*నీ అంతరంగంలో శాంతి నిండుతుంది*

# నా తొలి గురువు

**Manjula Sarvotham**

వై.యస్.ప్రకాశ్ రెడ్డి గారి కుమార్తె

Bangalore



**మా** తాతగారైన శ్రీ వై.యస్.చిన్నకొండారెడ్డి గారి వద్ద పెరగటం వలన ఆయన జీవనశైలిని గమనిస్తూ నేను నేర్చుకొన్న పాఠాలు అనేకం.

B.Sc., డిగ్రీ పూర్తి అయిన తరువాత M.Sc. చేస్తానని తాతగారితో ప్రస్తావించినప్పుడు, బి.ఇడి. చేసి టీచర్‌గా పదిమందికి చదువు చెప్పు అని సలహా ఇచ్చారు. అప్పట్లో టీచర్‌గా వెళ్లటం ఏంటని నిరాకరించినప్పటికీ పి.జి.కి వెళ్ళిన



Asbestos Mines లో కార్మికులకు వస్త్రదాన కార్యక్రమములో వై.యస్.చిన్నా కొండారెడ్డి గారి దంపతులు (ఎడమవైపు నుండి) కుమార్తె శ్యామలా వీరారెడ్డి గారు, శ్రీమతి వై.యస్.పద్మావతి గారు, వెనుక వై.యస్.ప్రకాశ్‌రెడ్డి గారు, కుమారులు మరియు కుమార్తె మంజులా సర్వోత్తమ రెడ్డి

తరువాత బి.ఇడి. చేసి ఒక స్కూలును నడిపి, వందల మంది విద్యార్థిని విద్యార్థులకు బోధించి అబ్బ కోర్కెను నెరవేర్చగలిగాను. నాలోని సామర్థ్యాన్ని గమనించి అబ్బ (తాతగారు) అలా సలహా ఇచ్చారేమో? అందుకే అంటారు "పెద్దల మాట పెన్నిధి మూట" అని.

బైబిల్ పాఠాలలో ఎన్నో సూక్తులతో జీవితం గురించి వివరించటమే కాకుండా మా కందరికి ఒక మాదిరిగా నిలిచిన గొప్ప వ్యక్తి. "Work is worship", 'Time & Tide waits for none', 'Simple living high thinking', 'cleanliness is Goldness' లాంటి అబ్బ నేర్పిన సూక్తులు నా జీవితానికి మార్గదర్శకాలు.

**Punctuality లో మనకు అప్పగించిన పని ఎంత కష్టతరమైనా భక్తి శ్రద్ధలతో ఇష్టంగా చేయటం, ఇతరులకు చేతనైన సహాయం చేయటం వినయ విధేయతలు కలిగివుండటం కష్టంలోను, సుఖంలోను దేవుణ్ణి తలచుకోవటం లాంటి జీవిత పాఠాలు నేర్పిన నా తొలి గురువుకు నా జోహార్లు. ఆయనకు మనవరాలినైనందుకు గర్విస్తున్నాను.**

He is not merely a man of words instead he is a man of action.

*Manjula Sarvotham*



Asbestos Mines లో కార్మికులకు సమాజిక సేవాకార్యక్రమములో
వై.యస్.చిన్నా కొండారెడ్డి గారి దంపతులు,
కుమారుడు శ్రీ వై.యస్.ప్రకాశ్‌రెడ్డి గారు.

# TRUE CHRISTIAN

**F.C.S. PETER,** (R&B, Retd Chief Engineer)

Nephew of Y.S.C. Konda Reddy



1) Just as Israelites had patirarchs like Abraham, Isaac and Jacob, Sri Y.S.Chinna Konda Reddy is one of the patriarchs of all our families.

Though he is second son born to our main patriarch (late) Sri Y.S. Venkata Reddy, he was the elderly man in his *eva* from our childhood, he was our mentar, guide and his life was an inspiration to all of us.

**2) It was his father (late) Sri S. Venkata Reddy, whom God choose before the foundations of earth and who embraced christ. The faith on christ which first dwelled in him had passed on to his son Sri Y.S.Chinna Konda Reddy.** along with faith in Christ, the grate love of Christ was shed in his heart. It was with charity and Love that he did all things. The motive force behind all he did was love. It made him to fulfil the law of Christ of bearing burdens of other.

As a family and as an individual we experienced his love in many occasions. When my father died, it was he, who willingly came forward to pay our college fees and hostel charges. When my father was in financial problems and about to sell his property, it was he, who came to the rescue of my father.

**He was a real and true Christian, having walked in the foot steps of his saviour Lord Jesus Christ.** In the Christendom there are many, who proclaim themselves as Christians. They say that they are Christians and say that they have fellowship with God. But in practice, they walk in darkness.

But Sri Y.S.Chinna Konda Reddy is a true son of God, being upright both in his heart and in his walk. He had no guile, no hypocrisy, no fraud in his business activity. **Having worked as a senior Civil Engineer in Government, I knew the high quality that went into the works executed by him. The works executed by him many decades ago, still stand as monuments.** He was faithful to God in all his activities. He was faithful to God, faithful to his family and faithful to relations and faithful in his work. In Nehemia 7:2., Bible testifies about a man called Hanani - "He was a faithful man and feared God above many". This applies to Sri Y.S.Chinna. Konda Reddy also. God would have definitely invited him with stretched out hands when he entered heaven and said "Well don faithful and good servant. You have been faithful in all things I entrusted you and I will make the rules in many things".

*F.C.S. PETER*

(R&B, Retd Chief Engineer)

Nephew of Y.S.C. Konda Reddy

Hyderabad

*... ఆయన ఆకాశమునుండి మీకు వర్షమును,*
*ఫలవంతమైన ఋతువులను దయచేయుచు,*
*ఆహారమును అనుగ్రహించుచు,*
*ఉల్లాసముతో మీ హృదయములను నింపుచు,*
*మేలు చేయుటచేత*
*తన్నుగూర్చి సాక్ష్యములేకుండా చేయలేదు....*
*అపొ॥కా॥ 14:17*

# SOME REMINISCENCES

## *The late Mr. Y.S. Chinna Konda Reddy*

**- Mr. Vasanth D. Joseph**
Hyderabad

My remembrances of the late Mr. Chinna Konda Reddy go back to his Balapanur days, and my Pulivendla days. He and his parents were staunch friends of my parents, the late Rev. Y.Satya Joseph of Pulivendla more than anything else, that TCC period (1911-1946)has rightly been termed the golden age of Missionary Endeavour. This was the age in which men and women had dedication, which had no place for greed.

One of the fundametal features of the Christian faith is trust,for that is the basis of love and not faith or hope.What Saint Paul is bidding us to do, in I Cor Chapter 13, is to ignore what happens between us, and to trust Jesus Christ our Lord in all matters. This is exactly what Mr. Chinna Konda Reddy had the courage to do.

While I know that most of us do not have the habit of writing letters, the late Mr. Y. S. Chinna Konda Reddy did write regularly to my father, who, along with my mother were sent out to Papua New Guinea as on S.I.U.C., missionaries and later as C.S.I., missionaries. In this regard, it can be seen I think that the late Mr. Chinna Konda Reddy could have had a vision of Christ, somewhat similar to Mark 12:29-31, and learnt to try and walk in His footsteps.

Mr. Sandinti Venkat Reddy, himself had no problems with his son Mr. Chinna Konda Reddy, what was common to father and the second of his five sons and five daughters Venkat Reddy family's interest is to improve themselves in living a Christian life. The late Y. S. Chinna Konda Reddy was a bright star in this firmament, teaching others the elements of salvation.

In the matter of a roof for the Pulivendula Church building programme of the late Rev.Y.Satya Joseph, excellent tough and solid wood had to be found in 1946. Mr. Y.S. Chinna Konda Reddy, being a contractor by profession, suggested that the best wood was "innumaddi" from the forsets of Ballarsha in Maharashtra. Not only that, he took an advance of Rs. 2000/- and returned Rs. 500/- of it to Mr. Y.S. Satya Joseph, soon after the deal was completed. There, Rs. 500/- was a very big sum in 1946 and **Mr..Chinna Konda Reddy deserves full credit for finishing the Pulivendula Church building,** after the Josephs left for Pupua New Guinea in November, 1946.



స్వర్గీయ రెవ.సత్యజోసఫ్ గారు

For Christians, letters are important. After the Gospels, the importance of the epistles in the New Testament need not be stressed, but studied. **The later Mr. Chinna Konda Reddy whole heartedly studied The New Testament from cover to cover and may God bless his soul.**

The late Y.S. Chinna Konda Reddy appeares to be a person of St.Peter's caliber, who slipped and fell, but never faild to get up until he reached his Master.

His message, to us of today, is undoubtedly. "Be alert, standfirm in the faith. Be brave be strong" (I Corinthians 16:13).

*Mr. Vasanth D. Joseph*

# COMMITTED CHRISTIAN

**Rt. Rev.Dr. C.B.M. Frederick**
Bishop in Rayalaseema (Retd),
Church of South India,
Gooty - 515401



I am happy to say a few words about late Y.S.C.Konda Reddy Garu. I am happy the locals at Pulivendula are writing a brief biography of him which shall be a great witness to our Lord. Before I became the Bishop of the Diocese I was in-charge of Pulivendula Division for about 11 Months. During that period I used to meet him quite often at the worship services and at his home. My late father Sri. Ch. Jacob used to tell about Y.S. families specially about late Y.S.Venkata Reddy and his sons late Y.S.C. Konda Reddy and Y.S. Raja Reddy. They were responsible for constructing our mission. High School buildings at Gooty as contractors. After I became Bishop I was in touch with many Y.S. families. They had been very good to me.

With my limited contacts and association I say the following words about late Y.S.C.Konda Reddy.

He was a committed Christian. He belonged to Ex.L.M.S.Church background. He had highest respect for the congregational church traditions, theology and value. In his opinion the laity in the Church has equal responsibilities in the mission of the Church along with the clergy. He belived that all who trust in the Lord Jesus are equal irrespective of caste,creed, race or nationality. He never aspired for positions in the Diocese. He was a storng supporter of the Diocese silently. There was a terrible crisis in nineties in the Diocese. He had concern for the Diocese and used to advise and guide the diocese without the least fear of church authorities.

He led a very simple but very appealing life. He had vistas of Biblical knowledge. He was not only a philosopher but lived his Christian philosophy.

**The Y.S. families are the first converted Christians from Reddy Community in Kadapa District. Late Y.S.C. Konda Reddy was a remarkable Christian in that families and lived an exempliary life. We praise God for his values and life.**

The impact of the faith of late Konda Reddy can be in his family members specially with Mr. Y.S.Prakash Reddy. When I see him immediately his late father Konda Reddy comes to my mind.

God bless all Y.S. Families, may His soul rest in peace.

*Rt. Rev. Dr. C.B.M. Frederick*
**Bishop (Retd).**

యేసుక్రీస్తు ఎంత గొప్పవాడంటే –
ఆయన దేవుని కుమారుడు, దేవుని ప్రతినిధి.
ఎలాంటి దోషములేనివాడు అయినా అతనిని సిలువవేసారు.
ఆయన భగవత్ చైతన్యాన్ని వ్యాపింపచేయాలనుకున్నాడు.
మేము ఆయనను గుర్తించి
భగవంతుని ప్రతినిధిగా, సర్వవిధాలా గౌరవిస్తాం.
నిశ్చయంగా అతను భగవంతుని ప్రతినిధే.
అందువల్ల మేము యేసుక్రీస్తు ప్రభువును
ఆరాధిస్తాం – అంజలి ఘటిస్తాం.

– ఆత్మ సాక్షాత్కార శాస్త్రం

# చిరస్మరణీయుడు

**రెవ. బి. ప్రభాకర రెడ్డి**
రాయలసీయ గాస్పల్ మినిస్ట్రీస్ ట్రస్ట్(రి), అనంతపురం



సన్మాన పాత్రులు, పితృ సమానులైన శ్రీ చిన్నకొండారెడ్డి గారిని గూర్చి నా మనసులోని అభిప్రాయాన్ని తెలియజేసే అవకాశాన్ని నాకిచ్చిన మా ప్రియమైన ప్రకాశ్‌రెడ్డి అన్నగారికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

సనాతాన భారతీయ సాంప్రదాయ కుటుంబంలో జన్మించిన నేను, యవ్వన ప్రాయంలో, నిజదేవుడైన యేసు ప్రభుని స్వరక్షకునిగా అంగీకరించి, ఆ మహాదేవుని పిలుపునుబట్టి ఆయన పవిత్రమైన పాదసేవకు అంకితం అయ్యాను. 25 సం॥రాల క్రితం యౌవ్వనస్థునిగా దేవుని పరిచర్య ప్రారంభించిన తొలిదినాలలో నన్ను అందరికంటే ఎక్కువగా ప్రేమించి, దేవుని సేవకై నన్ను అత్యంత అధికంగా ప్రోత్సహించిన వారు శ్రీ వై.యస్.చిన్నకొండారెడ్డి గారు. ప్రభువు సేవలో ఉన్న నన్ను నా బంధుమిత్రులు విడిచిన ఆ దినములలో నన్ను ఒక తండ్రిలా ఆదరించి, వెన్నుతట్టి ప్రోత్సహించి, ఆత్మీయంగాను, ఆర్థికంగాను వారు చేసిన ఉపకారములను నేను ఎన్నటికీ మరువలేను.

నేను 1986,87,88,89 సం॥రములలో చిన్నకొండారెడ్డి గారితో కలిసి వారానికి ఒకసారి పులివెందుల పరిసర గ్రామాలకు వెళ్ళి సువార్త ప్రకటించేవారము. ఎక్కువగా మడూరు, బలపనూరు, బెస్త వారిపల్లె మరియు చుట్టుప్రక్కల గ్రామాలకు వెళ్ళి సువార్త ప్రకటించేవారము.




రెవ. బి. ప్రభాకర రెడ్డి గారిచే స్థాపించబడిన రాయలసీయ గాస్పల్ మినిస్ట్రీస్ ట్రస్ట్ (రి), 1987 సం॥రంలో ప్రథమ వార్షికోత్సవసభకు ముఖ్య అతిథిగా వై.యస్.చిన్నకొండారెడ్డిగారు విచ్చేసినప్పటి దృశ్యం.

ఆ దినములలో పులివెందులలో నిర్వహించిన సువార్త సభలకు నన్ను అనేక సార్లు వాక్యోప దేశకునిగా చిన్న కొండా రెడ్డి గారు, పురుషోత్తమ రెడ్డి గారు ఆహ్వానించారు.

నేను పులివెందుల వెళ్ళిన ప్రతిసారి కొండారెడ్డిగారి ఇంటికి వెళ్ళేవాడిని. ప్రతిసారి కొండారెడ్డిగారే ఇంటి వద్ద ప్రేమతో భోజనం వడ్డించేవారు. వారు ఎంతో తగ్గించుకొని భోజనం వడ్డిస్తుంటే, సాక్షాత్తూ యేసుప్రభువే భోజనం పెడుతున్న భావన నాకు కలిగేది. రాయలసీమలోని అన్ని జిల్లాలలో అన్ని మండలాలో, గ్రామాలలో సువార్త ప్రకటించాలన్న రాయలసీమ గాస్పల్ మినిస్ట్రీస్ దర్శనాన్ని అర్థం చేసుకొని నన్ను ఎంతో ప్రోత్సహించేవారు.

1987 సం॥లో రాయలసీయ గాస్పల్ మినిస్ట్రీస్ ప్రథమ వార్షికోత్సవ మహా సభకు వారు ముఖ్య అతిథిగా విచ్చేసి వారి అమూల్య హస్తాల మీదగా **క్రీస్తు సుత్తి గీతావళి** అనే క్రైస్తవ ఆధ్యాత్మిక గీతాలు క్యాసెట్‌ను ఆవిష్కరించారు. వారితో మాకున్న అమూల్య అనుబంధాన్ని, వారి ద్వారా మేము పొందిన ఆధ్యాత్మిక దీవెనలను మాటలలో వివరించలేనివి, కలంతో వ్రాయలేనివి. వారు బైబిల్ గ్రంథంలోని క్రీస్తు ఉపదేశాన్ని సంపూర్ణంగా అనుసరించిన మహాభక్తుడని నేను మనసారా చెప్పుచున్నాను.

**రెవ. బి. ప్రభాకరరెడ్డి**



రెవ. బి. ప్రభాకర్ రెడ్డి గారిచే స్థాపించబడిన రాయలసీయ గాస్పల్ మినిస్ట్రీస్ ట్రస్ట్ వారిచే సిద్ధపరచబడిన "క్రీస్తు స్తుతి గీతావళి" ఆడియో పాటల క్యాసెట్‌ను శ్రీ వై.యస్.చిన్నకొండారెడ్డి గారి అమూల్య హస్తాలతో ఆవిష్కరిస్తున్న దృశ్యం.
*10 ఏప్రిల్ 1987*

# ఒక్క మాట

*"Faith come by  the hearing and hearing by the word of God".* Rom 10:17



## ఆచార్య ఆర్. ఆర్. కె. మూర్తి

సహోదరుడు వై.యస్.సి.కొండారెడ్డి గారిని నేను రెండు మూడు సార్లు కలుసుకున్నాను. వారి సాక్ష్యం విన్నాను. ఆయన్ను చూచాను. యేసుక్రీస్తును అంగీకరించడమే కాదు. యేసుకు నమ్మకమైన బలమైన సాక్షిగా జీవించిన ఉత్తమ క్రైస్తవుడు కొండారెడ్డిగారు. ఆయన సౌశీల్యం అందరిని ఆకర్షించింది. పులివెందుల ప్రాంతము ఆయన వ్యక్తిత్వ సౌరభవంతో పరిమళించింది.

స్వర్గీయ కొండారెడ్డిగారు క్రైస్తవ విశ్వాసపంథాలో తిన్నని మార్గంలో తన ప్రభువు అడుగుజాడల్లో నడిచారు (1913-1993). కొండారెడ్డి గారికి నా రేడియో ప్రసంగాలంటే ప్రాణం. ఆర్.ఆర్.కె. రచనలు అంటే నేను వ్రాసిన గ్రంథాలు ఆప్యాయంగా చదివేవారు.

పులివెందులలో వారి స్వగృహంలో అథితిగాయున్న జ్ఞాపకాలు నాకున్నాయి. సువార్తను హైందవ అగ్రవర్ణాల వారికి ఆకర్షణీయమైన విధానంలో చెప్పుతూ చూపటం వారి నైజమని నాకు తెలుసు. కీ॥శే॥ కొండారెడ్డిగారి కుటుంబాన్ని యేసు ప్రభువు ఆశీర్వదించి సాక్ష్యార్థమై నిలువబెట్టిన విధానం అందరికి ఆమోదయోగ్యమైంది. దైవకృప, శాంతి. అపొ.కా. 1:8.

క్రీస్తునందు సేవలో

**ఆచార్య ఆరార్కె మూర్తి**

శుభవార్త వక్త

హైదరాబాద్.

# క్రీస్తు తత్వం!

**వై. పాల్ రెడ్డి**
పులివెందుల



ప్రభువునందు అత్యంత గౌరవనీయులైన ఆత్మీయ తండ్రి స్వర్గీయ శ్రీ వై.యస్. చిన్న కొండారెడ్డి గారిని గురించిన సంక్షిప్త సాక్ష్యము.

మస్తిష్కం మత్తేభానికి సంబంధము ఏమిటి అన్నది లోక సామెత. ఆయనకు నాకు పోలిక అలాంటిది. ఆయనతో నా సహవాసము, ఆయనను గురించిన సాక్ష్యమును వ్రాయమని పెద్దలు పాస్టరు థియోఫిలస్ గారు, శ్రీ వై.యస్. ప్రకాశ్‌రెడ్డిగారు కోరడం ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగించింది.

1980 నుండి ఆయన మరణదినం వరకు తండ్రి కొండారెడ్డి గారితో నాకు ఉన్న సాన్నిహిత్యము, ఆత్మీయ బాంధవ్యము మరువరానిది. వారితో నా సహవాసము, ఆత్మీయ బాంధవ్యము ఆవగింజలాగా కొద్దిపాటిగా ఆరంభమై, మరింతగా బలపడి స్థిరపడి ఒకరిలో ఒకరంగా, ఒకరి ఆత్మీయతలో మరొకరం పరస్పరం ఆనందించగలిగేంత వరకు సాగింది.

వయోబేధాన్ని మరిచి, అంతస్తు బేధాన్ని విడిచి, ఆత్మీయతను గుర్తించి, అభినందించి ఆశీర్వదించే ఉదాత్తమైన భావికుడు స్వర్గీయ శ్రీ వై.యస్.సి. కొండారెడ్డి గారు. అది వారిలోని క్రైస్తవ సుగుణానికి మచ్చుతునక. ప్రభువైన యేసుక్రీస్తు సుగుణాలైన ప్రేమ, దయ, జాలి, కరుణ, దీనత్వము, ఆప్యాయత, అనురాగములను నిండుగా పుణికి పుచ్చుకున్న భక్తుడు.

దైవవాక్యమును వినమ్రంగా పఠించి, సగౌరవముగా పాటించిన దీనుడు. పనిలో పటిష్టత, ఆర్జనలో సముపార్జనలో ఆలంబన కలిగి అలుపు సలుపు ఎరుగని కష్టజీవి. వయస్సు పైబడినా అలసట పైబడినా చేయితట్టి వెన్నుతట్టి అవసరాలలో ఉన్నవారిని ఆదుకున్న ఆప్తుడు. మేలును కీడును, లాభమును నష్టమును సమానముగా ఎంచిన దీర్ఘదర్శి. తంత్రాలు, మంత్రాలు, కుతంత్రాలు కాకుండా సత్యమే నిత్యమని, సత్యమే జయము అని నమ్మిన సిద్ధాంతకర్త, శ్రీమంతులు వారు.

చిన్న కొండారెడ్డి గారు నిజంగా చిన్న కొండారెడ్డిగారే, తన దగ్గరకు వచ్చిన చిన్న పిల్లలను చూచి పరలోక రాజ్యం ఈలాంటి వారిది, మార్పు పొంది బిడ్డలవంటి వారైతేగాని పరలోకరాజ్యము చేరలేరనే ప్రభువు మాట ఆయన జీవితంలో కనబడుతుంది. ఆయన ఎత్తైన మనిషి. అందుకోలేనంత ఉదాత్తమైన ఆత్మీయ విలువలు, మానవ ధర్మాలు, ఆదర్శభావాలు, పరలోకపు అంచుల వరకు ఎదిగిన ఆత్మీయత. ఆయన ధరించే తెల్లటి నూలు వస్త్రాలు ఆయన పవిత్ర జీవితానికి సంకేతాలు. తినేది తక్కువ – ఇతరులకు పెట్టేది ఎక్కువ. ఆయన చుట్టు ఉన్నవారి కడుపులు నిండిపోతే ఆయన కడుపు చల్లబడుతుంది. స్వధర్మం కన్న పరధర్మం పరమోన్నతంగా భావించిన ధర్మబద్ధులు స్వర్గీయ శ్రీ వై.యస్.సి. కొండారెడ్డిగారు.

ఆయన భక్తి విశ్వాసాలు ఆచరణాత్మకమైనవి. ఆదర్శప్రాయమైనవి, అనుసరణీయమైనవి. మనుష్యుల మెప్పును కోరక, యుక్తినికాక భక్తిని కోరి, శక్తిని పొంది ముక్తిని చేరిన వారు స్వర్గీయ శ్రీ వై.యస్.సి. కొండారెడ్డిగారు. సుఖ సౌఖ్యాలకు దూరంగా ఉండి సామాన్యజీవితాన్ని గడిపిన సౌమ్యుడు. కళంకములేని హృదయంతో, నిండైన మనస్సుతో ఆప్యాయతలను పంచి పెట్టిన ఆత్మీయుడు. ఆయన ఇంటా, బయటా అందరి మన్ననలు ప్రశంసలు అందుకున్న అభినందనీయుడు.

"పనియే ఆరాధన, ఆరాధనయే పని" అన్న సూక్తిని ఆచరణలో పెట్టి ఆదివారపు ఆరాధనలో తప్పక ఉండే ఆదర్శప్రాయుడు. కలిమిలేములు కష్టసుఖాలు, ఇరుకు ఇబ్బందులను ఆనందంతో ఆస్వాదించి అలరించిన ఆశావహులు. శ్రమను, శ్రమజీవులను గౌరవించి, వారి ప్రతి స్వేదబిందువుకు లెక్కగట్టి ప్రతిఫలం ఇచ్చే ఆసామి ఆయన. పుష్కలమైన దైవాశీస్సులతో పుష్పించిన పుత్రసంతానం ఆయనది. తేనెవంటి మనస్సుతో మమతానురాగాలను వెదజల్లుతున్న ఆడబిడ్డలు ఆయన గర్భసాఫల్యమే.

బలపనూరులో మామిడితోటలో శ్రీమతి రాజమ్మగారితో ఆయనకు జరిగిన వివాహము మొదలుకొని ఆయన జీవితానుభవములన్నిటిని దాపరికం లేకుండా పూసగుచ్చినట్టు నాకు చెప్పిన విషయాలను అనేక ఘట్టాలుగా చెప్పుకోవచ్చు, అయినా వాటిని ఇక్కడ ప్రస్తావించలేను.

కుటుంబ సభ్యుల భక్తి విశ్వాసాల నిమిత్తమై పరితపించిన ప్రార్థనాపరుడు. జీవితాంతము తన కొరకు, తన కుటుంబము కొరకు పాటుబడి ప్రభువు కొరకు ఏమిచేయలేదనే జీవిత సత్యాన్ని గ్రహించిన అంతర్ముఖుడు స్వర్గీయ శ్రీ వై.యస్.సి.కొండా రెడ్డిగారు. అంతర్ముఖుడై మానవ సేవను దైవసేవగా భావించి, కార్యోన్ముఖుడై ప్రజలకు చేయూత నివ్వడానికి తనకు సంక్రమించిన జేష్టత్వపు భాగమును వ్యయపరిచిన ధన్యజీవి ఆయన.

**పరలోకంలో ఫలంకొరకు నిరీక్షణ కలవారుగా సువార్తను ప్రకటించాలన్న ప్రభువాజ్ఞను శిరసావహించి అంకుఠిత దీక్షతో శరీరములో శక్తి లేకపోయినా స్వంత కారులో సహకారులను వెంటబెట్టుకొని స్వంత గ్రామాలలో సువార్తను, ప్రభు రక్షణ మార్గమును ప్రకటించిన సువార్తికుడు. ఘనమైన ప్రభు సువార్తను గణనీయంగా ప్రకటించుట కొరకు తన జేష్టత్వపు భాగమును ధారాళముగ అందించిన దాతృత్వం ఆయనది.** అనాధలను గురించి ఆలోచించే ఆయనకు, సహకారులు అందుబాటులో లేక ఎందరినో కోరినా, కొందరైన ముందుకురాక పోవడంతో ఆయన ఆశ, ఆశయాలకు గండిపడింది. అనాధలకు ఆపన్నహస్తం అందించాలన్న తపన గల బాంధవుడు. వారి కోరిక తీరకనే ఆయన ఆత్మ ప్రభువు చెంతకు చేరింది. ఈ విషయమై ఆయన నన్ను ఎంతగానో ప్రేరేపించారు. కాని అప్పట్లో ఆయన ప్రతిపాదనకు నేను సిద్ధపడలేదు. ఆనాటి ఆయన స్ఫూర్తియే ఇప్పుడు మేము నిర్వహిస్తున్న వృద్ధాశ్రమానికి కారకం, ప్రేరకం.

వారి బంధువులకు నన్ను బంధువుగా పరిచయం చేసేవాడు. నేనెలా బంధువునో చెప్పలేక పోయేవాడిని, అది వారిలోని గొప్పతనం. అది ఆత్మీయతత్వం, క్రీస్తుతత్వం కనుకనే వారు నాకు మార్గదర్శకం.

వై. పాల్ రెడ్డి

# కీ॥శే॥ వై.యస్.సి.కొండారెడ్డి గారిని గురించి కొన్ని మాటలు



**రెవ. యం. థియోఫిలస్**
పులివెందుల

"నీవు దీర్ఘాయుష్మంతుడగునట్లు నీ తండ్రిని నీ తల్లిని సన్మానించుము" నిర్గమ 20:12.
"యెహోవా యందు భయభక్తులు కలిగి ఆయన త్రోవల యందు నడుచు వారందరు ధన్యులు" కీర్తన 128:1.
"నీ పిల్లల పిల్లలను నీవు చూచెదవు" కీర్తన 128:3.
"తండ్రియే కుమారులకు అలంకారము" సామె 17:6.

**కీ॥శే॥ కొండారెడ్డిగారితో నాకు పరిచయము:**

1977 సంవత్సరమున నేను పులివెందుల డివిజన్‌కు డివిజనల్ ఛైర్మన్‌గా వచ్చాను. 1977 నుండి 1988 సంవత్సరము మధ్య కాలములో కొండారెడ్డిగారితో ఉన్న పరిచయాన్ని బట్టి, కొండారెడ్డి గారిని గురించి ఈ మాటలు వ్రాస్తున్నాను. వారితో పాటు మూడుసార్లు బెంగుళూరుకు వెళ్ళియుంటిని. ఆయనతో కలిసి సువార్త సేవకు బలపనూరు, మడూరు గ్రామములకు పలుమార్లు వెళ్ళాను. రెండుసార్లు బెస్తవారిపల్లెకు వెళ్ళాను. ప్రతినెల తన ఇంట ఆయనను దర్శించాను. చివరకు వారి అంత్యక్రియలు యందు కూడా పాల్గొన్నాను. ఆయనతో నాకున్న పరిచయం నా సంఘపరిచర్యలో నాకు బహుగా తోడ్పడింది.

కొండారెడ్డిగారు 80 సంవత్సరములు జీవించిన పూర్ణజీవి (1913–1993). కీ॥శే॥యెడుగూరి సందింటి వెంకటరెడ్డి గారి రెండవ కుమారుడు వై.యస్.సి. కొండారెడ్డిగారు. వీరి తండ్రి Y.S. వెంకటరెడ్డిగారు 1925 సంవత్సరములో యేసుక్రీస్తును తన రక్షకునిగా అంగీకరించి బాప్తీస్మము పొంది నిజమైన క్రైస్తవ జీవితమును జీవించారు. వెంకటరెడ్డిగారి పెద్ద కుమారుడు పెద్ద కొండారెడ్డిగారు కాంట్రాక్టు పనుల మీద మైసూర్ రాష్ట్రమునకు యవ్వన దశలోనే రెండవ కుమారుడగు చిన్న కొండారెడ్డిగారు తన తండ్రికి తోడుగా ఇంటిలోనే ఉంటూ

వ్యవసాయ పనులలో, తండ్రి కాంట్రాక్టు పనులలోఆయనకు తోడుగా ఉండేవారు. తన తండ్రి క్రమశిక్షణతో కూడుకొన్న జీవితమును కొండారెడ్డిగారు యవ్వనదశ నుండే అలవరచుకున్నారు. తండ్రి నుండి కాంట్రాక్టు పనులలోని మెలకువలు నమ్మకమైన గట్టిపనిని చేయడాన్ని నేర్చుకొన్నాడు.

**డబ్బు సంపాదించటానికే కాంట్రాక్టు పనులు చేయకుండా, పనిని సేవగా భావించి నమ్మకమైన పని చేసి కేంద్రరాష్ట్ర ప్రభుత్వముల ప్రశంసలందుకున్నాడు.** రైల్వే కాంట్రాక్టు పనులలో గొప్ప నష్టానికి గురైన పరిస్థితులలో కదలక నిత్యము నిలుచు సీయోను కొండవలె ఉన్నారు (కీర్తన 125:1). కారణం, ఆయన దేవుని యందు నమ్మికయుంచి ముందుకు సాగిపోవుటవలనే.

ఆయన వివాహము బలపనూరు గ్రామములో ఒక వనములో జరిగినదని ఆనాటి మిషనెరీలైన రెవ. విల్ఫ్రెడ్ స్కోప్సు, రెవ. రూఫస్ దొరలు వారి వివాహమును జరిపించారని చెప్పారు. పెండ్లిరోజున శాకాహారము పెట్టినారు, కానీ దొరల కోరిక మేరకు తన తండ్రి వెంకటరెడ్డిగారు మరుసటి రోజు ఆ దొరలకు మాంసాహార విందునిచ్చినారట. మిషనెరీ దొరలు వై.యస్.వెంకటరెడ్డిగారిని బహుగా ప్రేమించే వారు, గౌరవించేవారు. కారణం క్రైస్తవ విలువతో కూడిన ఆయన నిజమైన ఆధ్యాత్మిక విశ్వాస జీవితం.

నాకు బహు సంతానాన్నిచ్చి నా కుటుంబమును ఒక వనముగా దేవుడు మార్చాడని కొండారెడ్డిగారు చెప్పేవారు. నా సంతానమే నా ఆస్తియని చెప్పేవారు. నా పిల్లలకు నేను ఎక్కువగా సంపాదించిపెట్టలేక పోయాను. రైల్వే కాంట్రాక్టు పనులలో గొప్పనష్టమునకు గురై చాలా ఆస్తిని పోగొట్టుకున్నాను కానీ దేవుని కృపామహా దైశ్వర్యమునుబట్టి నా కుమారులంతా ప్రయోజకులైనారని తృప్తిపడేవారు.

ఆనాటి కుటుంబ విషయాలకు వస్తే చిన్నకొండారెడ్డి గారి అన్నగారైన పెద్దకొండారెడ్డిగారు 1948 సంవత్సరములో మరణించారు. తమ్ముడు ప్రభుదాస్‌రెడ్డి గారు యవ్వన దశలోనే యేసుక్రీస్తును తన రక్షకునిగా అంగీకరించి సువార్తసేవకు వెళ్ళిపోయారు. తమ్ముడు కీ॥శే॥ రాజారెడ్డిగారు రెండవ ప్రపంచ యుద్ధమునకు వెళ్లి తిరిగివచ్చి, జయమ్మగారిని వివాహమాడి కాంట్రాక్టు పనులు చేయుచు, మైన్సు సంపాదించి పెద్ద వ్యాపార వేత్తగా మారి అనేక ప్రజలకు దీవెనకరమైన కార్యములు చేపట్టి విద్య, వైద్య, సాంఘిక సేవలు చేపట్టారు. ఇక చిన్నకొండారెడ్డి గారైతే తమ్ముడు

పురుషోత్తమరెడ్డి గారి విద్యా బాధ్యత తనపై నుండెనని, అతడొక గొప్ప డాక్టరు అగుటను బట్టి ఎంతో సంతోషించేవాడనని గారు చెప్పేవారు. తన పిన తల్లి కుమార్తెలందరూ పెద్ద విద్యావంతులైనందున చాలా సంతోషించినారట.

కొండారెడ్డిగారు దేవుని యందలి భయభక్తులతో జీవించిన వారు. తన తల్లిదండ్రులను సన్మానించిన వారు. బహుకాలము జీవించి తన పిల్లల పిల్లలను చూచి సిద్ధపడి మంచి క్రైస్తవ విశ్వాసిగా ప్రభువు నందు నిద్రించారు. కొండారెడ్డి గారు పులివెందుల సి.యస్.ఐ. సంఘమునకు చెందినవారు. సంఘమును, సంఘ సభ్యులను ప్రేమించి ఆదివారపు దైవారాధనలకు తప్పక సతీ సమేతంగా పాల్గొనేవారు. వారు ఎక్కడున్నను గుడికి వెళ్ళేవారు. ఆళ్లగడ్డలో సి.యస్.ఐ. గుడికి ఒకటి రెండుసార్లు వచ్చి సామాన్యమైన సంఘవిశ్వాసులతో కలసి వారితో పాటు క్రింద కూర్చొని దేవుని ఆరాధించేవారు. మా తండ్రి అక్కడ పాస్టరుగా యుండేవారు. ప్రతి దినం బైబిల్ చదువుట, ధ్యానించుట, ప్రార్థనలో గడుపుట ఆయన విధిగా ఉండేది. అందరినీ గౌరవించేవారు. స్త్రీలను బహుగా గౌరవించేవారు. ఆయనది ఒక గొప్ప ఆధ్యాత్మిక సంస్కారం, వారు మితభాషి.

రాయలసీమ అధ్యక్షమండలము కౌన్సిల్ సభలకు పులివెందుల డివిజన్ నుండి రెండు పర్యాయములు ఎన్నుకోబడెను. రెవ. జె.జి.మార్స్డన్ దొరగారు డయాసిస్ ప్రాపర్టి బోర్డు కన్వీనర్గా ఉన్నకాలములో కొండారెడ్డి గారిని డయాసిస్ బిల్డింగ్స్ కన్సల్టెంట్గా ఎన్నుకొనియున్నారు. మిషనరీ దొరలకు కీ॥శే॥ వెంకటరెడ్డిగారన్నా, కొండారెడ్డిగారన్నా ఎంతో గౌరవము. కారణం వారి నిజాయితీ గల జీవితం.

పులివెందులలోయున్న మిషన్ బంగాళాను అనగా లేడీస్ బంగళాను వేరొకరు ఆక్రమించుకొని దానిని ఖాళీ చేయక డయాసిస్ను కష్టపెడుతున్న సమయంలో కొండారెడ్డిగారు జోక్యము చేసికొని, దానిని ఖాళీ చేయించి డయాసిస్ వారికి అప్పగించారు. బంగాళా మన చేతికి వచ్చియున్నది కదా, దానిలో అంధబాల బాలికలకు స్కూల్పెట్టండి. జర్మనీ నుండి స్కాలర్షిప్లు తెప్పించండి, నా స్వంత డబ్బుతో 4 తరగతి గదులను కట్టిస్తానని నాతో చెప్పారు. నేను అప్పటి బిషప్ యల్.వి.అజర్యా తండ్రిగారితో సంప్రదించినపుడు, ఆయన కొండారెడ్డిగారు మాట చెప్పితే తప్పక చేస్తాడని చెప్పి, బెంగుళూరు వారితో సంప్రదించారు. అంధబాల బాలికల కొరకు డయాసిస్వారు చేసిన ప్రయత్నము ఫలించలేదు. అందును బట్టి చాలా విచారపడ్డారు.

చిన్నకొండారెడ్డిగారి కుమారుడైన ప్రకాశ్‌రెడ్డిగారు తన తండ్రి గురించి కొన్ని విషయములు తెలిసికోవాలంటే హైదరాబాద్‌లోయున్న శ్రీ సి.చంద్రశేఖర్‌రెడ్డి గారికి (శ్రీ వై.యస్.సుధీకర్‌రెడ్డి మామగారు, కీ॥శే॥ జార్జిరెడ్డి గారి బావగారు) మా పెద్దనాన్న కీ॥శే॥ పెద్దకొండారెడ్డి కుమారుడైన చిన్నపురెడ్డి గారిని కలిసికొనమని చెప్పారు, చంద్రశేఖర్ రెడ్డిగారు చెప్పినదేమంటే – **కొండారెడ్డిగారు వై.యస్. కుటుంబములలో మరువలేని వ్యక్తియని, గొప్ప గృహస్తుడని, కుటుంబము యెడల తన ధర్మాన్ని ఎన్నడూ మరువలేదని కుటుంబ జీవితంలో ఆయన గొప్ప మాదిరియని చెప్పారు. కాంట్రాక్టరుగా ఆయనకు ఆయనే సాటి. అలాంటి కాంట్రాక్టరును చూడలేము. చిన్నపురెడ్డిగారు తన చిన్నాన్నయగు కొండారెడ్డి గారిని గురించి – "నన్ను నెల్లూరుకు పంపి చదివించుటను బట్టి నేను, నా సంతానము హైదరాబాద్‌లో గొప్పవారము కాగల్గినాము. ఆయన నాకు చిరస్మరణీయుడు. ఆయన ఇప్పటికీ అప్పుడప్పుడు నాకు కలలో కనబడుతారు"** అని అన్నారు. కొన్ని నెలల క్రితమే చిన్నపురెడ్డిగారు మరణించి యున్నారు.

కొండారెడ్డిగారి జీవితమును బట్టి నేను దేవునికి కృతజ్ఞతా స్తోత్రములు చెల్లిస్తున్నాను. మన ప్రభువైన యేసుక్రీస్తు తన తండ్రియైన దేవుని ఇంట కొండారెడ్డిగారికి స్థలము సిద్ధపరచియున్నాడని నా నమ్మకము. అక్కడ నిత్యవెలుగు నిత్య శాంతియున్నది.

ఆయన విడిచి వెళ్లిన తన ప్రియ భార్యకు, కుమారులకు, కుమార్తెలకు వారి పిల్లలకు దేవుడు సదా తోడైయుండి ఆశీర్వదించి ఈ లోకంలో వర్ధిల్ల చేయునుగాక.

ఇట్లు,

**రెవ. యం. థియోఫిలస్**

# AJATHASATHURUVU

**S.V. Narayana Reddy**

*Pulivendula*



Sri Y.S.Chinna Konda Reddy was a Gentleman of the highest caliber. He came from a humble family and started his life as a Contractor. He made a name as a Good Contractor. He never qualified on the nature of work. He gave preference to the compromised of the work. Some of the works he did, stand good even today.

He was unanimously elected as the president of Pulivendula Panchayathi for a Term. During his tenure he gave good performance all the small lanes were as C.C.Roads. They stand good even today after laps of Fifty Years.

He is a Philanthropist and helped people who approached him any help. He is **"AJATHASATHURUVU".**

*S.V. Narayana Reddy*

*సర్వజీవుల కన్నులు నీ వైపు చూచుచున్నవి,*
*తగినకాలమందు నీవు వారికి ఆహారమిచ్చుదువు.*
*నీవు నీ గుప్పిలిని విప్పి*
*ప్రతి జీవి కోరికను తృప్తి పరచుచున్నావు.*
*– కీర్తన 145:15,16*

# యథార్థవాది

**బి. నరసింహారెడ్డి**

రామరెడ్డిపల్లి, Ex.సర్పంచ్



స్వర్గీయ శ్రీ వై.యస్. చిన్న కొండారెడ్డి గారితో నాకు 1964 సం॥లో పరిచయమైంది. అప్పట్లో ఆయన పులివెందుల పంచాయితీ అధ్యక్షులుగా ఉండేవారు. నేను రామిరెడ్డి పల్లె గ్రామ సర్పంచ్‌గా ఉండేవాడిని. డా॥డి.యస్. రెడ్డి గారు సమితి అధ్యక్షులుగా యుండేవారు. సమితి సమావేశాల సందర్భములో శ్రీ కొండారెడ్డి గారిని తరచు కలుసుకుంటూ ఉండేవారము. మేము ఇరువురము సమితి ఫైనాన్స్ స్టాండింగ్ కమిటి సభ్యులుగా ఉండేవారము.

వ్యక్తిగతంగా ఆయన గురించి చెప్పాలంటే సహృదయుడు, స్నేహశీలి, ఎంతో ఉదార స్వభావము గలవారు. **సమావేశాల్లోను, ఇతర సందర్భాలలో కలుసుకున్నప్పుడు ఆయన సమాజ సేవ గురించి, ఇతర సేవా కార్యక్రమాల గురించి ఎన్నో విషయాలు మాకు చెప్తూ ఉండేవారు. ఆయన క్రమశిక్షణ, సేవాకార్యక్రమాల్లో అంకితభావము గురించి మాట్లాడేవారు. సాంఘిక దురాచారాలను తీవ్రంగా ఖండించేవారు. సమితి సమావేశాల సందర్భంలో ఎన్నో విషయాల గురించి సక్రమంగా ప్రసంగించేవారు. కొండారెడ్డి గారు స్వయంగా క్రైస్తవమతస్థుడైనా ఇతర మతాలపట్ల ఎంతో గౌరవభావం కలిగి ఉండేవారు.**

1964 సం॥ మధ్యలో డా॥ డి.యస్.రెడ్డి గారు కడప జిల్లా పరిషత్తు చైర్మన్‌గా ఎన్నికైన తరువాత అప్పట్లో సమితి ఉపాధ్యక్ష పదవిలో ఉన్న నన్ను ఇన్‌చార్జి సమితి అధ్యక్షులుగా నియమించారు. తరువాత సమితికి పూర్తిస్థాయి అధ్యక్షుని ఎన్నుకోవలసి వచ్చింది. వేంపల్లి సమితి మాజీ అధ్యక్షులుగా యుండిన శ్రీ నాగిరెడ్డి గారిని సమితి అధ్యక్షపదవికి ప్రతిపాదించటం జరిగినది. ఆ సమయంలో శ్రీ నాగిరెడ్డి గారు సమితి సభ్యుల మద్ధతు పొందవలసి వచ్చింది. శ్రీ నాగిరెడ్డి గారు మొట్టమొదటగా పులివెందుల పంచాయితీ అధ్యక్షులుగా ఉన్న శ్రీ కొండారెడ్డి గారిని

తీసుకొని ఆయన మద్ధతు కోరడానికి నిశ్చయించుకొని నన్ను కలుసుకొని ఆయన మద్ధతు కోరినాము. ఆ సందర్భంలో శ్రీ కొండారెడ్డి గారు నాగిరెడ్డి గారిని ఉద్దేశించి "ఏమండి నాగిరెడ్డి గారు, మీరు ఇదివరలో వేంపల్లె సమితి అధ్యక్షులుగా ఉన్న సమయంలో సమితి స్టాఫ్ పట్ల చాలా మెతకవైఖరి నవలంబించేవారని విన్నాను. ఆ విధంగా ఉంటే అధికారులు ప్రజలకు సహకరించి వారి పట్ల శ్రద్ధ చూపరు గదా! అందువలన మీకు స్టాఫ్ పట్ల డ్యూటీ విషయంలో కఠినంగా వ్యవహరించవలెనని హితబోధ చేశారు. అందుకు ఆయన తప్పక మీ సలహా పాటిస్తానని మాట ఇచ్చారు. తరువాత శ్రీ కొండారెడ్డి గారు నాగిరెడ్డి గారికి పూర్తి మద్దతు పలికారు.

పై విషయాల గురించి ఆలోచిస్తే శ్రీ కొండారెడ్డి గారు క్రమశిక్షణకు డ్యూటిలో అంకిత భావానికి ఎంతో ప్రాధాన్యత నిచ్చేవారో మనకు విశదమౌతుంది.

ఆయన ఆత్మకు దేవుడు శాంతిని ప్రసాదించాలని ప్రార్థించుచున్నాను.

**బి. నరసింహారెడ్డి**

*తన్ను ఎందరంగీకరించిరో వారందరికి*
*అనగా తన నామమునందు విశ్వాస ముంచినవారికి,*
*దేవుని పిల్లలగుటకు*
*అధికారము అనుగ్రహించెను.*
*- యోహాను 1:12*

# సౌమ్యుడు - వితరణ శీలి

**నర్రెడ్డి శివరామిరెడ్డి**
మాజీ శాసనసభ్యులు, హైదరాబాద్



బలపనూరు సందింటి చిన్నకొండారెడ్డి గారితోను, వారి కుటుంబ సభ్యులందరితోను నాకు చిరకాల పరిచయము మైత్రి ఉందని చెప్పుకోడానికి సంతోషిస్తున్నాను. 1952లో నేను శాసనసభ్యునిగా ఎన్నిక అయినప్పుడు బలపనూరు నా నియోజక వర్గములోనిదే.

నేను చిన్నప్పుడు 1935, 39 సంవత్సరముల మధ్య ఐదేండ్లు పులివెందుల హైస్కూలులో చదువుతున్నప్పుడు చిన్నకొండారెడ్డి గారి సోదరుడు ప్రభుదాసు రెడ్డి నా సహ విద్యార్థి, స్నేహితుడు కూడా. ప్రభుదాస్ రెడ్డిది మెత్తని స్వభావము. శాసనసభ, పార్లమెంటు ఎన్నికలలో సందింటి కుటుంబము మాకు సహాయపడేవాడు.

నేను కమ్యూనిస్టు రాజకీయాలలో జిల్లా బాధ్యతలు చేపట్టిన సుదీర్ఘకాలములో ప్రతి సం॥ము పులివెందులలో వై.యస్.చిన్న కొండారెడ్డి గారిని కలుసుకునేవారము. వారి ఇంటిలో ప్రవేశించగానే ఆప్యాయత, అనురాగాలు గుభాలించేవి. ఉదారంగా విరాళము అందించేవారు. వారిది ఆతిథ్యానికి మారు పేరు.

చిన్నకొండారెడ్డి గారు శాంతి స్వభావం కలవారు. వారు ఫ్యాక్షన్, రాజకీయాలకు దూరముగా ఉండేవారు. తండ్రి స్వభావము పుణికి పుచ్చుకున్న వారి రెండవ కుమారుడు ప్రకాష్ రెడ్డి గారు తండ్రికి తగ్గ తనయుడుగా కీర్తి సంపాదించుకున్నాడు. నా స్మృతి ఫలకం మీద చిన్నకొండారెడ్డి గారి చెరగని ముద్ర పడింది. దానిని నేను విలువైనదిగా భావిస్తాను.

**నర్రెడ్డి శివరామిరెడ్డి**
మాజీ శాసనసభ్యులు

# సిసలైన వ్యక్తిత్వమున్న మనిషి

**సుధా మల్లికార్జున రావు**
కడప



శ్రీ వై.యస్.చిన్నకొండారెడ్డి గారు ఉదాత్తమైన వ్యక్తిత్వ మున్న మహా మనీషి. ఒక్క భగవంతునికి, తన మనస్సాక్షికి తప్ప ఇతరులెవ్వరికీ భయపడని ధీరగుణమున్న వారు. ఆయన మాటల్లో కాస్త కరకుదనం కనిపించినా, ఆయన మనసు మాత్రం చాలా సున్నితమైనది. నిస్వార్థం, ప్రేమ, దయ, నిజాయితీ ఇలాంటి సుగుణాలన్నీ ఆయనలో ప్రతిబింబిస్తాయి.

వీరు ఐదురుగు అన్నదమ్ములు. వీరిలో పెద్దవారు పెద్ద కొండారెడ్డి. ఆయన కుటుంబ బాధ్యతల్ని కొంతవరకు విస్మరించడంవల్ల బాధ్యతలు తరువాత వాడైన చిన్నకొండారెడ్డి గారిపై పడ్డాయి. వీరి తమ్ముడు ప్రభుదాస్ రెడ్డి కూడా క్రైస్తవ భక్తి స్వీకరించి ఆ సేవలో నిమగ్నమై ఉండిపోయాడు.

ఆ పరిస్థితుల్లో చిన్నకొండారెడ్డి గారు చదువు చాలించి ఇంటి బాధ్యతలు మోయవలసి వచ్చింది. తరువాత నాలుగవ వారు వై.యస్. రాజారెడ్డి గారు. వీరు ఇంటర్ మీడియెట్ వరకు చదువుకొని తరువాత ఆర్మీలో కొంతకాలం పనిచేశారు.

ఐదవవారు పురుషోత్తమ రెడ్డిగారు. వీరు డాక్టర్. పులివెందులలోని వై.యస్.రాజారెడ్డి హాస్పిటల్‌లో వీరు వైద్యులుగా ఉన్నారు.

ఇంకా వీరికి సుగుణమ్మ, రత్నమ్మ, రాజమ్మ, మేరమ్మ, కమలమ్మ అనే ఐదుగురు అక్క చెల్లెళ్ళు కూడా ఉన్నారు. **అటు ముగ్గురు తమ్ముళ్ళను, ఇటు ఐదుగురు అక్కచెల్లెళ్ళను పెంచి, పోషించి, గొప్ప చదువులు చెప్పించి, మంచి ఉద్యోగాలలో స్థిరపడే విధంగా చేసి, వారి వారి వృత్తుల్లో రాణించేటట్లు తీర్చిదిద్దుతూ తానే తండ్రిగా, అన్నగా ఉంటూ అండగా నిలిచి, వివాహాలు చేసి, తన బాధ్యతను తాను చక్కగా నిర్వర్తించిన మంచి మనిషి చిన్నకొండారెడ్డి గారు. అందరికన్నా మిన్నైన అన్న.**

**వారి మనసు అప్పుడే తీసిన వెన్న.** వారికి వారే సాటి. వారికి సర్వదా అండ యేసుప్రభువు. వారు నమ్మిన సిద్ధాంతాన్నీ వారు నమ్మిన దేవుణ్ణి విస్మరించకుండా జీవనయానం చేసిన మహనీయుడు చిన్న కొండారెడ్డి గారు.

**అలాగే వీరి ధర్మపత్ని శ్రీమతి రాజమ్మగారు ఈయనకు తగిన ఇల్లాలు. భర్త అడుగు జాడల్లో పయనిస్తూ, మాట జవదాటని ఇల్లాలుగా ఉంటూ, అటు మరదలుకు, ఇటు తోడి కోడళ్ళకు పెద్ద దిక్కుగా నిలిచి, కన్న తల్లిగా లాలించి వారిని తీర్చి దిద్దిన గొప్ప సంస్కారవంతురాలు శ్రీమతి రాజమ్మగారు.**

రెడ్డిగారికి పదమూడుమంది సంతానం కాగా, అందులో ఇద్దరు కాలధర్మం చేశారు. మిగతా పదకొండుమందిలో ఆరుగురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు. వీళ్లందరికీ చక్కని విద్యాబుద్ధులు నేర్పి సంఘంలో వారికి తగిన వృత్తి ఉద్యోగాలలో ఉత్తీర్ణుల్ని చేసి, వివాహాలు జరిపించి, అందరినీ ఉత్తమస్థాయిలో నిలబెట్ట గలిగారు.

రెడ్డిగారు ఎంతో సమర్థవంతంగా ఒకవైపు తోబుట్టువులను, మరోవైపు తన సంతానాన్ని చక్కని సంస్కారవంతులుగా, క్రమశిక్షణతో నడిపించి, సంఘంలో గొప్ప కీర్తి ప్రతిష్టలు పొందేలా చేశారు. **వై.యస్.వంశీయులందరినీ ఉన్నత శిఖరాలు అధిరోహించేలా మలచిన ఆదర్శమూర్తి చిన్న కొండారెడ్డి గారు.**

రెడ్డి గారు చదువు చాలించిన తరువాత కాంట్రాక్టర్ వృత్తిని ఎంచుకొన్నారు. 1928లో ఎంతో అంకితభావం కలిగి ప్రవర్తించేవారు. 1977వ సంవత్సరం సెంట్రల్ రైల్వే కాంట్రాక్ట్ పనిలో ఉన్నప్పుడు, ఆ పని విషయమై అధికారులతో కొంత గొడవ పడవలసి వచ్చింది. మీకు నష్టం వస్తుందని వారు హెచ్చరించారు. అయినప్పటికీ వీరు ఒప్పుకోలేదు. నేను నష్టపోయినా పరవాలేదు. కానీ, నేను చేసే పనిలో నాణ్యత ఉండాలి. ఈ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడే ప్రసక్తే లేదు అంటూ ఆ సందర్భంలో వీరు ఒక్కమాటన్నారు– **"యేసుక్రీస్తు నిజాయితీపరుడని, భగవంతుడని ఆయన బ్రతికి ఉన్నప్పుడు ఎవ్వరూ గుర్తించలేదు. ఆయనను హింసించిన తరువాత అందరూ పశ్చాత్తాప పడవలసి వచ్చింది"** అన్నారు.

చిన్న కొండారెడ్డి గారు చాలా ఖచ్చితమైన మనిషి, తనకు సాయపడ్డవారిపట్ల ఎప్పుడూ కృతజ్ఞుడిగా ఉండేవారు.

1960లో వారితో నాకు పరిచయం ఏర్పడింది. అప్పుడు వారు నా దగ్గర ట్రాక్టర్ కొనుగోలు చేశారు. అప్పటి నుంచి మా పరిచయం కొనసాగింది. ఆయనలో ఉన్న ముక్కుసూటితనం, నిజాయితీ నన్ను బాగా ఆకర్షించాయి. ఎవ్వరికీ తలవంచనివారు, వృత్తిలో క్రమశిక్షణ, కార్యదీక్షలో పట్టుదల ఉన్నవారు. చాలా గొప్ప వ్యక్తిత్వమున్నవారు. వారితో నాకున్న పరిచయం ఎంతో విలువైంది. అందుకే వారిపై నాకు తండ్రికంటే మిన్నగా గౌరవం ఏర్పడింది. వీరు 14-11-1993 సంవత్సరం పరమపదించారు. ఇలాంటి గొప్ప వ్యక్తి గురించి నాకున్న అనుబంధాన్ని ఈ రెండు మాటల ద్వారా తెలియపరుస్తున్నందుకు ఎంతో గౌరవంగా భావిస్తున్నాను.

ఇట్లు

భవదీయుడు

**సుధా మల్లికార్జున రావు**

(శ్రీ దుర్గా ఆటోమోటివ్స్)

శ్రీశ్రీశ్రీ విజయదుర్గాదేవి ఆలయ వ్యవస్థాపకులు, కడప.

# ఆదర్శవంతుడు

## పాళెం చిన్న చెన్నారెడ్డి

**కాంట్రాక్టరు - పులివెందుల**



మా బావగారు కీర్తిశేషులు వై.యస్.చిన్న కొండారెడ్డి గారు, మా అక్క అయిన (అచ్చమ్మ) రాజమ్మ గారిని వివాహమాడిన తొలిదినాలలోనే మా ఊరిలో పార్టీ గొడవల వల్ల ఒకే రోజు నాలుగు ఖూనీలు అయినవి. అందువల్ల చిన్న వాన్నిగా ఉండిన నన్ను అక్కడ వుంటే చెడిపోయి, ఆ పార్టీల ప్రభావము మా మీద పడుతుంది అనే సదుద్దేశ్యంతో నన్ను పులివెందులకు తెచ్చి తన ఇంటిలో ఉంచుకొని చదువు చెప్పించి, టీచరు ట్రయినింగ్ ఇప్పించినారు. వారు ఆ విధంగా చేయడం వల్ల ఆ ఊరి గొడవలలో సంబంధము లేకుండా పులివెందులలోనే ఉండి నా వివాహ తదనంతరము నేను స్వయముగా కాంట్రాక్టు పనులు చేసుకుంటూ నా పిల్లలను చదివించుకోగలిగినాను.

నా ఇద్దరు కుమారులలో పెద్దవాడు జనార్ధన రెడ్డి పాల్‌టెక్నికల్ పులివెందులలో పనిచేయుచున్నాడు. వారి పిల్లలు ఒకడు సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా బెంగుళూరులో పనిచేయుచున్నాడు. ఇంకొక పిల్లవాడు కర్నూలు మెడికల్ కాలేజీలో యం.బి.బి.యస్.పూర్తి చేసి హౌస్ సర్జన్‌గా చేయుచున్నారు. ఇంకొక కుమారుడు రాజశేఖర రెడ్డి టీచరుగా పులివెందుల దగ్గర పల్లెలో పనిచేయుచున్నాడు.

ప్రస్తుత దినాలలో నా కుటుంబం ఇంత ప్రశాంతంగా ఉండటానికి ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందటానికి చిన్నకొండారెడ్డిగారే కారణం.

చిన్నకొండారెడ్డి గారు నాకు మాత్రమే కాకుండా, మా బంధువులలో ఎవరికైనా ఎప్పుడైనా ఏ అవసరములోనైనా సహాయము చేయుచుండెడివారు. వారి వల్లనే నేను, నా కుటుంబము బాగుపడ్డాము.

ఆయన హోస్‌పేటలో ఉన్న దినాలలో ఆయన దగ్గరే వుండినాము. నిత్యం ప్రార్థనా జీవితం గడిపేవారు. క్రైస్తవ సోదరులు ఎవ్వరు వచ్చినా సహాయము చేసేవారు. రేడియో ప్రసంగంములు బాగుగా వినెడివారు. ఆఖరు దినాలలో అనగా 91, 92, 93 సం॥రములలో సువార్త పరిచర్య కొరకు సొంత వాహనములో పోయి మడూరు, బలపనూరు, బెస్తవారిపల్లె, పులివెందుల, ఉలిమెల్ల గ్రామములలో పరచర్యలు చేస్తూ ఉండినారు. చాలా క్రమశిక్షణ కలిగిన వారు. పనులలో నాణ్యతను పాటించేవారు. ఆయన పని వద్దకు వచ్చే సమయములో గవర్నమెంటు వారి కంటే ఆయన వచ్చినపుడు ఎక్కువ భయపడేవారము, పనుల విషయంలో రాజీ పడే వ్యక్తిత్వంకాదు. ఈ కొద్ది మాటలు ఆయనను గురించి వ్రాయుటకు నాకు ఈ అవకాశము దొరికినందుకు నేను చాలా అదృష్టంగా భావిస్తున్నాను.

**పాళెం చిన్న చెన్నారెడ్డి**

*సత్యానికి సాక్షిని కావాలన్న ధ్యేయంతోనే నేను పుట్టాను,*

*ఈ కారణం వల్లే నేనీలోకంలోకి వచ్చాను.*

*సత్యానికి కట్టుబడ్డ ప్రతివాడు నా స్వరం వింటాడు.*

*ఈ మాటల్లో క్రీస్తు ఎంతెంతో ఇమిడ్చి చెప్పాడు.*

*– ఒక యోగి ఆత్మ కథ*

# Real Human Being

**Mr. K.Jagadeswar Chetty**



We all the family members own a lot to late Sri. Y.S.C. Konda Reddy Garu and thank God everyday for having given such a well wisher to our family. He was so kind and helping nature that we all benefited for our education career for which he has helped finacially uncoditionally. This made all of us to prosecute higher studies and reach to the present positions.

My father late Sri. K. Buchappa chetty who worked with him in his contractual ventures was always over-whelmed with his kindness to all needy all poor. He used to pray even for the welfare of labour everyday in his daily prayers who worked in his organization.

**To put it in a simple word about his qualities he is a true human being and incarnation of kindness.**

**From**

1) **Sr. K. Arunachalam** - General Murchant, Madanpalli.

2) **Late Sri. K.Krishnamurthy,** AMIE (1) - Rtd. Lecturer, polytechnic, Nandyal.

3) **Sri. K. Malikarjuna Chetty,** Phd
Rtd. Professor and Head of Dept Electrical Engineering GVCE Bangalore

4) **Sri. K. Balasubramanyam,** BE (Mech)
Rtd Dy. General, Manapur HMT - Hyderabad.

5) **Sri K.Jagadeeswara chetty,** Rt. SE, Bangalore

# గురుదేవ!

**జి. శివరామ నాయుడు**
హైదరాబాద్



అవి నేను 1973 నుండి 1975 సం॥లలో శ్రీ వై.యస్.సి కొండారెడ్డి గారి వద్ద రేణిగుంట-గుంతకల్ డబల్‌లైన్ Formation work (Southern Railways) లో Site Engineer గా పని చేస్తున్న రోజులు. చినకొండారెడ్డి గారు ఉదయం 5 గం॥లకు కాలకృత్యాలు తీర్చుకొని బైబిల్‌ను సుమారు 15 నిమిషాలు చదివేవారు. ఎంతో ఓపికగా పని వాళ్లందరికీ కాఫీగానీ, టీ గాని ఇప్పించి పనికి పంపేవారు. ఆయన దగ్గర చేరిన రెండు రోజులకే వారికి పని మీద ఎంత శ్రద్ధో తెలుసుకున్నాను. ఆఫీసర్లతో పని విషయమై మాట్లాడేటప్పుడు పని నాణ్యత గురించి ఎక్కువగా పట్టించుకొనేవారు. అప్పుడప్పుడూ నాతో "Work is Worship" అనేవారు. చిన్న వయసులో ఉన్న నాకు ఆయన మాటల్లోని అంతరార్థం అంతగా అర్థమయ్యేదిగాదు.

రెడ్డి గారికి పని మీద ఎంతో అవగాహన ఉండేది ఒకసారి ఆయనతో కలిసి ట్రాలీలో ప్రయాణం చేస్తూ, అంతవరకు చేసిన పని అంచనా వేస్తున్నాము. సుమారు 3 గం॥ వ్యవధిలో 12 కి.మీ ప్రయాణం చేసి ఆయన సుమారుగా ఇంతమాత్రం Bill రావచ్చు అన్నారు. ఇదే విషయం నేను Railways Officers తో చర్చిస్తే అందులో 60% గూడా రాదు అన్నారు. ఆ తర్వాత 4 రోజులు పాటు Officers అందరూ Bill చేస్తే రెడ్డి గారి అంచనాకు 5% తేడాతో బిల్లు తయారయ్యింది. అంటే సుమారు 3 గం॥లో ఆయన చేసిన estimate ని ఆఫీసర్లందరూ కలిసి సుమారు 4 రోజులు పాటు చేశారు. ఇది ఆయన మేధావి తనానికి చిహ్నం.

రెడ్డిగారు Site మీదకు Inspectionకు వస్తున్నారంటే మాకు గుండె దడగా ఉండేది. ఎలాంటి చిన్న తప్పుచేసినా ఆయన సహించేవారు కాదు. ఆ రోజుల్లో 3rd Reach Banking పని ప్రారంభించేసరికి రోజుకు సుమారు 3000/- రూపాయలు నష్టం వస్తూండేది. అటువంటి సమయంలో Reach IIIలో 20% Bridge Foundation కాంక్రీటు వేస్తున్నాము. నేను Foundationలో ఉండి కాంక్రీటు వర్కు సూపర్‌వైజ్ చేస్తున్నాను. పై నుండి రెడ్డిగారు వచ్చి Supervise చేస్తున్నారని నాకు

తెలియదు. Bridge Foundation లో ఒక 8" సైజు గ్రానైటు రాయి ఉంది. Specification ప్రకారం ఆ రాయిని తీసివేసి కాంక్రీటు వెయ్యాలి. నేను అలా చెయ్యకుండా ఆ రాయిని కాంక్రీటులో కప్పివేశాను. ఇంతలో పైనుండి – మిమ్మల్ని పెద్దరెడ్డిగారు పిలుస్తున్నారు సార్ అని ఎవరో చెప్పారు. ఎందుకోనని పైకి వెళ్లాను. రెడ్డిగారు చాలా కోపంగా ఉన్నారని ఆయన ముఖం చూస్తేనే తెలిసింది. ఎందుకు కోపంగా ఉన్నారో తెలియదు. మా సంభాషణ ఈ విధంగా సాగింది.

రెడ్డిగారు : పంతులూ, నీవు చేసిన పని ఏమిటి (సార్ నన్ను పంతులు అని పిలుస్తారు)

నేను : ఏమి చేశాను సార్ ?

రెడ్డిగారు : ఏ పని చేశావో నీకు తెలియదా ?

నేను : నాకు తెలియదు సార్

రెడ్డిగారు : కాంక్రీటుతో రాయిని కప్పలేదా?

నేను : కప్పాను సార్

రెడ్డిగారు : ఎందుకు చేశావ్ ?

నేను : రాయికూడా గ్రానైట్ కాబట్టి, కాంక్రీటులో కప్పితే తప్పుగాదు.....

రెడ్డిగారు : అలా అని Specification లో ఉందా ?

నేను : లేదుసార్

రెడ్డిగారు : నీకు నీ ఇంజనీరింగ్‌లో ఇలా చెప్పారా ?

నేను : లేదుసార్

నాకు భయం వేసింది 'రెడ్డిగారు అంటున్న మాటలు వింటున్నాను. నిన్ను నమ్మి నేను పనిమీద పెడితే Specification కి againsts గా చేస్తావా? ఇదేనా నీ చదువు? – అని రెండోసారి గొడుగుతో కొట్టబోయేసరికి నాకు భయం వేసి అక్కడనుండి పరిగెత్తాను. కంకర రాళ్లు నావైపు విసరబడుతున్నాయి. తొందరగా ఆయన నుండి దూరంగా పారిపోయాను.

సాయంత్రమయ్యింది ఒంటరిగా కూర్చుని ఉన్నాను. రాత్రి భోజనాలు పూర్తి అయ్యాయి. ఎప్పుడూ సార్ దగ్గరే ఉండి తినేవాణ్ని, వంటవాడు వచ్చి, సార్ రెడ్డిగారు మిమ్మల్ని భోజనానికి పిలుస్తున్నారు అన్నాడు. భయంగా వెళ్లి ప్రక్కనే కూర్చున్నాను. భోజనం మొదలు అయింది. మా సంభాషణ మొదలు అయింది.

రెడ్డిగారు : ఎందుకు చేశావ్ ఆ పని ?

నేను : (కాస్త ఉద్రేకంగా) రోజుకు 3000/- Loss వస్తూంది. పని త్వరగా పూర్తికావాలి. ఆ రాయి కాంక్రీటులో ఉంటే కొంచెమైన లాభమే గాని నష్టం రాదు గదా సార్.

రెడ్డిగారు : పంతులూ..నా లాభనష్టాలతో నీకేం పని. నీ డ్యూటీ ఏమిటి? **Specification ప్రకారం పనిచెయ్యి. నా లాభనష్టాల గురించి ఆలోచించి పనిని భిన్నంగా చెయ్యడం నేను సహించను. నా మనసాక్షి ఒప్పుకోదు. చూడు పంతులూ, నీవు ఇంజనీర్‌వి, భవిష్యత్తులో ప్రభుత్వం నిన్ను నమ్మి ఎంతో బాధ్యతను అప్పగిస్తుంది. నీవు వేరే కోణాల్లో ఆలోచించి పనిలో నాణ్యతను కాపాడకపోతే అది ఒక మహాపాపం అవుతుంది. ప్రభువు తన బిడ్డలు పాపం చేయడాన్ని ఇష్టపడడు.** ఇంకెప్పుడూ అలా చెయ్యొద్దు అన్నారు శాంతంగా.

భోజనం అయిన తర్వాత ఒంటరిగా కూర్చొని జరిగిన సంఘటన, రెడ్డిగారి వ్యక్తిత్వము, వైఖరి ఆలోచిస్తే - ఆయన ఎంతటి మహోన్నతమైన వ్యక్తో నాకు పూర్తిగా అర్థమయ్యింది. ఆనాటి నుండి పని మీద నా దృక్పథమే మారిపోయింది. నేను ఇటీవలే యస్.ఇ.గా రిటైర్ అయ్యాను. జె.ఇ.గా డిపార్ట్‌మెంట్‌లో చేరి యస్.ఇ.గా నేను రిటైర్ అయ్యేంతవరకు ఆయన స్ఫూర్తితో నేను పని చేసేవాణ్ణి, నాణ్యతతో గూడిన పనిని చేస్తే సమాజానికి ఎంతటి క్షేమమో నేను బాగా ఎదిగిన తర్వాత అర్థమయ్యింది. ఎన్నో సందర్భాలలో క్లిష్ట సమయాల్లో ఆయన్ని గుర్తుతెచ్చుకొనేవాణ్ని. ఆయన ద్వారానే ఆ కుటుంబంతో ఇంతవరకు ఆత్మీయ బంధాన్ని పెంచుకున్నాను. నిజంగా ఆయన గురించి వ్రాయాలంటే ఎంతో ఉంది. చివరిగా నేను నిత్యం చదివే భగవద్గీతలోని ఒక శ్లోకంలో ఆయన దర్శనమిస్తాడు.

**"యద్యతాచరతి శ్రేష్ఠ: తత్తరేవేతరోజన:**
**సయత్ప్రమాణం కురుగే లోకస్తదనువర్తతే"**

అనగా- **అర్జునా, శ్రేష్టులైన వారు ఏ పనిని చేస్తారో, సామాన్యులు గూడా వారిని అనుసరిస్తారు శ్రేష్టుడవైన నీవు అలా చేయడం తగదు. సమంజసము కాదు.**

ఎంతటి ఆలోచన! ఎంతటి శ్రద్ధ! "Work is Worship" అనే మహాసూక్తిని నేను నేర్చుకున్నాను. నాకే కాదు ఆ రోజుల్లో ఆయన ఎంతో మందికి మార్గదర్శకుడు. అలాంటి మహానుభావులు మనుగడలోనే నీతి, నిజాయితీలు నిలబడతాయి. అటువంటి తండ్రి కన్న ఈ బిడ్డలు నిజంగా ఎంతో అదృష్టవంతులు. సెలవు

**G.శివరామనాయుడు,** (S.E Rtd)

# సంఘ స్థాపకులు

## థామస్ రెడ్డి

మదూరు



పాఠకులకు క్రీస్తు నామమున శుభములు.

తొండూరు మండలం, మదూరు గ్రామవాసి అయిన శ్రీ నారాయణ రెడ్డి, లక్ష్మమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు, పెద్దకుమారుడు నారాయణరెడ్డి, చిన్న కుమారుడు అశ్వతారెడ్డి, అశ్వతారెడ్డిగారు 1912 సంవత్సరంలో ప్రభువును రక్షకునిగా స్వీకరించారు.

అశ్వత రెడ్డిగారికి నలుగురు కుమారులు ఒక కుమార్తె. 1. థామస్ రెడ్డి 2.పురుషోత్తమ రెడ్డి 3.పౌలురెడ్డి 4.క్రీస్తుపాదము నారాయణరెడ్డి. చెల్లెలు సుగుణమ్మ. అశ్వత్తరెడ్డి గారు తన ఊరిలోనే క్రీస్తు సువార్త ప్రకటిస్తూ కొంతకాలానికి ఆయన 1993 సం॥లో ప్రభువునందు నిద్రించారు.

ఆ తరువాత శ్రీ వై.యస్. చిన్న కొండారెడ్డి గారితో థామస్‌రెడ్డి అయిన నేను పులివెందులలో సువార్త ప్రకటించడానికి వెళ్ళాను. నన్ను ఎన్నో గ్రామాలకు సువార్త ప్రకటనకు తీసికెళ్ళేవారు. సమయాన్ని సద్వినియోగంచేస్తూ వారితో దేవుని గురించి మరెన్నో విషయాలు తెలుసుకున్నాను. వారితో సువార్త సేవ చేయుటం నాకెంతో ఆశీర్వాదకరంగా ఉండేది.

మా గ్రామములో చర్చికోసం కొంత స్థలం కేటాయించి, ఆలయం నిర్మాణం దొరలకాలంలో కట్టడం జరిగింది. ఈ ఆలయం కొంతకాలనికి దెబ్బతినడం వల్ల శ్రీ వై.యస్. చిన్న కొండారెడ్డి గారి రెండవ కుమారుడు శ్రీ వై.యస్. ప్రకాశ్ రెడ్డి గారు ఆలయ మంతటిని బాగుచేయించారు.

థామస్ రెడ్డి

# పేదల పాలిటి పెన్నిధి

**వల్లెపు నాగప్ప**
కాం(ట్రాక్టర్, పులివెందుల.



రాజశ్రీ కీ॥శే॥ వై.యస్.సి. కొండారెడ్డి గారితో నాకున్న పరిచయం తెలియచేయుటకు నాకు ఎంతో సంతోషంగా ఉంది. ఎందుకంటే వారింట్లో నేను కూడా ఫ్యామిలీ మెంబరుగా ఎంతో అవినాభావ సంబంధంగా ఉన్నాను. కొండారెడ్డిగారు మంచి కాం(ట్రాక్టరు. ఆ రోజుల్లో నేను పులివెందుల్లో చాలా మంది కాం(ట్రాక్టర్ల దగ్గర పని చేసినాను. అందరి మనస్తత్వం వేరు, కొండారెడ్డి గారి మనస్తత్వం వేరు. ఎందుకంటే కదిరి మలుపుల్లో పని చేసేటప్పుడు వీరితోపాటు ఇంకా ఇద్దరు భాగస్తులు ఉండేవారు. ఆ పనిలో మేము సైడు గోడ కట్టుటకు యూనిట్ రేటుకు తీసుకొని పని చేస్తుంటిమి.

సహజంగా ఏ పని అయినా గుత్త రేటుకు తీసుకుంటే పనిని బాగా స్పీడుగా చేస్తారు. ఆ పద్ధతిలో మేము పనిని బాగా వేగంగా చేస్తు ఎక్కువ మోతాదులో పని చేస్తుంటే రోజు కూలి బాగా గిట్టుబాటు అవుతుండేది. ఆ సమయంలో వాళ్ళ భాగస్తులు పేమెంటు రోజున కొండారెడ్డి గారితో వీరికి పని బాగా జరుగుతుంది. రోజు కూలి కంటే డబుల్ కూలి పడుతున్నది, ఏదో ఒకటి చెప్పి రోజు కూలి కట్టించు అని చెప్పగా, లేదప్పా వద్దు అని వారిని వారించి, మనం చెప్పిన రేటు (ప్రకారం చెల్లించాలి, అలాగైతే మన పనులు స(క్రమంగా జరుగుతాయి. ఇప్పుడు రోజు కూలి ఇస్తామంటే పనులకు రారు అని మాకు గుత్త రేటు (ప్రకారం మెజర్‌మెంట్సు తీసుకొని అదే రేటు (ప్రకారం మాకు డబ్బులు చెల్లించినారు. అందుకు మాకు చాలా సంతోషం వేసి కం(ట్రాక్టరు అంటే కొండారెడ్డి గారే అని పొగడుకున్నాము.

మేము కూడా కొండారెడ్డి గారు ఎప్పుడు పని చెబుతారా అని ఎదురు చూసేవాళ్ళం. ఎందుకంటే (ప్రతి గురువారం పులివెందులలో సంత జరుగుతుంది. ఆ రోజు (ప్రతి కాం(ట్రాక్టరు పని వాళ్ళకు పేమెంటు ఇవ్వాలి. కొండారెడ్డి గారు మాకు పేమెంట్ ఇచ్చేదానికి మా కోసం ఎదురుచూసేవారు. ఒక రోజు ఇంటి దగ్గర పని ఉండి ఆలస్యంగా పేమెంట్ కోసం వెళ్లా– ఆ సమయంలో కొండారెడ్డి గారు ఏం నాగప్పా, ఇంత ఆలస్యం. మీ కోసం ఎదురుచూస్తున్నా, ఉదయాన్నే వచ్చి డబ్బు

తీసుకొని వెళ్లి సంతచూసుకొని ఇంటికి పోయి పిల్లా పాపలతో సంతోషంగా వారానికి ఒకసారైనా ఉండొచ్చు కదా అన్న మాటలు ఇప్పటికీ ఒక్క రోజైనా నాకు గుర్తుంది. ఆ కాలంలో అలా పేమెంట్లు ఉండేవి. ఈ రోజుల్లో కొంతమంది కాంట్రాక్టర్లు తప్పుడు మెజర్‌మెంట్లు తీసి, ఇచ్చే పేమెంట్‌లో "ఈ రోజు డబ్బు సర్దుబాటు కాలేదు, ఈ డబ్బుతో సర్దుకుపో, తరువాత చూస్తా" అని చెబుతున్నారు. "ఇది సత్యం" తరువాత కొండారెడ్డి గారిలో అతి ముఖ్యమైన విషయం ఏమంటే – మేము పని చేసే సైటులో గానీ ఇంటి దగ్గర కానీ ఎప్పుడూ 'ఒరే' అని ఏనాడు పిలువలేదు. ప్రతి విషయంలోను "ఏమప్పా" అనో లేక పేరు పెట్టి గానీ పిలిచేవారు. మరొక్క విషయం ఏమిటంటే – సాధారణంగా ఏ కాంట్రాక్టరు అయినా ఒక పని చేసేటప్పుడు (గవర్నమెంటు పని) ఈ రోజుల్లో కూలీలకు కొన్ని సూచనలు ఇస్తారు. అవి ఏమంటే (ఉదాహరణకు) చూడయ్యా, నీవు చేసే ఈ పని 4 యూనిట్లు వస్తుంది. 2 బస్తాల సిమెంటుతో అయిపోవాలి. బాండు రాల్లు పెట్టినట్లుగా అటువైపు, ఇటువైపు గుర్తులు పెట్టు అని చెప్పి మరీ ఒత్తిడి తెస్తున్నారు. ప్రస్తుత కాంట్రాక్టర్లు మేము ఆ రోజుల్లో కొండారెడ్డి గారి దగ్గర పని చేసేటప్పుడు అలాంటి సూచనలు ఎప్పుడూ మాకు చెప్పలేదు. ఆఫీసర్లు కూడా ఎలాంటి అభ్యంతరాలు పెట్టకుండా ఉండేవారు. ఎందుకంటే మేము కూడా ఏ విషయంలో కూడా రాజీ లేకుండా పని చేస్తుండేవారము.

జమ్మలమడుగు ఏటిలో కాజ్‌వే పని జరుగుతున్నప్పుడు – ఈ పని చాలా దృఢంగా ఉండాలి నాగప్పా, ఎందుకంటే నీటి ప్రవాహం ఎక్కువ ఉధృతంగా వస్తుంది. భవిష్యత్తులో ఏమైనా జరిగితే మనకు చెడ్డపేరు వస్తుంది. క్వాలిటీ ఏ మాత్రం తగ్గకుండా చూడండని మాకు పదే పదే చెప్పేవారు. ఇక వేముల కొత్తపల్లె దగ్గర చెరువు పని చేస్తుండేవారము. కొండారెడ్డి గారు పని దగ్గరకు వచ్చినప్పుడు ఇలాంటి పనులు ప్రభుత్వం వారు మన జిల్లాలో నాలుగు పనులు మంజూరు చేసినారు. అన్ని పనుల కంటే మన పని ముందుగా అయిపోవాలి అని ఒత్తిడి తెచ్చేవారు. మేము కూడా చాలా వేగంగా పని నడిపించి మిగతా చోట్ల పనులు 25% ఉండగానే చెరువు పని పూర్తిచేయడం జరిగింది. అందుకు కొండారెడ్డి గారు బాగా సంతోషించి – 'మీ బ్యాచ్ బాగా పని చేసి నా మాట నిలబెట్టారు నాగప్పా' అన్న మాటలు నాకు ఇప్పటికీ గుర్తుంది. ఏది ఏమైనా కొండారెడ్డి గారు అంకుఠిత దీక్షాపరులు. ఏ పని దగ్గరకైనా ఎంత దూరమైనా సైకిల్లో ప్రయాణించేవారు. కుటుంబ అభివృద్ధి కోసం ఎంతో కష్టపడ్డ వ్యక్తి, ఎంతో సౌమ్యుడు. ఆయన పడ్డ కష్టం నాకు బాగా తెలుసు.

**తన తండ్రి కీ॥శే॥ వెంకటరెడ్డి గారిని సైకిల్లో ఎక్కించుకొని బలపనూరు నుంచి వేంపల్లి పని వద్దకు వచ్చి తన తండ్రిని పని దగ్గర వదిలేవారు.** అటునుంచి మళ్ళీ కూలీల కొరకు వేరే పల్లెకు పోయి వచ్చి సాయంత్రం బలపనూరుకు ఇద్దరు వెళ్లేవారు. ఇకపోతే ఈయన యేసుక్రీస్తును ఎంతో నమ్మేవారు. చర్చికి ఎప్పుడూ కాలి నడకన వెళ్ళేవారు. మాతో అనేవారు – దేవుడు గొప్పవాడు, ఆయనకు మనం కట్టుబడి ఉండాలి, ప్రతి విషయంలోను దేవుణ్ణి అనుగ్రహం ఉంటుంది. మీరంతా బాగా దేవున్ని నమ్ముకొనండి అని చెబుతుండేవారు. దేవుడు ఎప్పటికైనా మనకు సహాయం చేస్తాడు అని ప్రభువును బాగా నమ్ముకొన్న వ్యక్తి. ఆయన ప్రతి రోజు ప్రభుని ప్రార్థించి అందరూ క్షేమంగా ఉండాలి మంచి ప్రవర్తనతో మెలగాలి. మంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలని దేవుని, ప్రార్థించేవారు.

**కుటుంబసభ్యులు తన కుమారులు, కుమార్తెలు గురించి :-** నా కుమారులు, బాగా చదివి పెద్ద పెద్ద ఆఫీసర్లు అవ్వాలని ఆయన అంటుండేవారు. ప్రస్తుతం డాక్టరుగా ఉన్న సుగుణమ్మ గార్కి, కీ॥శే॥ మాజీ ముఖ్యమంత్రి డా॥ వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారికి యం.బి.బి.యస్. సీట్ల కొరకు నేను, వైయస్. రాజారెడ్డి గారు బళ్లారికి వెళ్ళాము. అక్కడ గుల్బర్గా మెడికల్ కాలేజికి సంబంధించిన వ్యక్తి దగ్గరకు వెళ్ళి ఇద్దరికి యం.బి.బి.యస్. సీట్లు ఖాయం చేసుకొని పులివెందుల వచ్చి కొండారెడ్డి గారికి చెప్పగా, ఆయన ఎంతో సంతోషపడి – 'నా మీసం నిలబెట్టిందిరా సుగుణమ్మ' అన్న మాటలు నా మదిలో మెదులుతుంటాయి. ఏది ఏమైనా కుటుంబ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడ్డ వ్యక్తి మన కొండారెడ్డి గారు.

**ఇక బీదా సాదా గురించి :-** ఎవరైనా పేదవారు వచ్చి, అయ్యా – మా అబ్బాయి చదువులకు డబ్బులేక ఇబ్బంది పడుచున్నాము. ఏదో తమరు ఏమైనా సహాయం చేయండి అని వచ్చిన వారిని ఖాళీ చేతులతో వెళ్లని దృశ్యాలు చూచి నాకు కూడా సంతోషమయ్యేది. మా ఊర్లో మా దగ్గర బంధువు వెంకటనాగులు అనే అతని తండ్రి కొండారెడ్డి గారి పనులు చేస్తుండేవారు. వెంకటనాగులు డిగ్రీ కంప్లీట్ చేసి పి.జి. కోర్సు వెళ్లేందుకు డబ్బులేక కొండారెడ్డి గారిని కలిసి విషయం చెప్పగా – "ఏం పరవాలేదు, నేను సహాయం చేస్తా, పి.జి. కోర్సు చెయ్యమని ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం చేయగా" ఆయన (వెంకటనాగులు) ఇప్పుడు జూనియర్ కాలేజి ప్రిన్సిపల్ గా రిటైర్డ్ అయ్యాడు. ఇలా చాలామంది పేద విద్యార్థులకు సహాయం చేస్తుండేవారు.

# దేవునికి భయపడేవారు

**యం. గంగిరెడ్డి**
పులివెందుల



నాకు ఇప్పుడు 79 సం॥రాల వయస్సు. 10 సం॥రాల వయస్సులో కొనిరెడ్డిపల్లెలో ఉన్నాను. కీ॥శే॥ చిన్న కొండారెడ్డిగారు వారి తండ్రి వెంకటరెడ్డిగారి కోరిక ప్రకారం కొనిరెడ్డిపల్లెనుండి బలపనూరులోని వారి ఇంటికి తీసుకెళ్ళారు. అప్పటినుండి వారి మరణ పర్యంతం వారి ఇంట్లోనే ఉన్నాను. మరణించే సమయాన నేను, ఆయన బావమరిది చెన్నారెడ్డిగారు కలిసి ఉన్నాము. చనిపోయిన తరువాత కొండారెడ్డి కుమారుడైన శ్రీ వై.యస్. ప్రకాశ్ రెడ్డి గారి మైన్సులో మేస్త్రీగా పనిచేశాను. కొన్ని సంవత్సరాల తరువాత వృద్ధాప్యము వలన పని చాలించాను. దాదాపు 58 సం॥రాలు వారి కుటుంబముతో సంబంధముంది. వారు నన్ను కుటుంబ సభ్యులలో ఒకరిగా చూసారు.

వెంకటరెడ్డిగారు జీవించిన కాలంలో 1950 సం॥లో వారు విడిపోయేంత వరకు వారిది ఉమ్మడి కుటుంబం, చాలా పెద్ద కుటుంబం. పులివెందులలో, బలపనూరులో వీరికి ఆస్తులున్నాయి. కీ॥శే॥ వెంకటరెడ్డి గారి మొదటిభార్య కుమారుడు చిన్న కొండారెడ్డిగారిని, ఆయన (వై.యస్.వెంకటరెడ్డి గారి) రెండవ భార్య కీ॥శే॥ మంగమ్మగారు పెంచి పెద్దచేసారు. ఆమె తన స్వంత బంధువులలోనే చిన్న కొండారెడ్డిగారికి పెండ్లి చేసింది.

చిన్నకొండారెడ్డిగారు తన తండ్రికి కాంట్రాక్టు పనుల్లో, ఇంటిపనుల్లో, చేదోడుగా ఉంటూ కుటుంబాన్ని నడిపించారు. కొండారెడ్డి గారికి సంతానం ఎక్కువే! ఆ సంతానమే తన ఆస్తి అనేవారు!

కొండారెడ్డిగారు కష్టజీవి, నమ్మకస్తుడు, మోసంతో డబ్బు సంపాదించేవారు కారు. పని చేసేవాళ్ళు తప్పుచేస్తే సహించేవారు కాదు. మంచి క్రమశిక్షణగల వ్యక్తిత్వం గలవారు.

బలపనూరు గ్రామంలో మేమందరం కలిసి ఉన్నప్పుడు మరియమ్మగారు, అంటే రాజారెడ్డి అత్తగారు, అనారోగ్యానికి గురైనప్పుడు ఆమె పులివెందులలో ఉన్నారు. ఆమెకు సేవచేయడానికి బలపనూరు నుండి తన మేనత్త మంగమ్మ, ఆయన వచ్చేవారు. నేను కూడా వారితో కలిసి వెళ్ళేవాడిని. బలపనూరు నుండి నడిచి వచ్చేవారు. దాదాపు ఆరు నెలలు ఆమెకు సేవ చేసారు. పెద్దకొండారెడ్డి గారి కుమారుడైన చిన్నపు రెడ్డిని చదివించారు. పెద్ద కొండారెడ్డి గారికి రెండు సార్లు భాగాన్ని పంచియిచ్చారు. తల్లిదండ్రులకు లోబడి ఉండేవారు. **ఇంట్లో అందరూ ఆయన పెద్దరికాన్ని గౌరవించేవారు. ఎందుకంటే ఆయన దేవునియందు భయభక్తులు గలవారు. ప్రార్ధనాపరులు. కీ.శే. వెంకటరెడ్డి గారి కుటుంబ సభ్యులకు చిన్న కొండారెడ్డి గారి సేవలు మరువరానివి!**

దేవునికి స్తోత్రం !!

**యం. గంగిరెడ్డి**

కుమారుల కుటుంబములు



శ్రీ Y.S. ఆనంద రెడ్డి, సుశీల గార్ల కుటుంబ సభ్యులు



శ్రీ Y.S. ప్రకాష్ రెడ్డి, పద్మావతి గార్ల కుటుంబ సభ్యులు

కుమారుల కుటుంబములు



శ్రీ Y.S. ప్రతాప్ రెడ్డి, తులసమ్మ గార్ల కుటుంబ సభ్యులు



శ్రీ Y.S. భాస్కర రెడ్డి, లక్ష్మి గార్ల కుటుంబ సభ్యులు

కుమారుల కుటుంబములు



శ్రీ Y.S. మనోహర్ రెడ్డి, ప్రమీల గార్ల కుటుంబ సభ్యులు



శ్రీ Y.S. జోసఫ్ రెడ్డి, శ్యామల గార్ల కుటుంబ సభ్యులు

కుమార్తెల కుటుంబములు



శ్రీ K. బాలజోజి రెడ్డి, సుశీలమ్మ గార్ల కుటుంబ సభ్యులు

విశ్వాసాన్ని చేబూని
సందేహాన్ని త్యజించి
అసాధ్యాలను సాధ్యం చేసే
అద్భుతమైన క్రీస్తు శక్తిని ధరించి
అన్నింటినీ జరిగించండి
వాక్యంలో నిలబడి అడ్డమైన కొండన్ని
క్రీస్తు పేర అదిలించండి.

కుమార్తెల కుటుంబములు



శ్రీ చవ్వా వెంకట సుబ్బారెడ్డి, వేదమణి గార్ల కుటుంబ సభ్యులు



శ్రీ Dr. E.C. గంగిరెడ్డి, Dr. సుగుణమ్మ గార్ల కుటుంబ సభ్యులు



శ్రీ Dr. C. వెంకట రెడ్డి, సులోచన గార్ల కుటుంబ సభ్యులు



శ్రీ N. వీరా రెడ్డి, శ్యామల గార్ల కుటుంబ సభ్యులు


Y. S. C. Konda Reddy,
CONTRACTOR,
PULIVENDLA.

Place :- Pulivendla

Date :- 2-9-91

Phone No 144

My dear friend M. Shedrack garu.

4-9-91

P.1.0

2

YSCKondareddy

# వై.యస్.చిన్నకొండారెడ్డి ఉత్తర ప్రత్యుత్తరములు



My dear Bro Shedrack. D 26th-1-93 Pulivendla
I had your PC dated 18-1-93 & noted contents therein. All of my family members are doing well in all kinds of works by the grace of our Lord Jesus Christ. Nothing new to write. Every day going to fields from 7.30 to 12.30 & back to home. So far nothing to worry about normal health to go on my



routine works. I hope all of you are quite all. Closing all the love & affection. Yours truly YSCKR

Y S C. Konda Reddy,
CONTRACTOR,
PULIVENDLA - 516390
(Kuddapah District.)





ప్రియమైన Shedrac గారికి, Pulivendla 22-4-93.

శ్రీ దేవుని కృపవల్ల మేము ఇక్కడ క్షేమముగా ఉన్నాము. మీరు కూడా క్షేమమని తలంచుచున్నాము. మీరు వ్రాసిన ఉత్తరము చేరినది సంగతులు తెలిసినవి. ఉత్తరము వ్రాయుటకు ఆలస్యము అయినది. [illegible] బాగా ఉన్నది. అప్పుడప్పుడు మీ క్షేమ సమాచారములు తెలుపుచూ ఉండేది. విశేషములు ఏమి లేవు.

ఇట్లు మీ శ్రేయోభిలాషి
YSC Konda Reddy.



My dear M. Shedrack. D 10-12-92 Pulivendla
I had your PC on 23rd Nov & noted contents therein. As I am too busy with my routine works (field works) etc. so I could not write you before this. Here all of my family members are quite well by the grace of our Lord & hope the same with you & your family



members. We are very near for Xmas day & for the New year day. If our Lord permits us we can enjoy in that days. This is all for the present. Yours truly YSCKR

Y S C. Konda Reddy,
CONTRACTOR,
PULIVENDLA - 516390
Kuddapah District.

To

# కృతజ్ఞతలు

ఈ పుస్తక ప్రచురణలో ఆదినుండి వారి అభిప్రాయములను అనుభవములను పంచుకోవడమే కాకుండా, విషయ సేకరణలోనూ అనేక ప్రయాసములకోర్చి, పుస్తకాన్ని ప్రచురించాలనే మా కోరికను ప్రేమతో మన్నించి, అన్ని విషయములలో సహకరించిన రెవ.పి.ఐజక్ వరప్రసాద్ గార్కి,

రెవ.యం.థియోఫిలస్ గార్కి హృదయపూర్వక కృతజ్ఞతలు.

మా తండ్రి గారు స్వహస్తాలతో వ్రాసుకున్న స్వీయ చరిత్ర పుస్తకాన్ని అనేక దశాబ్ధములపాటు పదిలపరిచి మాకందించిన

శ్రీ ప్రభాకర రావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు.

ఈ పుస్తక రూపకల్పనలో అన్నీ తానే అన్న విధంగా పుస్తక రూపకర్తగా అనేక వ్యయప్రయాసలకోర్చి పుస్తకాన్ని రూపొందించిన రెవ.టి.శివరామప్రసాదరెడ్డి గార్కి హృదయపూర్వక కృతజ్ఞతలు.

తెరమరుగున అన్ని విషయములలో మమ్మును ప్రోత్సహించి,

అనేక సూచనలిచ్చి నడిపించిన ఫిలదెల్ఫియ బైబిల్ ఇన్స్టిట్యూట్ అధినేత రెవ.యం.భాస్కర రెడ్డి గార్కి ప్రత్యేక కృతజ్ఞతలు.

ఈ సత్గ్రంథాన్ని ఆంగ్లానువాదము చేయుటలో విశేష సహకారమందించిన రెవ.డా॥బి.డి.ప్రసాద రావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు.

నాన్నగారి మీద ఉన్న ప్రత్యేక అభిమానాన్ని ముందుమాటగా వ్రాసి ఇచ్చిన సి.సి.రెడ్డి మామ గారికి ప్రత్యేక శుభములు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

ఈ పుస్తక రచనలో మా తండ్రి స్వర్గీయ వై.యస్.చిన్నకొండారెడ్డి గారిని గూర్చి తమ అమూల్య సమాచారాన్ని, అభిప్రాయములను మాతో పంచుకొన్న దైవజనులకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులందరికి మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు.

**– వై.యస్.కుటుంబములు**